www.jagritiweekly.com
సంపుటి : 77 సంచిక : 19 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి ఫాల్గుణ శుద్ధ చవితి
03-09 మార్చి 2025
వెల : ₹20/-




సభ్యతకు పాతర అసభ్య జాతర!



# ‘ఎర్ర’ గాలితో ‘పచ్చ’ మంట!

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



జనరిక్ మందులపై **80%** వరకు గొప్ప తగ్గింపు

+

డోర్ డెలివరీ **ఉచితం***

ఆన్‌లైన్ ఆర్డర్ చేయండి

**WhatsApp - 93905 08903**
**Tele-Order - 040-48215200**

# భారత్ వికాస్ జనరిక్ మెడికల్ షాపులు

గత 12 సంవత్సరాలుగా మేము జంటనగరాలలో 14 కు పైగా ఉన్న మా భారత్ వికాస్ జనరిక్ మెడికల్ షాపుల ద్వారా అందిస్తున్న సేవలను షుమారు నెలకు 20,000 మందికి పైగా ప్రజలు వినియోగించుకుంటూ, ప్రతి నెలా కోటి రూపాయల వరకు ఆదా చేసుకుంటున్నారు. మా వద్ద షుగర్, బి.పి., గ్యాస్ ట్రబుల్, గుండె జబ్బు, నరాల బలహీనత, ఎలర్జీ మొదలైన రోగాలకు మరియు కాల్షియం, విటమిన్‌లకు సంబంధించిన షుమారు 600 రకాల జనరిక్ మందులు అందుబాటులో ఉన్నాయి. మేము నాణ్యమైన మందులు మరియు సిప్లా, ఎలంబిక్, ర్యాన్‌బ్యాక్సీ, ఆబ్బోట్ వంటి ప్రముఖమైన కంపెనీల మందులను మాత్రమే అమ్ముతున్నాము.

## Rate Chart of Few Generic Medicines

| S.No. | Brand Name | Company Price | Generic Brand Name | Generic Medicine | Prescribed Price | BVP Price |
|---|---|---|---|---|---|---|
| 1 | Amaryl 2 (10's) | 166.64 | Glimicut-2mg (10's) | Glimipride 2mg | 62 | 10 |
| 2 | Rosuvas-10mg (10's) | 210 | Rosu-HDL (10's) | Rosuvastatin 10mg | 185 | 34 |
| 3 | Clopitab-75 (10's) | 85 | Clopizen 75mg (10's) | Clopidogrel 75mg | 77.50 | 18 |
| 4 | Telma-40 (10's) | 96.39 | Telmiwock 40mg (10's) | Telmisartan 40mg | 72.57 | 19 |
| 5 | Shelcal (15's) | 131 | Sheldeal (15's) | Calcium Carbonate 500mg+D3 | 90 | 17 |
| 6 | Pantop-40mg (10's) | 155 | Pantosec 40mg (10's) | Pantoprazole 40mg | 130.51 | 26 |
| 7 | Zincovit (15's) | 105 | Zincotop (15's) | B Complex with Vitamins | 81 | 47 |
| 8 | Amlopres-AT (10's) | 34.96 | Amlip AT (10's) | Amlodipine+Atenolol | 72.60 | 12 |
| 9 | Augmentin Duo 625 (6's) | 126.70 | Megamentin 625mg (6's) | Amoxycillin+Potassium Clavulanate | 96 | 71 |
| 10 | Pregalin-m-75mg (10's) | 174 | Pregabanyl (10's) | Pregabalin+Mehylcobalamin | 130 | 42 |
| 11 | Glycomet-gp1 (10's) | 100.50 | Glymp M1 (10's) | Glimipride+Metformin | 96.25 | 12 |

* రూ. 500/- ఆపై విలువగల ఆర్డర్‌లకు డోర్ డెలివరీ ఉచితం *

KOTI - 93929 36187 | MOOSAPET - 78936 45599 | PADMARAO NAGAR - 88859 69292 | KPHB ROAD #4 - 93917 99239
MADHURA NAGAR - 93929 36185 | VIVEKANANDA NAGAR COLONY - 93919 07080 | CHANDA NAGAR - 93919 16073
S.R. NAGAR - 93919 04207 | MALKAJGIRI - 040-35490428 | CHIKKADPALLY - 93919 03805 | MUSKIPET - 040-35102572
SANTOSH NAGAR - 72070 57737 | KUKATPALLY - 93914 24994 | SHANTINAGAR - 040-35166998

For any Enquiries & Other Shops Details, Contact Manager: 93905 08904 / 74160 57751
e-mail: agm@bvpgenerics.org, mngr.ops@bvpgenerics.org.



1936-2022

## జాగృతి ఆధ్వర్యంలో ఏపీయూఎస్ వ్యవస్థాపక కార్యదర్శి
## స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక
## 'నవలల పోటీ- 2025'కి రచయితలను ఆహ్వానిస్తున్నాం..

**ప్రథమ బహుమతి రూ. 25,000**

**ద్వితీయ బహుమతి రూ. 20,000**

**సూచనలు :**

➻ ఇతివృత్తం భారతీయ జీవన విధానానికి, విలువలకు అద్దం పట్టేదిగా ఉండాలి. సామాజిక, చారిత్రక, పౌరాణిక అంశాలను స్వీకరించవచ్చు. వ్యావహారిక భాషలోనే ఉండాలి. ➻ నవల 125-150 (ఎ4, 15 పాయింట్) పేజీలకు మించరాదు. ➻ సాధ్యమైనంతవరకు డీటీపీ చేయించిన రచనలనే, పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలి. వ్రాతప్రతులైతే చక్కని దస్తూరితో, ఒక్క కొట్టివేత కూడా ఉండరాదు. ➻ నవల మీద రచయిత పేరు ఉండరాదు. విడిగా హామీపత్రంలో పూర్తి చిరునామా మొబైల్ నంబర్‌తో సహా రాయాలి. రచన తమ సొంతమని, అనువాదం, అనుసరణ కాదని, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని హామీ ఇవ్వాలి. ➻ ఎంపిక విషయంలో తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే. ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావు లేదు. ➻ నవలలు పంపవలసిన చిరునామా : **3-4-228/4/1**, జాగృతిభవన్, లింగంపల్లి, కాచిగూడ, హైదరాబాద్- **500027.**

**నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ : 08 ఏప్రిల్, 2025**

---

**జాగృతి**

# కార్టూన్‌ల పోటీ



**జొన్నలగడ్డ లక్ష్మీనారాయణ ఆర్థిక సహకారంతో జాగృతి తెలుగు వారపత్రిక 'కార్టూన్‌ల పోటీ-2025' నిర్వహిస్తున్నది.**

**యువ, కొత్త, సమర్థులైన కార్టూనిస్టులను;**
**సమాజంలో ఆరోగ్యకరమైన హాస్యాన్ని పెంపొందించే కార్టూన్‌లను ప్రోత్సహించడమే ఈ పోటీ ముఖ్య ఉద్దేశం.**

ప్రథమ బహుమతి : రూ.5000/-

ద్వితీయ బహుమతి : రూ.3000/-

తృతీయ బహుమతి : రూ.2000/-

రూ.500 చొప్పున పది ప్రోత్సాహక బహుమతులు

- ❍ కార్టూన్‌లు ఎవరినీ, ఏ వర్గాన్నీ, భారతీయ కుటుంబ విలువలు, మహిళ, సంస్కృతీ సంప్రదాయాలను కించపరచేలా ఉండరాదు.
- ❍ అందరికీ చక్కని హాస్యాన్ని పంచేవిగా ఉండాలి.
- ❍ ఒక కార్టూనిస్టు ఐదు కార్టూన్‌లకు మించి పంపరాదు.
- ❍ కార్టూన్‌లు 8(H) × 10(W) సైజులోనే వేసి పంపగలరు.
- ❍ కార్టూన్‌లను స్కాన్ చేసి jagriticompetition@gmail.com కు మెయిల్ చేయాలి. లేదా కార్టూన్‌ల పోటీ, జాగృతి తెలుగు వారపత్రిక, **3-4-228/4/1**, కాచిగూడ, హైదరాబాద్-**500027**కు పోస్టు చేయాలి.

**కార్టూన్‌లు చేరవలసిన చివరి తేదీ : మార్చి 3, 2025.**

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | **9959991304** |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 | సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**


– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

ప్రపంచాన్ని నిర్వచించడం కాదు, దానిని మార్చాలి అన్నారు తత్త్వవేత్తలు. ఇల్లు అలుకుతూ పేరు మరచిన పేనులా ఈ అద్భుత సత్యాన్ని బాగా ప్రచారం చేసినవారే దాని అంతరార్థాన్ని విస్మరించారు. నిజమే, ప్రపంచాన్ని మార్చవలసిన ఘడియలు సమీపించాయి. ద్వేష భావనలని రాజకీయ సిద్ధాంతాలుగా చెలామణి చేయడానికి ప్రయత్నాలు తీవ్రమవుతున్న ఈ క్షణాలలో ఆ మార్పు అవసరమే. ప్రపంచాన్ని శాశ్వతంగా అరాచకంలో ఉంచడానికి విలువలను ధ్వంసం చేసే పని అప్రతిహతంగా సాగిపోతున్న తరుణంలో ఆ మార్పు అవసరాన్ని కాదనలేం. ప్రజాస్వామ్య రక్షణ పేరుతో ప్రజాస్వామ్యాన్ని పాతాళానికి పంపడానికి జరుగుతున్న నీచమైన కుట్రల నేపథ్యంలో ఆ మార్పును స్వాగతించాల్సిందే. ఆ సంగతి చక్కగా చెప్పినవారే ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ. జాతీయవాదంతో కూడిన సంప్రదాయిక దృష్టిని కలిగి ఉన్న రాజకీయ పక్షాలు ప్రపంచంలో చాలాచోట్ల అధికారంలోకి వచ్చిన వాస్తవాన్ని గుర్తు చేస్తూ మెలోనీ ఈ విషయం ప్రస్తావించారు. తన ప్రతిపాదనను ఆవిష్కరించడానికి మెలోనీ అమెరికాలో ఏర్పాటు చేసిన కన్సర్వేటివ్ పొలిటికల్ యాక్షన్ కాన్ఫరెన్స్‌ను వేదికగా చేసుకున్నారు.

కమ్యూనిస్టుల మాటలను నమ్మడానికి ప్రపంచం ఇంకా సిద్ధంగా ఉందని అనుకుంటే పొరపాటేనని మెలోనీ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారు. అమెరికా అధ్యక్షుడిగా మరొకసారి డొనాల్డ్ ట్రంప్ ఎన్నిక కావడంతోనే కమ్యూనిస్టులలో అలజడి ఆరంభమైందని ఆమె అభిప్రాయపడడం అవాస్తవం కాదు. సోవియెట్ రష్యా పతనం తరువాత, చైనాలో కమ్యూనిజం పైపై మెరుగుగానే భ్రమింప చేస్తున్న వేళ కమ్యూనిస్టులు తెర వెనుక ప్రారంభించిన ప్రమాదకర క్రీడ మానవ సమాజాన్ని నిరంతర ఘర్షణ వైపు నడిపించే ఉద్దేశంతో సాగుతున్నదే. ద్వంద్వ ప్రమాణాలతో, అసత్య ప్రచారాలతో ప్రపంచాన్ని నిరంతరం దగా చేయడం కమ్యూనిస్టులకు చేతనైన కళ అని ఆమె చక్కగానే చెప్పారు. ఈ నేపథ్యంలో జాతీయవాదంతో కూడిన, మట్టివాసనతో కూడిన సిద్ధాంతాలు వికసించవలసిన అవసరాన్ని మెలోనీ ప్రపంచానికి గుర్తు చేశారు. ట్రంప్, నరేంద్ర మోదీ, జేవియర్ మీలీ (అర్జెంటీనా అధ్యక్షుడు), ఇటలీలో తాను అధికారంలోకి

**శాలివాహన 1946 శ్రీ క్రోధి ఫాల్గుణ శుద్ధ చవితి**

## లోపలి పేజీలలో...

6లో

ముఖపత్ర కథనం

**'ఎర్ర' గాలితో 'పచ్చ' మంట!**

16

ధారావాహిక నవల

**తూర్పు-పడమర**

– గన్నవరపు నరసింహమూర్తి


26లో

దేశీయం

**భారత పురోగమనానికి తారకమంత్రం 'స్వదేశీ'**


20లో

# జాగృతి

## సంపాదకీయం

రావడం ఆ వికాస క్రమంలో భాగమేనని ఆమె సంకేతించారు.

తామంతా మౌలికంగా ఆమోదిస్తున్న ఒక సూత్రానికి కన్సర్వేటిజం అని పేరు పెడుతున్నా, ఇప్పుడు ప్రజలు దానిని ఆమోదిస్తున్నారు. అదే జాతీయవాదమే పునాదిగా ఉండే మట్టివాసన వేసే సంప్రదాయవాదం. గడచిన వందేళ్లుగా జరిగిన ప్రయోగాలు చూసిన తరువాతనే, ఆ విన్యాసాలను గమనించిన తరువాతనే ప్రపంచ ప్రజానీకం కన్సర్వేటిజం వైపు మొగ్గుతున్నది. కన్సర్వేటిజంతో ఉన్న నేతలను, రాజకీయ పక్షాలకే ప్రజలు ఎందుకు అధికారం అప్పగిస్తున్నారో కూడా ఆమె వివరించారు. 'మేం స్వాతంత్ర్యాన్ని రక్షిస్తున్నాం, మేం జాతిని ప్రేమిస్తున్నాం,

# కొత్త ప్రపంచం

మేం సరిహద్దులను రక్షించాలని కోరుకుంటున్నాం, వామపక్ష, ఉదారవాద అరాచకవాదుల నుంచి పౌరులనీ, వ్యాపార వర్గాలను కాపాడుతున్నాం, మేం కుటుంబ జీవితాన్ని గౌరవిస్తున్నాం, మేం ఓకిజానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం, మేం ఇంగితజ్ఞానాన్ని ఆశిస్తున్నాం' అన్నారామె. సరిగ్గా వీటినే రకరకాల పేర్లతో కమ్యూనిస్టులు, ఉదారవాదులు ధ్వంసం చేస్తున్నారు. ఇందుకోసం మతోన్మాద ముస్లిం వర్గాలతో చెలిమికి కూడా ఆ వర్గాలు వెనుకాడడం లేదు. కలిగినవారు, లేనివారి మధ్య పోరాటం అనివార్యం అన్న మార్క్స్ సూత్రం భగ్నమైన తరువాత అంధకారంలో పడిపోయిన వామపక్ష విశ్వాసులకి నిజంగా దిక్కు తోచని స్థితే. ఈ ప్రపంచాన్ని ఇంకా చీలికలు పేలికలు చేసి ప్రయోజనం పొందాలనుకుంటున్న శక్తులు ఓడిపోవడం ఖాయమని మెలోని బల్లగుద్ది చెప్పారు. వీటిని గుర్తిస్తూ ముందుకు వెళ్లాలనుకుంటున్న కొత్త సమాజ నిర్మాణంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్, తాను తమ వంతు శ్రమిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. 2022లో ఇటలీలో అధికారంలోకి వచ్చిన మెలోని, మన ప్రధాని మోదీ అభిప్రాయాలతో సంపూర్ణంగా ఏకీభవిస్తూ ఉంటారు. 2024లో జరిగిన జి 7 సమావేశంలో తాను మోదీతో ఏ స్థాయిలో ఏకీభవిస్తున్నారో ఆమె చక్కగా ఆవిష్కరించారు. మెలో'డి' హ్యాష్‌ట్యాగ్‌తో ఆమె తన ట్వీట్లు పంపేవారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షిస్తున్నామంటూ నియంతృత్వం వైపు రాజకీయ వ్యవస్థలను నడిపించే పని ఇప్పుడు సాగుతున్నది. ఈ పని కోసం కోట్లు కుమ్మరించి పైశాచికానందం పొందే విధ్వంసకులు ఇప్పుడు ప్రపంచంలో ఉన్నారు. ఈ విధ్వంస కాండకు మధ్య యుగాలనాటి జీవనాన్నీ, న్యాయాన్నీ రుద్దడమే పనిగా పెట్టుకున్న ఇస్లాం మతోన్మాదుల సాయం తీసుకోవడం కూడా ఇవాళ్టి నిజం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను కూలదోసి, తమ కీలుబొమ్మలను ప్రతిష్ఠించే ప్రణాళికలనే ఆ ఆలోచనా ధోరణి రచిస్తున్నది. నీ దేశం మీద, నీదైన జీవన విధానం మీద దాడి చేసే పని కూడా అందులో ఉంది. అలా అని ఇందులో పేదరిక నిర్మూలనే ప్రధానంగా ఉన్నదా అంటే, అందుకు సమాధానం దొరకదు. రైతునీ, నేతన్నను, విద్యార్థినీ ఎవరినీ ఆదుకునే ఉద్దేశమూ కానరాదు. వృత్తి ఆందోళనకారులను పోషించడం వరకే వాళ్ల పని.

మానవాళి కోరుకోవలసిందీ, స్వాగతించవలసిందీ ఇంకా మెరుగైన ప్రపంచ నిర్మాణం కోసం ఉపయోగపడే ప్రయోగాలని. మూలాలను విస్మరించకుండా, ఆధునికతను ఆదరించే దృష్టిని కోరుకోవాలి. గతంలోని తప్పులను సరిదిద్దుకుంటూ నాగరికతను సుసంపన్నం చేసుకునే చింతనను నిర్మించుకోవాలి. మెలోని మాటలలో వినిపించినదే, భారతదేశంలో నరేంద్ర మోదీ ఆచరిస్తున్నారు. అందుకే ఆయనకు, ఆయన పార్టీ బీజేపీకి అంత ఆదరణ. ★

3 మార్చి 2025, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




40లో

కథ

**ఈత సాపలు**

– బందారి రాజ్‌కుమార్





| | | |
|---|---|---|
| హైందవ చక్రవర్తి చరిత్రకు ప్రేక్షక జననీరాజనం (కళ) | - | 11 |
| టైమ్‌జోన్ అంటే ఏమిటి? (జాతీయం) | - | 12 |
| 20 యేళ్లుగా ఎడతెగని సొరంగం పనులు (తెలంగాణ) | - | 14 |
| సాఫ్ట్‌వేర్ నిరుద్యోగుల్లో పెరుగుతున్న నిరాశ (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| అయోధ్యలో డ్రోన్ కూల్చివేత! (భద్రత) | - | 25 |
| చిత్రకళల 'దళ'కారిణి (మహిళ) | - | 28 |
| సభ్యతకు పాతర అసభ్య జాతర! (అనైతికం) | - | 30 |
| దేవభూమిలో దెయ్యాల జాతర! (జాతీయం-1) | - | 34 |
| జాతీయక్రీడల్లో తెలుగు రాష్ట్రాలు వెలవెల! (క్రీడ) | - | 43 |
| ఒకే కథాంశంతో ఒకే రోజు రెండు చిత్రాలు! (సినిమా) | - | 50 |



# 'ఎర్ర'

దేవుడు మరణించాడు అన్న నీషే వ్యాఖ్య ఎంత సంక్షోభం సృష్టించిందో, మతం మత్తుమందు అన్న కారల్ మార్క్స్ పిలుపు ఎంత సంచలనమో తెలియనిది కాదు. ఇప్పుడు చరిత్ర నిర్ఘాంతపోయే మరొక మాట వినిపిస్తున్నది. ఇప్పుడు మరొక మాట– తీవ్రవాద వామపక్షవాదం– తీవ్రవాద ఇస్లాం కలసి పనిచేయడం– ఆ రెండింటినీ మించి ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్న మాట. ఈ పరిణామాన్నే ప్రపంచానికి బాగా పరిచయమైన పదబంధంతో చెబితే, అదే– రెడ్–గ్రీన్ అలయెన్స్. ఇంతకీ ఇంత విప్లవాత్మక మార్పు ఎవరిది? మారినది ఇస్లామిస్టులు కాదు. మార్క్సిస్టులే. మతం మత్తుమందు అంటూ శతాబ్దాలుగా అరిచిన గొంతులు ఇప్పుడు మతమే సర్వస్వం అన్న మతంతో కలసి నడుస్తున్నాయి. తాత్కాలికంగా తమ స్వరం మార్చి ఇస్లామిస్టులు పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకం, ప్రపంచీకరణకు వ్యతిరేకం, వలసవాద వ్యతిరేకం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకం వంటి నినాదాలు అందుకున్నారు. 'పాశ్చాత్య సామ్రాజ్యవాదం' అంటూ పురోగామి ముస్లిం వర్గం కూడా గొంతు చించుకుంటున్నది. పొలిటికల్ ఇస్లాం, రాడికల్ లెఫ్ట్ కలయికగా దీనిని చెబుతున్నారు. మతానికీ, రాజకీయాలకీ మధ్య పెద్దగా దూరం పాటించని ఇస్లాంలోనూ; హింసాయుత పంథాలో కార్మిక నియంతృత్వం ఆవిర్భవిస్తుందని ప్రవచించే కమ్యూనిస్టులకు రాడికల్ అన్న పదం సమంగా విశేషణంగా అలరారుతున్నది. ముస్లిం మతోన్మాదం, వామపక్ష ఉగ్రవాదం ప్రశాంతంగా మార్పు తెచ్చిన ఉదాహరణలు ఎక్కడా ఉండవు. చాలా చిత్రంగా ఈ రెండు విశ్వాసాలు ఇప్పుడు హిట్లర్ కాలం నాటి గోబెల్స్‌ను ఆవాహన చేసుకున్నాయి. కేవలం అసత్యాలతో తమ ప్రత్యర్థులను అన్ని రకాలుగా నిస్సహాయులను చేయాలని చూస్తున్నాయి.

పాలస్తీనా–ఇజ్రాయెల్ ఘర్షణ తారస్థాయికి చేరుకున్న తరుణంలో అనుకోకుండా ప్రపంచాన్ని నివ్వెరపరుస్తూ వెల్లడైనదే రెడ్–గ్రీన్ బంధం. ఆ బంధం గతంలో అంకుర దశలో ఉన్నప్పటికి ప్రస్తుత ప్రపంచ పరిణామాల నేపథ్యంలో ఇంకాస్త బలోపేతం కావడానికి ఎంత ప్రయత్నం జరుగుతున్నదో ప్రపంచానికి స్పష్టంగా కనిపించడం కూడా ఆ ఘర్షణ నేపథ్యం లోనే జరిగింది. రెడ్–గ్రీన్ అలయెన్స్ అన్న పదం 21వ శతాబ్దం ఆరంభంలో అంటే 2000 సంవత్సరంలో మొదటి సారిగా ఫ్రాన్స్‌లో వినపడింది. ఆ కలయిక ఒక్కసారిగా ప్రపంచం అనుభవంలోకి రావడానికి ఉపయోగపడినది ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం.

అక్టోబర్ 7,2023న పాలస్తీనాలోని హమాస్ స్థావరాల మీద దాడి తరువాత ఇజ్రాయెల్ మీద కొన్ని దేశాలు, కొన్ని సంస్థలు, కొందరు వ్యక్తులు, చాలా విశ్వవిద్యాలయాలు, రాజకీయ పార్టీలు విమర్శల యుద్ధాన్ని తీవ్రం చేశాయి. ఇజ్రాయెల్ దేశం మీద పాలస్తీనా మొదటిగా దాడికి దిగిన వాస్తవాన్ని కప్పిపుచ్చి ఇజ్రాయెల్‌దే దురాక్రమణ అంటూ ప్రపంచంలో చాలా దేశాలలో ప్రదర్శనలు జరిపిన సంగతి తెలిసిందే. ఇవి అచ్చంగా రెడ్–గ్రీన్ బంధంలోనివే. హమాస్ అధీనంలో ఉన్న ఇజ్రాయెలీ బందీల ఫోటోలతో కూడిన పోస్టర్లను చించివేయడం దగ్గర నుంచి ఇజ్రాయెల్ అనుకూల ప్రదర్శకుల మీద, హమాస్ దాడిని నిలదీసిన వారి మీద, వీరి ప్రదర్శనల మీద దాడులు జరగడం వరకు ఈ అలయెన్స్ ప్రతాపం కనిపిస్తుంది. రెడ్–గ్రీన్ అనైతిక బంధం ఇప్పుడు పాశ్చాత్య దేశాలలోని ప్రతి పెద్ద పట్టణంలోను తలెత్తింది. ఇజ్రాయెల్‌నీ, అమెరికానీ జమిలిగా దూషించడం అందులో భాగమే. పాలస్తీనా విమోచన అన్న నినాదం కూడా ఇస్తున్నారు. ఇందులో పాలస్తీనాలో హమాస్ సంస్థ మీద ఇజ్రాయెల్ సేనలు చేసిన దాడులు అకృత్యాలు మాత్రమే వినిపిస్తాయి. హమాస్ క్రూరత్వం వినిపించదు. హమాస్, పాలస్తీనా అమాయకులన్న ముద్రతో కనిపిస్తాయి.

దాదాపు ఆరుదశాబ్దాల క్రితం ఇరాన్ షా మహ్మద్‌రెజా ఫాల్వి ప్రపంచానికి ఒక హెచ్చరిక

# గాలితో 'పచ్చ' మంట!

చేశారు. 'రెడ్–బ్లాక్ పొత్తు ఏర్పడింది, తస్మాత్ జాగ్రత్త' అన్నదే ఆ హెచ్చరిక. అందులో రెడ్ అంటే వామ పక్షం. బ్లాక్ అంటే ఇస్లామిస్టులు. ఈ హెచ్చరికను విని పశ్చిమ దేశాలు నవ్వేశాయి. 9/11కి ముందు ముస్లిం ఉగ్రవాదం గురించి భారత్ ఘోష వినడానికి అవి ఎలా నిరాకరించాయో, అప్పుడు కూడా ఫాల్వి పిలుపును గమనంలోకి తీసుకోవడంలో దారుణంగా విఫలమైనాయి. కానీ ఇవాళ అదొక వాస్తవం. అయితే ఒక రంగు మారింది. రెడ్–గ్రీన్ మిశ్రమం ఇప్పుడు పశ్చిమ దేశాలను అతలాకుతలం చేస్తున్నది. రెడ్ అంటే అతివాద వామపక్షం. గ్రీన్ అంటే రాడికల్ ఇస్లామిజం. అంటే ఇస్లామిక్ ఉగ్రవాదం.

అరవై సంవత్సరాల క్రితం కమ్యూనిస్టులు ఒక నినాదం ఇచ్చేవారు. అది, 'మతం మత్తుమందు'. ఆ సూత్రాన్ని కమ్యూనిస్టులు అదే నిత్యం అదే సత్యం స్థాయిలో పాటిస్తారని పశ్చిమ దేశాలు పిచ్చి భ్రమలలో ఉండిపోయాయి. అందుకే ఇస్లామిస్టులతో కమ్యూనిస్టులు లేదా అతివాద వామపక్షవాదులు కలవడం సూర్యుడు పశ్చిమాన్ని ఉదయించడమే నన్నంత గాఢంగా నమ్మేశారు. అది కాస్తా ఇవాళ భగ్నమైంది.

అమెరికాకు చెందిన అస్రా నొమాని చిరకాలంగా ఇస్లామిస్ట్ ఉగ్రవాదానికి (ముస్లిం ఉగ్రవాదం) వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఇస్లాం, ఇస్లామిజం వేర్వేరని ఆమె చెబుతారు. ఆహా ఫౌండేషన్(పశ్చిమ దేశాలలో ఉదారవాద వేదిక)కు సన్నిహితంగా ఉంటారు. ఆమె స్నేహితుడు 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' విలేకరి డేనియల్ పెర్ల్‌ను 2022లో ఉగ్రవాదులు హత్య చేసిన తరువాత తన ప్రచారాన్ని నొమాని ఉధృతం చేశారు. ఆమె అభిప్రాయాలు గమనిస్తే (ఆహా ఫౌండేషన్ సభ్యులతో పంచుకున్నవి) ఇస్లామిజం, వామపక్ష తీవ్రవాదం మధ్య బలపడిన బంధం బాగా అర్థమవుతుంది. తన మిత్రుడు హత్యకు గురైన తరువాత ఆమె ఇస్లామిజం బెడద, ప్రమాదాల గురించి ప్రపంచాన్ని హెచ్చరిస్తూ పలు గ్రంథాలు రాశారు. అవి అమెరికా కాంగ్రెస్ పరిశీలనకు కూడా వెళ్లాయి. ఎరుపు–ఆకుపచ్చ (వామపక్షం–ఇస్లామిజం) బంధం గురించి వివరిస్తూ ఆమె ఎన్నో వ్యాసాలు కూడా రాశారు. అనేక ఉపన్యాసాలు ఇచ్చారు. ఇటీవలనే 'వోక్ ఆర్మీ' పేరుతో పుస్తకం వెలువరించిన ఆమె తన అభిప్రాయాలు, రెడ్–గ్రీన్ బంధంలో వచ్చిన కొత్త పరిణామాల గురించి వివరించారు.

ఇస్లామిజం అంటే తాలిబన్ ఇస్లాం ప్రపంచానికి ఎక్కించిన మత్తు అంటారు నొమాని. అఫ్గానిస్తాన్‌లో జరిగిన పరిణామాలనే, తాలిబన్ విధించిన నిబంధనలనే, అమలు చేస్తున్న మధ్యయుగాల నాటి ముస్లిం చట్టాలనే ఇస్లామిజం అనవచ్చు. అయితే నిజమైన ఇస్లాంతో ఇస్లామిజం విభేదిస్తుందని కూడా నొమాని స్పష్టం చేస్తున్నారు. ఇస్లామిజం ప్రకారం మహిళల ముఖాలు బహిరంగంగా కనిపించకూడదు. వారి గొంతులు వినపడరాదు. తాను ముస్లింనే



అయినప్పటికి తన తల్లిదండ్రులు అలా పెంచలేదని అంటారావిడ. పైగా మహిళా సాధికారత ప్రాతిపదికగా తాను పెరిగానని కూడా చెప్పారు. ఆమె వివరణ ప్రకారం ఇస్లామిజం అనే సిద్ధాంతం చెబుతున్నది హమాస్, హిజ్బొల్లా వంటి ఉగ్రవాద సంస్థల వెనుకనే ముస్లింలు నడవమని. దాని ఆశయం పశ్చిమ దేశాలనీ, ఇజ్రాయెల్‌ని తుదిముట్టించడమే. కానీ తన తల్లిదండ్రులు న్యాయం వైపు నిలబడమని చెప్పారని నొమాని అంటున్నారు. అలాగే ఈ ఉగ్రవాదులు ఎంత ప్రమాదకారులో, హింసావాదులో, నేరగాళ్లో లోకానికి తెలియచేయడం తన పవిత్ర కర్తవ్యమని కూడా ఆమె భావిస్తున్నారు. ఇస్లామిజం అంటే ఇస్లాంకు పాలనా విధానానికి




సంబంధించి కొన్ని భాష్యాలు అంటకడుతుందని చెబుతారామె. అది కూడా ఆధిపత్య ధోరణితోనే. తన మిత్రుడు పెర్ల్‌తో కలసి పనిచేసినప్పుడు ముస్లిం ఉగ్రవాదుల వ్యవస్థ మీద అధ్యయనం చేసే అవకాశం కలిగిందంటారామె. దీనికి వెనుక ఉద్దేశం ఒక్కటే. ప్రజాస్వామ్యాన్ని, వ్యక్తి స్వేచ్ఛను కాపాడడమే అని చెప్పారామె. తన మిత్రుడు పెర్ల్ యూదు జాతీయుడు కాబట్టే చంపేశారని ఆమె ఆరోపించారు. ఆమె వ్యక్తం చేసిన అభిప్రాయాలు, సూత్రాలు, విశ్లేషణ గమనిస్తే మొత్తం రెడ్-గ్రీన్ బంధంలోని ప్రమాదం అవగాహనకు వస్తుంది.

ఇస్లాం శాంతితో, పరమత సహనంతో, ఆధ్యాత్మికతతో నిండి ఉంటుంది. ఇస్లామిజం ఒక రాజకీయ సిద్ధాంతం. షరియా ఆధారంగా నడిచే ముస్లిం రాజ్య నిర్మాణానికి అది ప్రాధాన్యం ఇస్తుంది. కాబట్టి వ్యక్తిగత స్వేచ్ఛకు చోటు దొరకదు. ఇస్లాం బోధించిన సమస్త విలువలను ఇస్లామిజం ధ్వంసం చేస్తుంది.

పశ్చిమ దేశాల మీద ఇస్లామిజం కక్ష కట్టింది. ఈ నేపథ్యంలో అమెరికా రాజకీయ, సామాజిక వ్యవస్థల మీద అది తన ప్రభావాన్ని చూపుతున్నదా? అంటే ఔననే చెబుతున్నారు. ఇక్కడ గమనించవలసిన అంశం ఒకటి ఉంది. అదే– ఇస్లామిజం, అతివాద వామపక్ష సిద్ధాంతంతో కలసి వ్యవస్థలను ప్రభావితం చేయగలుగుతున్నది. ఇందుకు అవి వేసే ముసుగే సామాజిక న్యాయం నినాదం. అమెరికాలో ఈ వికృత బంధం ఇచ్చిన నినాదం, 'కిల్లర్ కమల (హారిస్)'. దీనికి ఇజ్రాయెల్ వ్యతిరేక నినాదాలు వంత పాడుతూ ఉంటాయి. రెడ్-గ్రీన్ బంధం ఎక్కడైనా, ఏ వేదిక పేరుతో అయినా చేసేది ప్రజాస్వామ్య పరిరక్షణ కాదు. అందుకు సంబంధించిన వ్యవస్థల విధ్వంసం. అమెరికాలో ఏర్పడిన డెమాక్రటిక్ నేషనల్ కమిటీ అలాంటిదే. ఆ సంస్థ సభ్యులతోనే, అజ్ఞాతం నుంచే కొన్ని అభిప్రాయాలను నొమాని వంటి వారు సేకరించారు. వారి పిలుపు ఒక్కటే, ఇజ్రాయెల్‌ను ధ్వంసం చేయండి. ఇలాంటి అభిప్రాయాలు కలిగి ఉన్నవాళ్లు మార్చి 2024లో షికాగోలో భారీ సమావేశం నిర్వహించారు. 'మార్చ్ఆన్‌డీఎన్‌సీ' వేదిక ఇదే. ఆ సమావేశాలకు వచ్చిన వారి వివరాలు చూస్తే రష్యా, చైనా, క్యూబా, ఉత్తర కొరియా, వెనుజులా, ఫిలిప్పైన్స్, ఆఫ్రికా దేశాలకు చెందిన వారేనని తేలింది. మార్చ్ఆన్‌డీఎన్‌సీలో 242 సంస్థలు ఉన్నాయి. వీటిలో 34 సంస్థలు తమకు తాము సోషలిస్టు బృందాలుగా చెబుతున్నాయి. 166 సోషలిస్టు సిద్ధాంతానికి దగ్గరగా ఉన్నట్టు చెప్పుకుంటున్నాయి. 42 వరకు పాలస్తీనా, అరబ్ లేదా ముస్లింలకు సంబంధించిన సంస్థలు.

ఇప్పుడు అమెరికా రెడ్-గ్రీన్ కలయికకి వేదికగా ఉంది. అందుకు ఇటీవల ముగిసిన అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారమే నిదర్శనం. ఆ ఎన్నికల ప్రచారాన్ని మార్చ్ఆన్‌డీఎన్‌సీ వినియోగించుకునే ప్రయత్నం చేసింది. డెమాక్రటిక్ పార్టీలో పైచేయి సాధించడానికి వామపక్షవాదులు ఉగ్రవాద ఇస్లాంతో సన్నిహితంగా

## ఇక్కడ సీపీఎం వైఖరిలో

నరేంద్ర మోదీ ప్రభుత్వం పట్ల సీపీఐ (ఎం) తన దృక్పథాన్ని మార్చుకున్నదా? ఏప్రిల్‌లో తమిళనాడు మధురైలో జరిగే 24వ పార్టీ కాంగ్రెస్ కోసం తయారు చేసిన రాజకీయ ముసాయిదా తీర్మానంలో ఈ మార్పును స్పష్టం చేసిందనే చెప్పాలి. ఈ ముసాయిదా తీర్మానం ప్రకారం మోదీ ప్రభుత్వం మీద 'ఫాసిస్ట్' ముద్ర వేయలేమని పార్టీ భావించింది. అయితే నియో ఫాసిస్టు ధోరణులు మాత్రం ఉన్నాయని సన్నాయి నొక్కులు నొక్కింది. ఈ తీర్మానంలోని అంచనాలనే రాష్ట్రాల పార్టీల శాఖలకు పంపించింది.

'ప్రస్తుతం బీజేపీ-ఆర్ఎస్ఎస్ ఆధిపత్యంలో ఉన్న రాజకీయ వ్యవస్థ హిందుత్వ- కార్పొరేట్, అథారిటేరియన్ వ్యవస్థ అని, ఇది నియోఫాసిస్ట్ లక్షణాలు కలిగి ఉందని మేం ప్రకటిస్తున్నాం. మేం మోదీ ప్రభుత్వాన్ని ఫాసిస్ట్ పాలన అని కాకుండా, నియోఫాసిస్టు పాలనగానే భావిస్తున్నామని చెబుతున్నాం. భారతదేశాన్ని మాత్రం నియోఫాసిస్టు వ్యవస్థ అనడం లేదు.' అని తీర్మానంలో పేర్కొన్నారు.

సీపీఎం దాయాది పక్షం సీపీఐ మోదీ ప్రభుత్వాన్ని ఫాసిస్ట్ ప్రభుత్వంగానే పరిగణిస్తున్నది. ఇక సీపీఐ(ఎంఎల్) ఇంకొక అడుగు ముందుకు వేసి, భారత్‌లోకి ఫాసిజం ఏనాడో అడుగుపెట్టిందని వ్యాఖ్యానించింది. ఈ రెండు అంచనాలను కూడా సీపీఎం త్రోసిపుచ్చింది. ఆ పార్టీల అభిప్రాయాలతో తమకు సంబంధం లేదని కూడా వెల్లడించింది. హిట్లర్, ముస్సోలినీల నాటి ఫాసిజం క్లాసికల్ ఫాసిజమ్ అని కూడా వివరణ ఇచ్చింది. తరువాత వచ్చినవన్నీ నియో ఫాసిజాలేనని తెలియచేసింది. ఇంతకీ క్లాసికల్ ఫాసిజం అంటే ఏమిటి? ఇది



## మతం మత్తుమం

రెడ్-గ్రీన్ బంధం 1990 ప్రాంతంలో అంకురించి, 2000 సంవత్సరంలో ఒక రాజకీయ ఉద్యమంగా ప్రపంచం దృష్టికి వచ్చిందని అంటారు. కానీ వాటి బంధం అంతకంటే పాతదే. కచ్చితంగా చెప్పాలంటే వందేళ్ల నాటిది. అంటే ఆదిలోనే మార్క్సిస్టులు మతం మత్తుమందు అన్న మార్క్స్ సూత్రానికి నీళ్లు వదిలేశారు. వామపక్షం, రాజకీయ ఇస్లాంల మధ్య బంధం సోవియెట్ యూనియన్ ఆవిర్భావంలోనే కనిపిస్తాయి. రష్యా అంతర్యుద్ధం వేళ పాశ్చాత్య శ్వేతజాతీయుల మద్దతు ఉన్న అక్కడి శిబిరాల మీద లేదా బోల్షివిక్ వ్యతిరేకుల మీద కాకాసెస్, మధ్య ఆసియాలో ఉన్న ముస్లింలను సోవియెట్ రష్యా నాయకులు ప్రయోగించారు. ఇందుకోసం ఆ ప్రాంతంలోని సాయుధ ముస్లిం వర్గాలతో రెడ్ ఆర్మీ (యూఎస్ఎస్ఆర్ సైన్యం) ఒప్పందాలు చేసుకుంది. పాశ్చాత్య సామ్రాజ్య వాదంతో పోరాడేందుకు 1920 నాటి పీపుల్స్ ఆఫ్ ది ఈస్ట్ వారి కాంగ్రెస్‌లో పిలుపునిచ్చారు. ఈ సమావేశం రష్యాలోనే బకు అనే చోట జరిగింది. బందిపోట్లకు, అణచివేత దారులకు, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పవిత్రయుద్ధం ఆరంభించాలని బకు సభలలో కీలకంగా వ్యవహరించిన గ్రెగరి జినోవివ్ పిలుపునిచ్చాడు. దీనికి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. ఇది లెనిన్ మరణం తరువాత మారి

# మార్పు?

సామ్రాజ్యవాద తత్వాల సంఘర్షణ మధ్య నుంచి ఉద్భవించిందట. ఇక నియో ఫాసిజం అంటే నియో లిబరలిజం సంక్షోభం నుంచి పుట్టిందని కూడా తెలియ చేసింది. ఈ ఏప్రిల్‌లో మధురైలో పార్టీ సమావేశాలు జరగబోతున్న నేపథ్యంలో ఈ రాజకీయ ముసాయిదా తీర్మానాన్ని వెలువరించారు. అయితే సీపీఎం బీజేపీ, మోదీల పట్ల మెతక ధోరణిని అవలంబిస్తున్నదంటూ ఇటీవలి కాలంలో కాంగ్రెస్ విమర్శకు ఈ తీర్మానంలోని అంశాలు అద్దం పడుతున్నాయని విమర్శకుల అభిప్రాయం. అయినా, ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న మోదీ ప్రభుత్వం ఫాసిస్ట్ ప్రభుత్వమేనని కేరళ సీపీఐ కార్యదర్శి బినొయ్ విశ్వం చెప్పడం విశేషం. 'ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలోని మోదీ ప్రభుత్వం ముమ్మాటికీ ఫాసిస్ట్ ప్రభుత్వమే. ఆర్‌ఎస్‌ఎస్ పూర్తిగా ఫాసిస్ట్ సంస్థ. కాబట్టి బీజేపీ నాయకత్వంలోని ప్రభుత్వం కూడా ఫాసిస్ట్ ప్రభుత్వమే. సీపీఎం తన విధానాన్ని మార్చుకోవలసి ఉంటుంది' అన్నాడు బినొయ్ విశ్వం.



సాధారణంగా కమ్యూనిస్టు పార్టీల నిర్ణయాలు అంతర్జాతీయ కమ్యూనిస్టు వేదికల దిశానిర్దేశాలను బట్టే ఉంటాయి. ఆ మేరకు చూస్తూ సీపీఎం తన వైఖరిని ఈ విధంగా మలుచుకోవడం, మోదీ పట్ల మెత్తటి వైఖరిని ప్రదర్శించడం కాస్త వింతగానే ఉంది. ఇటీవల తెలుగు వెబ్‌సైట్లలో మాట్లాడిన ఇద్దరు తెలుగు మార్క్సిస్టు మేధావులు కూడా కుంభమేళ నేపథ్యంలో బీజేపీ మీద వస్తున్న విమర్శలను వ్యర్థ ప్రయత్నాలుగానే వర్ణించారు. ఒక మేధావి కుంభమేళా ఇవాల్టి హిందుత్వ పార్టీ రూపకల్పన కాదు కాబట్టి దాని జోలికి వామపక్ష మేధావులు వెళ్లడం అనవసరమనే అన్నారు. మరొక మేధావి కూడా ఇదే అభిప్రాయం వెలిబుచ్చారు. అదంతా ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశంగా మాత్రమే చూస్తే మంచిదని అన్నారు. ఇలాంటి మాటలు ఇదివరకు వీరి నోటి నుంచి రాలేదన్నది నిజం.

**'స్టేట్స్‌మన్' సౌజన్యంతో**

---

ఉంటున్నారు. డెమాక్రటిక్ పార్టీలోనే రషీదా త్లయిబ్, ఇల్హాన్ ఒమర్ నాయకత్వంలోని యువ కాంగ్రెస్ ఎంపీల బృందం ఇందుకు ఉదాహరణ. ఇంతకీ ఇల్హాన్ ఎవరో కాదు, భారత వ్యతిరేక అమెరికా మహిళా రాజకీయ నాయకురాలు. ఆక్రమిత కశ్మీర్‌లో పర్యటించి భారత వ్యతిరేక చర్యకు పాల్పడిన నాయకురాలు. ఇటీవల తన అమెరికా పర్యటనలో రాహుల్ గాంధీని కలుసుకున్నది ఈమెనే.

ఇక్కడ రాహుల్ గాంధీ ఆటలో అరటిపండులా కనిపించినా, అమెరికాలో వామపక్షవాదులు, ఇస్లామిస్టులు బాగా సన్నిహితులయిన మాట నిజం. దానినే ఇప్పుడు భారతదేశంలోకి తేవాలని కాంగ్రెస్, దాని సన్నిహిత సంస్థలు భావిస్తున్నాయి. అమెరికాలో ప్రభుత్వ స్థాయిలోను, ప్రభుత్వేతర పరిధిలోను కూడా ఆ రెండు వ్యవస్థలు కలసి పనిచేస్తున్నాయి. వీటి అసలు ధ్యేయం ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతో అమెరికాకు, అమెరికా మిత్రులకు వ్యతిరేకంగా పనిచేయడమే. అందుకే రెడ్-గ్రీన్ బంధం ఇటీవల కాలంలో అమెరికా విధాన నిర్ణేతలను, ఐరోపా, అరబ్ దేశాల విశ్లేషకుల దృష్టిని కూడా ఆకర్షించింది. అమెరికాలో రెడ్-గ్రీన్ బంధం గురించి డేవిడ్ హెరోవిట్జ్ అనే విశ్లేషకుడు తన గ్రంథం అన్‌హోలీ అలయెన్స్‌లో ప్రస్తావించాడు. ఇస్లాం విస్తరణకు, అధికార విస్తరణకు ఇస్లామిస్టులు కూడా మార్క్సిస్టు దృష్టినే అవలంబిస్తున్నారని ఆయన వాదన. కింద తరగతి ముస్లింలకు, అధికారంలో ఉన్నవారికి మధ్య వైరం తేవడంలోని అంతరార్థం ఇదే. ఇందుకు ఇటీవలి విశ్లేషకులు చూపుతున్న దృష్టాంతం బ్లాక్ లైవ్స్ మ్యాటర్ ఉద్యమమే. బ్లాక్ లైవ్స్ మ్యాటర్ ఉద్యమం కాస్తా చివరికి యాంటీఫా ఉద్యమంగా పరిణమించింది. అంటే యాంటీ ఫాసిజం ఉద్యమం. ఇందులో ముస్లింల హక్కుల రక్షణ ఎక్కువగా కనిపించింది. గాజా కేంద్ర బిందువుగా చాలా చోట్ల

---

# ందు అంటూనే...

పోయింది. స్టాలిన్ ఈ ఆలోచనను వ్యర్థమైనదిగా భావించాడు.

స్టాలిన్ యుగం తరువాత అమెరికాను నిరోధించడానికి, ముఖ్యంగా మధ్య ఆసియాలో నిలువరించడానికి ఇస్లామిజాన్ని ఆశ్రయించారు. అంటే ప్రచ్ఛన్న యుద్ధంలో సోవియెట్ రష్యా రాజకీయ ఇస్లాం సేవలను తీసుకున్నది. తమ ప్రయోజనాల కోసం ముస్లిం నేతలు కూడా సోవియెట్ ఆధిపత్యానికి తలొగ్గారు. విదేశీ సామ్రాజ్య వాదంతో పోరాడేందుకు అవసరమైన ఒక రాజకీయ సిద్ధాంతాన్ని సృష్టించడానికి ఇదొక అవకాశంగానే ముస్లిం నాయకులు భావించారు. ఇది ప్రచ్ఛన్నయుద్ధ కాలంలో సరిగ్గా సోవియెట్ రష్యా రాజకీయ అవసరాలకు అనువుగా కూడా ఉంది. ఆ క్రమంలోనే సోవియెట్ రష్యా పాన్ అరబిస్ట్ ఉద్యమానికి, పాలస్తీనా గెరిల్లాలకు మద్దతుగా నిలిచింది. అరబిస్ట్ ఉద్యమం, పాలస్తీనా గెరిల్లాల లక్ష్యం ఒక్కటే. అది మధ్య ఆసియాలో ఇజ్రాయెల్, అమెరికాల ప్రాబల్యం సడలిపోవడం. గమాల్ అబ్దుల్ నసీర్ (ఈజిప్ట్), హఫీజ్ అల్ అసాద్ (సిరియా), యాసిర్ అరాఫత్, మహమ్మద్ అబ్బాస్ (పాలస్తీనా విమోచనా సంస్థ నేతలు) సోవియెట్ రష్యాకు అత్యంత సన్నిహితం కావడం అందుకే. ఇరాన్ విప్లవం సమయంలో షా (పాలకుడు) పాశ్చాత్య దేశాల కీలుబొమ్మ అంటూ ప్రచారం చేయడంలో రష్యాదే కీలక పాత్ర. అప్పుడు కూడా జాతీయవాదులు (భారతదేశంలో జాతీయ వాదుల వంటివారు కాదు వీరు. నేషనలిస్టులు అని పిలుస్తారు. ఆ ఇంగ్లిష్ పదానికి అర్థం మాత్రమే ఇక్కడ రాశాం); మార్క్సిస్టులు, ఇస్లామిస్టులు కూటములుగా షా వ్యతిరేక ఉద్యమం నిర్వహించారు. ఇందులో మార్క్సిస్టులు, ఇస్లామిస్టులు బలమైన వర్గంగా నిలిచారు. అయితే అక్కడ ముస్లింల తమ నిజ స్వరూపం బయటపెట్టారు. షాను తొలగించి అధికారంలోకి వచ్చిన గ్రీన్ వర్గం నాయకుడే అయితుల్లా రుహోల్లా ఖోమేని. ఇతడు నిర్మొహమాటంగా రెడ్ వర్గాన్ని పక్కన పెట్టాడు. ఏప్రిల్ 1979లో ఇరాన్‌ను ఇస్లామిక్ రిపబ్లిక్ అని ప్రకటించాడు. కాబట్టి ఇరాన్ మత రాజ్య స్థాపనలో కమ్యూనిస్టులది కీలక పాత్రేనని మరువరాదు. కానీ 66 మంది అమెరికన్‌లను బందీలుగా పట్టుకుని తాము మార్క్సిస్టుల కంటే పెద్ద 'సామ్రాజ్య వ్యతిరేక వాదుల'మని చాటడానికి ఇరాన్ ఉద్యమకారులు ప్రయత్నించారు. అధికారంలో ఉన్న కూటమిలో ముజాహుదీన్ ఇ ఖాల్క్ (వామపక్ష భావాలు ఉన్న వర్గం) కూడా క్రమంగా అంతర్ధానమైంది. ★

## కొత్త ప్రపంచ నిర్మాతలు మోదీ, ట్రంప్



నరేంద్ర మోదీ (భారత్), డొనాల్డ్ ట్రంప్ (అమెరికా), జేవియర్ మీలీ (అర్జెంటీనా) వంటి ప్రపంచ నేతలు సరికొత్త ప్రపంచ కన్సర్వేటివ్ ఉద్యమాన్ని నిర్మిస్తున్నారని ఇటలీ ప్రధాని జార్జియో మెలోని వ్యాఖ్యానించారు. కమ్యూనిస్టులది ఆది నుంచి ద్వంద్వ వైఖరేనని, ఇకపై ప్రపంచం వారి మాటలు నమ్మబోదని కూడా ఆమె స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో జరిగిన కన్సర్వేటివ్ పొలిటికల్ యాక్షన్ కాన్ఫరెన్స్‌కు ఆమె వీడియో లింక్ ద్వారా సందేశం అందచేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో ట్రంప్ విజయంతో కమ్యూనిస్టుల అశాంతి కాస్తా మానసికోన్మాదంగా మారిపోయిందని మెలోని వ్యాఖ్యానించారు. కమ్యూనిస్టులు మా మీద ఏ పేరుతో ఎంత బురద జల్లినా జనం మమ్మల్ని ఎన్నుకుంటున్నారని చెబుతూ ఆమె, అందుకు కారణం తాము స్వేచ్ఛను రక్షిస్తున్నామని, సరిహద్దులు భద్రంగా ఉండాలని భావిస్తున్నామని, వాణిజ్య వ్యాపారాలకు, పౌరులకు రక్షణ ఇస్తున్నామని, ఒకిజానికి వ్యతిరేకంగా పోరాడు తున్నామని, మన పవిత్ర హక్కులకు రక్షణ కల్పిస్తున్నామని, భావ ప్రకటనా స్వేచ్ఛను రక్షిస్తున్నామని ఆమె అన్నారు. నాగరికతల విధ్వంసానికి జరుగుతున్న ప్రయత్నాన్ని అడ్డుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చారు కాబట్టి అఫ్ఘానిస్తాన్‌లో గత పరిస్థితులు పునరావృతం కావని ప్రగాఢంగా నమ్ముతున్నానని, భద్రతా చర్యలను పెంపొందించడం ద్వారా ఐరోపాలో మృగ్యమైపోయిన శాంతిని పునఃస్థాపించాలని ఆమె పిలుపునిచ్చారు.


'శాంతియుతం'గా ప్రారంభమైన ఉద్యమాలు అధికారంలో ఉన్న పార్టీలకు వ్యతిరేకంగా మలుపు తిరిగాయి.

ఒకిజం కూడా రెడ్ గ్రీన్ బంధానికి ఛాయ అనే అనాలి. ఓక్ ఆర్మీ ది రెడ్ గ్రీన్ అలయెన్స్, దటీజ్ డిస్ట్రాయింగ్ అమెరికాస్ ఫ్రీడమ్ అన్న పుస్తకంలో అస్రా వర్ణించింది. ఓక్ ఆర్మీ అంటే ర్యాడికల్ ఇస్లామిస్టుల, వామపక్ష కార్యకర్తల అపవిత్ర బంధమని అస్రా తేల్చి పారేశారు. అమెరికా ప్రజాస్వామ్యాన్ని సంఘర్షణలో పడేయడంలోను, ఇజ్రాయెల్‌ను ఏకాకిని చేయడంలోను వీరు చాలావరకు సఫలమయ్యారని కూడా అస్రా అంటారు.

ఇప్పుడు ప్రపంచానికే తలనొప్పిగా మారేటంత బలంగా తయారు కావడానికి రెడ్-గ్రీన్ బంధానికి ఉన్న ఆయుధం ఏమిటి? కేవలం అబద్ధాల ప్రచారమే. ఇందుకు పనికొచ్చే సామాజిక మాధ్యమాలను నడుపుతున్నవారు కౌన్సిల్ ఆఫ్ అమెరికన్ ఇస్లామిక్ రిలేషన్స్ సభ్యులే. వీటి ప్రధాన అజెండా ముస్లింల, లేదా అమెరికా ముస్లింల హక్కుల రక్షణ మాత్రమే.

కోట్లకు పడగలెత్తిన హంగేరియన్-అమెరికన్ జార్జ్ సోరోస్ ఓపెన్ సొసైటీ ఫౌండేషన్స్, ప్రోటియస్ ఫండ్ ఓక్ ఆర్మీకి ప్రధాన పోషకుడని అమెరికాలో విస్తృతంగానే ప్రచారంలో ఉంది. అంటే ఉదారవాదం పేరుతో రెడ్-గ్రీన్ అలయెన్స్‌ని ప్రపంచమంతా విస్తరించే పనికి ఇతడు కోట్లాది డాలర్లు వెదజల్లుతున్నాడు. భారతదేశంలో ప్రభుత్వాన్ని మార్చడానికి కొన్ని కోట్ల డాలర్లు అమెరికా నుంచి వచ్చాయని సాక్షాత్తు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించడంతో అసలు ఈ వివాదమే కొత్త మలుపు తీసుకుంది. ప్రపంచాన్ని కల్లోల పరిచే కుట్ర ఓకిజంలో లేదా జార్జ్ సోరోస్ దానాల వెనుక ఉందని రుజువు చేసినట్టయింది.

– జాగృతి డెస్క్






# హైందవ చక్రవర్తి చరిత్రకు ప్రేక్షక జననీరాజనం

**ఇన్నాళ్లూ ఇస్లాం చొరబాటుదారులను, మొగలాయి పాలకులను వీరులని, శూరులని కీర్తించిన భారత చలనచిత్ర పరిశ్రమ ఇటీవల విడుదలైన హిందీ చిత్రం 'ఛావా'తో తప్పనిసరిగా తన ధోరణిని మార్చుకోవాల్సి వస్తుంది. ఆ భాష ఈ భాష అని లేకుండా అన్ని భాషల సినీ రూపకర్తలు ఇకపై దేశ చరిత్రను తెరకెక్కించేటప్పుడు ఇప్పటిదాకా తమ కళ్లకు పెట్టుకున్న ఆకుపచ్చని కళ్లద్దాలను తొలగించాల్సిన అవసరం వచ్చింది. పాశ్చాత్య పోకడలు పోయేవారు ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే మత్తులో మునిగి తేలుతున్నప్పుడు, సరిగ్గా అదే రోజు ప్రపంచమంతటా వెండితెరలపై 'ఛావా' చిత్ర ప్రదర్శన ఆరంభమైంది.**

సినిమా మొదలైనప్పటి నుంచి చివరిదాకా హైందవీ స్వరాజ్యం కోసం ఛత్రపతి శంభాజీ మహారాజ్ సాగించిన అలుపెరుగని పోరాటం వీక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. దేశాన్ని సర్వనాశనం చేసిన ఇస్లాం చొరబాటుదారులలో యావత్ హిందూ బంధువులు గర్వించడానికి, ఆత్మగౌరవాన్ని రక్షించుకోవడానికి చేయాల్సిన పోరాటం ఇదే కదా అనే ఎరుకను సినిమా హాళ్లలో ఉన్న అబాలగోపాలానికి 'ఛావా' కలిగించింది. సినిమాను చూస్తున్నవారిలో అనేక మంది థియేటర్లలో నినాదాలు చేయడం, భావోద్వేగానికి లోనుకావడం, కంటతడి పెట్టిన సంఘటనలు కోకొల్లలు. వాటికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. యావత్ సినీ ప్రేమికులకు మేలుకొలుపుగా మారాయి. జరుపుకోవాల్సింది ప్రేమికుల రోజు కాదని నిజమైన హిందూ పోరాట యోధులను స్మరించుకోవడం ద్వారా హిందుత్వ అస్తిత్వాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కుంభవృష్టిగా కురుస్తున్న కలెక్షన్ల రూపంలో ఈ సినిమా తెలియపరిచింది.

ఇంతటి సంచలనం సృష్టిస్తున్న ఈ సినిమా వెనుక కథ అత్యంత ఆసక్తికరమైనది. భారతీయుల్లో చాలా మందికి 2014 వరకు కూడా దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన హిందూ రాజులు, రాణుల గురించి నామమాత్రంగా కూడా తెలీదు. దేశానికి స్వరాజ్యం సిద్ధించిన తర్వాత అలాంటి వారి గురించి తెలుసుకోవడానికి హిందువులు తహతహలాడిపోతుండేవారు. కానీ ఎక్కడ చూసినా ఎంతసేపూ హిందూ దేవాలయాలు, రాజ్యాలను ధ్వంసం చేసి చక్రవర్తులైన ముస్లిం చొరబాటుదారులను వేనోళ్ల కీర్తిస్తూ రాసిన కథనాలు పాఠ్య పుస్తకాల్లో, చరిత్ర పుస్తకాల్లో కనిపించేవి. చివరికి అక్షరమ్ముక్క రానివారికి వినోదాన్ని పంచే నాటకాల్లో, సినిమాల్లో కూడా ఇదే తరహా వక్రభాష్యం వినిపించేది, కనిపించేది. సరిగ్గా ఇదే సమయంలో మరాఠా సినీ దర్శకుడు లక్ష్మణ్ ఉట్కేర్‌కు ప్రముఖ మరాఠా రచయిత శివాజీ సావంత్ ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రాసిన 'ఛావా' పుస్తకం కంటపడింది. కాలం కలిసొచ్చింది. మరాఠా పుస్తకం కాస్త అదే పేరుతో అద్భుతమైన ఓ హిందీ సినిమాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. పుస్తకంతో పోల్చినప్పుడు సినిమా అత్యంత శక్తిమంతమైన ఉపకరణంగా ప్రేక్షకులపై ప్రభావం చూపిస్తుంది. అందుకే సినీ రూపకర్తలు చరిత్రను తెరకు ఎక్కించేటప్పుడు ఎంతో బాధ్యతగా ఆ పని చేయాలి. ఈ విషయంలో 'ఛావా' రూపకర్తలకు నూటికి నూరు మార్కులు ఇవ్వాలి.

భారత్‌లో హైందవీ స్వరాజ్య స్థాపనకు తన తండ్రి ఛత్రపతి శివాజీ మహారాజ్ కన్న కలను నిజం చేయడానికి పోరాడిన ఆయన కుమారుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్ర పోషణలో విక్కీ కౌశల్ చక్కని ప్రతిభను చూపించారు. ఈ విషయంలో సౌరభ్ గోస్వామి కెమెరా పనితనం ముందు వరుసలో ఉంటుంది. శంభాజీ మహారాజ్ జీవితంలో కీలకమైన ఘట్టాలను ఆసక్తిదాయకంగా చిత్రీకరించడంలో దర్శకుడు లక్ష్మణ్ ఉట్కేర్ అంకిత భావం, పడిన తపన ప్రతీ ఫ్రేములోనూ కనిపించింది. ప్రతీ భారతీయుడు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన ఘట్టాలవి. మొగలాయి చక్రవర్తి ఔరంగజేబ్‌ను సవాల్ చేసే సన్నివేశాల్లో తండ్రికి తగ్గ తనయుడిగా శంభాజీ మహారాజ్ ఈ సినిమాలో కనిపించారు. నటుడు అక్షయ్ ఖాన్నా ఔరంగజేబ్‌ను ఆవాహన చేసుకున్నట్టుగా నటించారు.

హృతిక్ రోషన్ హీరోగా 2008లో వచ్చిన జోధా అక్బర్ సినిమాలో అక్బర్ పాత్రను ఎంతో ఉన్నతంగా ఆకుపచ్చ రంగులో చూపించాడు దర్శకుడు అశుతోష్ గోవరికెర్. అయితే 'ఛావా' విషయానికి వచ్చేసరికి అలాంటి వక్రీకరణలకు ఏ మాత్రం తావు లేకుండా దర్శకుడు లక్ష్మణ్ ఉట్కేర్ వ్యవహరించారు. దానికి తగ్గట్టుగా ఔరంగజేబ్ నిజస్వరూపాన్ని వెండితెరపై ప్రదర్శించడంలో అక్షయ్ ఖన్నా తనదైన హావభావాలను పలికించారు.

శంభాజీ మహారాజ్‌ను మృత్యువు సమీపిస్తున్న వేళ మతం మార్చుకుంటే విడిచిపెట్టేస్తాను అని ఔరంగజేబ్ అన్నప్పుడు హైందవీ రాజ్యానికి కట్టుబడి ఉన్నట్టుగా ఆ ప్రతిపాదనను శంభాజీ మహారాజ్ తిరస్కరించిన వైనం మొత్తం సినిమాకు మకుటాయమానమైంది. ఇతర పాత్రలకు నటీనటుల ఎంపిక పాత్రోచితంగా ఉంది. మహరాణి ఈసుబాయిగా రష్మిక మందన్నా కనిపించారు. ఔరంగజేబ్ కుమార్తె జీనత్ ఉన్నీసాగా నటి దయానా పింటీ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు. ఎవరెలా చేసినప్పటికీ ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ను ఎదురుగా చూస్తున్నామా? అన్న రీతిలో నటించిన విక్కీ కౌశల్ యావత్ సినిమా భారాన్ని తన భుజస్కంధాలపై మోశారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్‌ను ప్రేక్షకుల స్మృతి పథంలో శాశ్వతంగా నిలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కసారైనా చూడాల్సిన సినిమాగా 'ఛావా'.

– 'ఆర్గనైజర్' నుంచి

డేలైట్ సేవింగ్ టైమ్ మరో ప్రత్యామ్నాయం. ప్రస్తుతం మన దేశంలో ఎండాకాలంలో సూర్యోదయం సూర్యాస్తమయం ముందుగా జరుగుతుంది. దీనికి అనుగుణంగా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు సమయాన్ని సెట్ చేసుకుంటే ఫలితం ఉంటుంది. ఉదయం, సాయంకాల వేళల్లో వెలుతురు ఎక్కువ సేపు ఉంటే విద్యుత్ ఆదా అవుతుంది. పర్యాటక రంగానికి కూడా ఇది అనుకూలంగా ఉంటుంది. బ్రిటన్‌లో వేసవి కాలం మార్చిలో సమయాన్ని గంట ముందుకు మారుస్తారు. అక్టోబర్‌లో తిరిగి పాత సమయానికి మారుతారు.



# టైమ్‌జోన్ అ

అన్ని అధ్యయనాలను పరిశీలించిన తర్వాత ఈశాన్య రాష్ట్రాలకు వేరే టైమ్ జోన్ ఉండాలనే డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది.

తాజాగా దేశ వ్యాప్తంగా ఒకే సమయాన్ని ప్రామాణీకరించే చర్యలో భాగంగా.. ఇక అన్ని రంగాల్లో భారత ప్రామాణిక సమయం (ఐఎస్‌టీ) వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ముసాయిదా నిబంధనలు రూపొందించింది. వీటిపై వచ్చే నెల 14లోపు ప్రజలు తమ అభిప్రాయాలను తెలపాల్సి ఉంటుంది.

ఇందుకోసం తూనికలు కొలతలు (భారత ప్రామాణిక సమయం) నిబంధనలు, 2024లో చట్టపరమైన విధివిధానాలు ఏర్పాటు చేశారు. ఇవి అమల్లోకి వస్తే.. చట్ట, పాలన, వాణిజ్య, ఆర్థికరంగాలతో పాటు..అధికారిక పత్రాల్లోనూ ఇక ఐఎస్‌టీ తప్పనిసరి. ఈ చట్టంలోని ముసాయిదా నిబంధనల ప్రకారం.. ఐఎస్‌టీ కాకుండా ఇతర టైమ్ జోన్లను ప్రస్తావించడం నిషేధం. అంతరిక్షం, సముద్రయానం, శాస్త్రీయ పరిశోధన రంగాలకు మినహాయింపు నిచ్చింది. దీంతో ఒకే దేశంలో రెండు సమయాలపై మరోసారి చర్చ మొదలైంది.

కేంద్ర ప్రభుత్వం దేశానికి రెండు టైమ్ జోన్ల అవసరమనే డిమాండ్‌ను పలు మార్లు తిరస్కరించినా.. స్థానిక అవసరాలను బట్టి పని వేళలను నిర్ణయించుకునే అవకాశం మన చట్టాల్లో ఉంది. ప్లాంటేషన్స్ శ్రామిక చట్టం- 1951 వంటి కార్మిక చట్టాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయా పారిశ్రామిక ప్రాంతాలలో స్థానిక సమయాన్ని నిర్వచించటానికి , స్థాపించటానికి అవకాశం కల్పిస్తున్నాయి

**టైమ్ జోన్ అంటే ఏమిటి?**

1879లో స్కాటిష్-కెనడియన్ ఇంజనీర్ సర్ శాండ్‌ఫోర్డ్ ఫ్లెమింగ్ ప్రపంచవ్యాప్త సమయ మండల (టైమ్ జోన్స్) వ్యవస్థను ప్రతిపాదించాడు. 1884లో అంతర్జాతీయ మెరిడియన్ సమావేశం 24 గంటల రోజును స్వీకరించింది.

మన భూగోళాన్ని 360 రేఖాంశాలుగా విభజించారు. రేఖాంశాలంటే భూమిపై ధ్రువాలను తాకుతూ నిలువుగా ఉండే ఊహా రేఖలు. రెండు రేఖాంశాల మధ్య నాలుగు నిమిషాల దూరం ఉంటుంది. అలా భూమిని 24 టైమ్ జోన్లుగా విభజించారు. అంటే భూమి తనచుట్టూ తాను తిరగడానికి పట్టే 24 గంటల సమయాన్ని 360 డిగ్రీలకు విభజించారు. దీని ప్రకారం, 15 డిగ్రీల దూరాన్ని భూమి తిరగడానికి ఒక గంట సమయం పడుతుంది. ఒక డిగ్రీకి నాలుగు నిమిషాలు. అన్ని టైమ్ జోన్లూ ప్రధాన టైమ్ జోన్‌కు అనుగుణంగా ఉంటాయి. ప్రధాన టైమ్ జోన్ 'ప్రైమ్ మెరిడియన్' లండన్‌లోని గ్రీన్‌విచ్ గుండా వెళ్తుంది. అందుకే దీన్ని గ్రీన్‌విచ్ మీన్ టైమ్ (జీఎంటీ)అని కూడా పిలుస్తుంటారు.

వాస్తవానికి దేశమంతటికీ ఒకే స్టాండర్డ్ టైమ్ ఉండాలనే నిబంధన ఏమీ లేదు. ప్రపంచం మొత్తానికి ఒకే సమయం అమలు చేయలేం. ఒక్కో దేశంలో ఒక్కో టైంజోన్ ఉంటుంది. కొన్ని దేశాల్లో రెండు కంటే ఎక్కువే టైమ్ జోన్లు కూడా ఉన్నాయి. ఫ్రాన్స్‌లో అత్యధికంగా 12 టైమ్ జోన్లు ఉన్నాయి. అమెరికా, రష్యాల్లో 11 టైమ్ జోన్లు ఉన్నాయి. ఇండోనేషియాలో 3 టైమ్ జోన్‌లు ఉన్నాయి, బ్రెజిల్‌లో 4 టైమ్ జోన్‌లు ఉన్నాయి.

**భారత ప్రామాణిక సమయం గురించి..**

భారత ప్రామాణిక సమయం (ఐఎస్‌టీ)ని 82.5° తూర్పు రేఖాంశం ఆధారంగా లెక్కకడతారు.

## ఇరుగు పొరుగు దేశాల సమయాలు



**మన దేశంలో ఉదయం 5 గంటల వేళ పొరుగు దేశాల్లో ఈ సమయాలు ఉంటాయి**

| | | |
|---|---|---|
| భారత్ | IST 05:00am | (UTC+5:30) |
| పాకిస్తాన్ | PKT 04:30am | (UTC+5:00) |
| నేపాల్ | NPT 05:15am | (UTC+5:45) |
| భూటాన్ | BTT 05:30am | (UTC+6.00) |
| బాంగ్లాదేశ్ | BST 05:30am | (UTC+6.00) |
| మయన్మార్ | MMT 07:00am | (UTC+6:30) |
| శ్రీలంక | IST 05:00am | (UTC+5:30) |
| చైనా | CST 07:30am | (UTC+8:00) |



# ...ంటే ఏమిటి?

ఈ రేఖాంశం ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ దగ్గర ఉన్న మీర్జాపూర్‌కు కొంచెం పశ్చిమంగా, ఆంధ్ర ప్రదేశ్‌లోని కాకినాడ మీదుగా వెళుతుంది. ఇది గ్రీన్ విచ్ టైమ్‌కు భారత్ టైమ్ +5:30 గంటల ముందుకు ఉంటుంది. దీనిని ఇప్పుడు యూనివర్సల్ కోఆర్డినేటెడ్ టైమ్ (యూటీసీ) అని పిలుస్తారు. స్థానిక సమయాన్ని అలహాబాద్ అబ్జర్వేటరీ దగ్గర ఉన్న గడియార స్తంభం నుండి లెక్కకడతారు. మన దేశంలో సమయాన్ని పర్యవేక్షించేది న్యూఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ లాబొరేటరీ (సీఎస్ఐఆర్–ఎన్‌ఐపీఎల్).

భారతదేశంలో బ్రిటీషు ఈస్టిండియా కంపెనీ 1792లో మద్రాసు అబ్జర్వేటరీని ప్రారంభించింది. 1802లో ఈస్టిండియా కంపెనీ అధికారిక ఖగోళ కారుడు జాన్ గోల్డింగ్‌హామ్, గ్రీన్‌విచ్ ప్రామాణిక సమయానికి ఐదున్నర గంటలు ముందున్న మద్రాసు రేఖాంశాన్ని స్థానిక ప్రామాణిక సమయంగా స్థిరపరిచాడు.

1850లలో మన దేశంలో రైల్వేలు వచ్చిన తర్వాత ఒకే ప్రామాణిక సమయం ఆవశ్యకత తెలిసొచ్చింది. 1884లో వాషింగ్టన్ డి.సి.లో జరిగిన అంతర్జాతీయ మెరిడియన్ సమావేశం ప్రపంచ మంతటా ప్రామాణిక టైమ్ జోన్స్ ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో భారతదేశంలో రెండు కాలమండలాలు ఉండాలని నిర్ణయించారు. కలకత్తా తూర్పు 90 డిగ్రీల రేఖాంశాన్ని, బొంబాయి తూర్పు 75 డిగ్రీల రేఖాంశాన్ని ఉపయోగించేది. క్రమేణ వాటి చుట్టుపక్కల ప్రాంతాలు, సంస్థానాలు ఈ ప్రామాణిక సమయాన్ని అవలంబించాయి.

1880ల చివరి వరకూ రైల్వేలు రెండు టైమ్ జోన్లకు మధ్యేమార్గంగా రైల్వే సమయంగా మద్రాసు టైమ్ ఉపయోగించడం ప్రారంభిం చాయి. అండమాన్ నికోబార్ దీవులు రాజధాని పోర్ట్ బ్లెయిర్‌లో మీన్ టైం అనే మరో ప్రత్యేక టైమ్ జోన్ స్థాపించబడింది. పోర్ట్ బ్లెయిర్ టైమ్, మద్రాసు టైమ్ కంటే 49 నిమిషాల 51 సెకన్లు ముందు ఉండేది.

1905లో బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం అధికారికంగా సమైక్య టైమ్ జోన్ ఏర్పాటు చేసింది. ఇదే మీర్జాపూర్ దగ్గర 82.5 డిగ్రీల రేఖాంశం ఆధారంగా ఏర్పాటు చేసిన సమయం. ఇది 1906 జనవరి 1 నుండి భారత్, శ్రీలంకలలో అమలులోకి వచ్చింది. చెన్నైలోని కేంద్రీయ అబ్జర్వేటరీని మీర్జాపూర్ దగ్గరకు తరలించారు.

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం మొత్తానికి ఒకే టైమ్ జోన్ అమలులోకి వచ్చింది. అయితే కలకత్తా సమయాన్ని 1948 వరకు అధికారికంగా, ప్రత్యేక కాలమండలంగానే నిర్వహించారు. కొంత కాలం వరకూ బొంబాయి టైమ్ కూడా పాటించారు.

కాగా 1962 చైనాతో యుద్ధం, 1965, 1971 పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధ సమయాల్లో పౌర విద్యుచ్ఛక్తి వినియోగాన్ని తగ్గించడానికి తాత్కాలికంగా డేలైట్ సేవింగ్ టైమ్‌ను అమలుపరిచారు.

మన దేశంలో భారత ప్రామాణిక సమయాన్ని దేశమంతా సమన్వయం చేసేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆకాశవాణి, దూరదర్శన్ ఉపయోగిస్తు న్నారు. ప్రస్తుతం మొబైల్ కంపెనీలు ఐఎస్‌టీని కచ్చితంగా సూచిస్తున్నాయి.



**క్రాంతిదేవ్ మిత్ర**
**సీనియర్ జర్నలిస్ట్**




## జమ్మూ కశ్మీర్‌లో క్రికెట్ సంబరాలు

జమ్మూ కశ్మీర్ చరిత్రలో తొలిసారి అన్నట్టుగా ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా పట్టణం చాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్‌పై భారత్ విజయాన్ని పెద్ద పండగలా జరుపుకుంది. జమ్మూ, ఇతర ప్రాంతాల్లో చోటు చేసుకుంటున్న ఉత్సవ వాతావరణానికి అద్దం పడుతున్నట్టుగా బారాముల్లా ప్రజలు ఆనందోత్సా హాల్లో మునిగి తేలారు.

పాకిస్తాన్‌పై భారత్ సాధించిన విజయం భారత్ క్రికెట్ పాటవానికి నిదర్శనంగా నిలబడటమే కాకుండా ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ లోయలో మారిన ప్రజల వైఖరికి ఓ సంకేతంగా సైతం కనిపించింది. బారాముల్లాలో ప్రజలు బాణసంచా పేలుళ్ల మధ్య నినాదాలు చేస్తూ కేరింతలు కొట్టారు. వారిలో ఒకతను ముఖం ఆనందంతో వెలిగిపోతుండగా "స్నేహితులు, తోటి క్రికెట్ అభిమానులతో వేడుక చేసుకోవడం ఎప్పటికీ మరువలేని ఓ మధురమైన అనుభూతిగా మిగిలిపోతుంది. మాకు క్రికెట్ అన్ని క్రీడల్లాంటిది కాదు. అది మమ్మల్ని ఏకం చేస్తుంది. ఒక్కటిగా ఉంచుతుంది" అని అన్నాడు.

జమ్మూలోని కచి చావ్‌నీ చౌక్‌లో వాతావరణం దీపావళిని తలపించింది. బాణసంచా వెలుగులు రాత్రిపూట ఆకాశాన్ని ఆవరించగా, 'భారత్‌మాతాకీ జై' నినాదాలతో వీధులన్నీ మారుమోగిపోయాయి.



శ్రీశైలం ఎడమగట్టు కాలువ, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, అందరూ సింపుల్‌గా పిలుచుకుంటున్నట్లు ఎస్ఎల్‌బీసీ. ఇప్పుడీ సొరంగం తెలంగాణ మాత్రమే కాదు.. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సొరంగం నిర్మాణ పనుల్లో ఉన్న ఎనిమిది మంది లోపల చిక్కుకోవడం జాతీయ స్థాయిలో చర్చను లేవనెత్తింది. ఇంత భారీ ప్రాజెక్టులో ఎనిమిది మంది చిక్కుకుంటే.. వాళ్లను బయటకు తీసుకు రాలేనంత విపత్కర పరిస్థితి ఉందా? సొరంగం నిర్మాణానికి సంబంధించిన డిజైన్ ఎలా రూపొందించారు? జరగరాని ప్రమాదం జరిగితే సహాయక చర్యలు చేపట్టే ప్రత్యామ్నాయ మార్గాలు, అవకాశాలు లేవా? అసలు ఏంటీ ప్రాజెక్టు? ఎంత కాలం నుంచి నడుస్తోంది? ప్రాజెక్టు పనులు మొదలై 20 యేళ్లయినా ఇంకా ఎందుకు పూర్తి కాలేదు? వంటి ప్రశ్నలు అందరినీ చుట్టుముడుతున్నాయి. అసలు ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు చరిత్ర ఏంటి? ఆలోచన ఎప్పుడు వచ్చింది? ఆలస్యం ఎందుకు అవుతోంది? అవరోధాలు ఎక్కడ ఎదురవు తున్నాయి? వంటి అంశాలను వివరంగా చూద్దాం...

# 20 యేళ్లుగా ఎడతె

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్ట్ ఆలోచన 42ఏళ్ల క్రితమే వచ్చింది. అయితే, ఇప్పటికీ ఇంకా ఆచరణలోకి రాలేదు. కానీ, నిర్మాణ దశలో మాత్రం ఉంది. శ్రీశైలం నుంచి నల్గొండ జిల్లాకు 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టును అప్పట్లోనే డిజైన్ చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 45 కిలోమీటర్ల మేర టన్నెల్ నిర్మాణం అతిక్లిష్ట మైందని చెప్పుకోవచ్చు. ఇప్పుడు ఈ టన్నెల్‌లోనే ఎనిమిది మంది చిక్కుకుపోయారు. 9 మీటర్ల వ్యాసం.. 45 కిలోమీటర్ల దూరం, భూ ఉపరితలానికి 500 మీటర్ల లోతులో ఒక పెద్ద సొరంగం. ఆ సొరంగం గుండా 3 లక్షల ఎకరాలకు సాగునీరు, నల్గొండ జిల్లా ప్రజలకు తాగునీరు అందించాలి. ఈ ఆశయం కోసం డిజైన్ చేసిందే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్-ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్. తెలంగాణలో సుదీర్ఘకాలంగా నిర్మాణం జరుగుతున్న ప్రాజెక్టుగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు నిలుస్తోంది. దీని నిర్మాణానికి సుమారు 42 ఏళ్ల కిందట ఆలోచన మొదలుకాగా, 20 ఏళ్ల కిందట నిధుల ఆమోదంతో పనులు కొనసాగుతూ వస్తున్నాయి.

**1978లోనే టన్నెల్ ఆలోచన, 1980లో శంకుస్థాపన**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా తెలంగాణ ప్రాంతానికి సరిపడేంత నీటి వనరులు అందడం లేదన్న విమర్శలు మొదటినుంచీ ఉన్నాయి. దీనిపై ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్షాల నుంచి తరచూ చర్చలు జరిగేవి. ఈ క్రమంలోనే 1978లో మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెనుకబడిన ప్రాంతాలకు నీటిపారుదల సదుపాయాలు అందించడంపై చర్చ జరిగింది. అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి సుధాకర్ రావు నేతృత్వంలో శ్రీశైలం నుంచి నీటిని అందించడానికి సాధ్యాసాధ్యాలపై ఒక టెక్నికల్ కమిటీ వేశారు. ఈ టెక్నికల్ కమిటీ సర్వే పూర్తిచేసి శ్రీశైలం నుంచి మూడు లక్షల ఎకరాలకు టన్నెల్ ద్వారా నీరు అందించ వచ్చున్న రిపోర్టును ప్రభుత్వానికి అందజేసింది. ఈ రిపోర్టులోనే శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగాన్ని 9 మీటర్ల వ్యాసంతో 45 కిలోమీటర్ల పొడవున 300 నుంచి 500 మీటర్ల దిగువన కొండల్లో తవ్వాల్సి వస్తుందని ప్రతిపాదన చేశారు. దీని ఆధారంగానే శ్రీశైలం ఎడమ గట్టు నుండి సొరంగ మార్గం తెరపైకి వచ్చింది. దీంతో, 1980లో అక్కమ్మ బిలం వద్ద సొరంగం నిర్మాణానికి ఆనాటి ముఖ్యమంత్రి అంజయ్య శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం అప్పుడే రూ.3 కోట్లు కేటాయించింది. ప్రభుత్వం మారిన తర్వాత 1983 మే నెలలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎడమగట్టు కాలువ, కుడి గట్టు కాలువకు శంకుస్థాపన చేశారు. కానీ, సొరంగం తవ్వకం పనులు సంక్లిష్టంగా మారాయి. ఆ తర్వాత 1995లో సొరంగం నిర్మాణం ఆలస్యమవుతోందని భావించిన ప్రభుత్వం దీనికి ప్రత్యామ్నాయంగా నల్లగొండ జిల్లా పుట్టంగండి నుంచి ఎత్తిపోతల పథకం చేపట్టింది. ఈ ప్రాజెక్టుకు ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకంగా పేరు పెట్టి.. పుట్టంగండి నుంచి నీటిని తరలించడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీటతోపాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా నీటిని తరలిస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా ఈ ప్రాజెక్టును నిర్మించినప్పటికీ.. సొరంగం నిర్మిస్తేనే శాశ్వత పరిష్కారం దక్కుతుందనే వాదన దశాబ్దాలుగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2005లో మళ్లీ ఈ ప్రాజెక్టు తెరపైకి వచ్చింది.

**ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు ద్వారా సుమారు 30 టీఎంసీల నీటిని కృష్ణా నది నుంచి తరలించాలనేది లక్ష్యం. దీనిద్వారా నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.**

**నల్లమల అటవీ ప్రాంతంలో అతి పెద్ద సొరంగ నిర్మాణం ?**

ప్రతిపాదిత ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీళ్లు తరలించాల్సిన ప్రాంతం మొత్తం నల్లమల అటవీ అమ్రాబాద్ రక్షిత అటవీ ప్రాంతంలో ఉంది. ఈ ప్రాజెక్టు నిర్మించాల్సిన ప్రాంతంలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రం ఉంది.



# గని సొరంగం పనులు


దీనివల్ల అటవీ, వన్యప్రాణి సంరక్షణ కేంద్రానికి ఎలాంటి ఆటంకం లేకుండా పనులు చేసుకోవచ్చని కేంద్ర పర్యావరణ శాఖ గతంలో అనుమతులు ఇచ్చింది. పర్యావరణ నిబంధనల మేరకు భూమి ఉపరితలంపై కాలువ తవ్వి పనులు చేయాలంటే కష్టమైన పని. అలాంటి కాలువ తవ్వడానికి అటవీ శాఖ అనుమతులు ఇచ్చే పరిస్థితి లేదు. అందుకే అతిపెద్ద సొరంగం తవ్వాలని నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. గ్రావిటీ పరంగా కూడా సొరంగం ద్వారానే నీటిని తరలించాలనేది నిపుణుల సూచన.

**2007లో నిర్మాణ పనులు ప్రారంభం**

ఎస్ఎల్‌బీసీ సొరంగం నిర్మాణ పనులు 2005 ఆగస్టులో రూ.2813 కోట్లతో చేపట్టేందుకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రాజెక్టుకు అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేయగా.. 2007లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో 43.93 కిలోమీటర్ల సొరంగం మార్గం నిర్మించడం కీలకమైనది. టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం)తో నిర్మాణ సంస్థ పనులు చేపట్టింది. రెండుచోట్ల సొరంగాలు, హెడ్ రెగ్యులేటర్, రెండు లింక్ కెనాల్స్, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు సహా మరికొన్ని పనులు ప్రాజెక్టులో భాగంగా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 52 శాతం పనులు పూర్తయ్యాయి. ఆ తర్వాత గత పదిన్నరేళ్లలో 23 శాతం పనులు జరిగాయని చెబుతున్నారు.

**తుది దశకు ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణం**

శ్రీశైలం ప్రాజెక్టు ఎగువ భాగాన మొదటి సొరంగం 9.2 మీటర్ల వ్యాసంతో 43.93 కిలోమీటర్లు నిర్మించాల్సి ఉండగా.. ఇప్పటివరకు 34.37 కిలోమీటర్లు నిర్మాణం పూర్తయినట్లు నీటిపారుదల శాఖ ప్రకటించింది. సొరంగం రెండు వైపుల నుంచి పనులు చేసుకుంటూ వచ్చారు. నాగర్ కర్నూలు జిల్లాలోని అమ్రాబాద్ మండలం దోమలపెంట వద్ద పనులు చేపట్టి అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వద్ద టన్నెల్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. ఇంకా 9.56 కిలోమీటర్ల టన్నెల్ నిర్మించాల్సి ఉంది. మరో సొరంగం 8.75 మీటర్ల వ్యాసంతో 7.13 కిలోమీటర్ల మేర నిర్మించాల్సి ఉండగా.. ఆ రెండో సొరంగం నిర్మాణం పూర్తయ్యింది. ఇది నల్లగొండ జిల్లా చందంపేట మండల తెల్‌దేవరపల్లి నుంచి నేరెడుగొమ్ము వరకు ఉంది. ఇక, ఈ ప్రాజెక్టులో భాగంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పెండ్లిపాకాల, ఉదయ సముద్రం రిజర్వాయర్ నిర్మించాల్సి ఉంది.



**2010 నాటికే పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్**

ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టు ద్వారా సుమారు 30 టీఎంసీల నీటిని కృష్ణానది నుంచి తరలించాలనేది లక్ష్యం. దీనిద్వారా నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నీటిని తరలించాలని నిర్ణయించారు. 2010 నాటికే పనులు పూర్తి కావాల్సి ఉండగా, కొనసాగుతూ వస్తున్నాయి. ఇప్పటివరకు ఆరుసార్లు ప్రాజెక్టు పూర్తి చేయడానికి గడువులు పొడిగించుకుంటూ వచ్చారు.

ప్రస్తుతం 2026 జూన్ లోపు పూర్తి చేయాలనేది లక్ష్యంగా నిర్ణయించారు. అయితే, ఇన్‌లెట్ వైపు టన్నెల్ నుంచి పెద్దఎత్తున సీపేజీ –ఊటనీరు వస్తుండటంతో పనులు చేపట్టడం ఇబ్బందికరంగా మారిందని అధికారులు చెబుతున్నారు. డీవాటరింగ్, డీ సిల్టింగ్ చేసుకుంటూ పనులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కొండల కిందినుంచి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో సీపేజీని నియంత్రించడం చాలా కష్టంతో కూడుకున్న పని. ముఖ్యంగా శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో జరుగుతున్న పనుల్లో ఊట భారీగా ఉంటుంది. ఆ నీటిని తోడిపోస్తూ పనులు చేయడం సవాల్‌గా మారుతోంది. ఇక, సొరంగంలో పెచ్చులూడి పడకుండా రింగులు ఏర్పాటు చేసి సిమెంటు పూత పూస్తూ పనులు చేస్తున్నారు. మరోవైపు.. ప్రాజెక్టుకు అవసరమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పలుసార్లు చెడిపోయింది. టీబీఎం పాడైనప్పుడల్లా రిపేర్ చేసి నిర్మాణ పనులు సాగిస్తున్నారు.

**భారీగా పెరిగిన అంచనా వ్యయం**

మరోవైపు.. ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటివరకు మొత్తం రూ.2647 కోట్లు ఖర్చు అయ్యింది. గత పదేళ్లలో రూ.500 కోట్లు మాత్రమే కేటాయింపులు జరిగాయి. ముఖ్యంగా 2019 నుంచి మూడేళ్లలో రూ.10 కోట్లే కేటాయింపులు చేసింది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం. ఈ నిధులు నిర్వహణకు కూడా సరిపోని పరిస్థితి.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు అంచనా మరోసారి కూడా పెంచింది. 2017లో రూ.3,152 కోట్లకు అంచనా వ్యయం పెరగగా.. దాన్ని రూ.4,637 కోట్లకు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. అలాగే, నీటి పారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్ నేతృత్వంలో ప్రభుత్వం ఓ కమిటీ వేసింది. తిరిగి సొరంగం పనులు ప్రారంభించాలంటే సీపేజీ నివారణ, బోరింగ్ మెషిన్ బేరింగులు ఏర్పాటు చేయాల్సి ఉందని కమిటీ భావించింది. ఇందుకు ముందస్తుగా రూ.50 కోట్లను నిర్మాణ సంస్థకు కేటాయించేందుకు ప్రతిపాదించింది. ఈ మేరకు గత యేడాది ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. అలాగే 2024–25 బడ్జెట్‌లో రూ.800 కోట్లు కేటాయించింది ప్రభుత్వం. దీంతో, దాదాపు మూడు సంవత్సరాల విరామం తర్వాత ఇటీవలే ఈ సొరంగం పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం నెలకు 300 మీటర్ల చొప్పున టన్నెల్ తవ్వాలనేది నిర్మాణ సంస్థ ప్రణాళిక. దానికి తగ్గట్టుగా రెండు, రెండున్నరేళ్లలో ప్రాజెక్టు పూర్తవుతుందని భావిస్తున్నారు. ఏళ్ల తరబడిగా టన్నెల్ పనులు జరుగుతుండటంతో సమస్యలు కూడా పెరుగుతూ వచ్చాయంటున్నారు నీటిపారుదల రంగ నిపుణులు.


**సుజాత గోపగోని**
**సీనియర్ జర్నలిస్ట్, 6302164068**



సాఫ్ట్‌వేర్ కోర్సులు చదివిన నిరుద్యోగుల సంఖ్య ఏడాదికేడాది పెరిగిపోతోంది. కుటుంబాల్లో ఏర్పడిన ఈ అశాంతి కల్లోలంగా మారి చివరికి ప్రభుత్వాల ఉనికికే పెను ప్రమాదంగా మారనుంది. దేశంలో ఇప్పటికే 2 కోట్ల మందికిపైగా సాఫ్ట్‌వేర్ చదివిన నిరుద్యోగులుండగా వారికి అదనంగా ప్రతి ఏడాది 25 లక్షల మంది జతకలుస్తున్నారు. వీరిలో 5 శాతం మందికి కూడా ఉద్యోగాలు రావడం లేదు. పైగా కొన్ని కంపెనీలు ప్రాజెక్టులు లేవని, సరైన నైపుణ్యం లేదని చెబుతూ వేల సంఖ్యలో సిబ్బందిని తొలగిస్తున్నాయి. ఇక ఉద్యోగాలకు ఏర్పడిన డిమాండ్‌ను ఆసరాగా తీసుకుని స్టార్టప్‌లు ఫ్రెషర్లకు జీతాలు తగ్గించి దోచుకుంటున్నాయి. ఉద్యోగం కోసం పెద్ద నగరాల్లో నెలల తరబడి ఉండి నైపుణ్యం కోసం వేలకొద్దీ ఖర్చుచేసి చివరికి ఉద్యోగం రాక నిరాశతో ఇంటికొచ్చేస్తున్న యువత ఎంతో మంది ఉన్నారు. ఏళ్లు గడచిపోయి ఉద్యోగం రాక ఏం చేయాలో తెలీక నిశ్చేష్టులైపోతున్నారు. ఇలా వయసు పెరిగిన యువతకు పెళ్లిళ్లు కావడం లేదు. ఉద్యోగం చేసి ఉద్ధరిస్తారనుకున్న పిల్లలు తమ కళ్ల ముందు ఖాళీగా తిరుగుతుంటే తల్లిదండ్రులు ఖిన్నులై తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసం కోల్పోతే ఏం జరుగుతుందో అని బెంగతో అల్లాడి పోతున్నారు. బీటెక్ కంప్యూటర్ కోర్సులు దండగే అని సర్వత్రా విమర్శలొస్తున్నాయి. ఈ సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించకుంటే ఊహించని పరిస్థితులు ఎదురవుతాయి.

# సాఫ్ట్‌వేర్ నిరుద్యోగుల్లో

సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల ఖాళీలు – అభ్యర్థుల మధ్య చాలా తేడా కనిపిస్తోంది. సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఎంఎన్‌సీలు, స్టార్టప్‌లున్నా వాటిలో స్టార్టప్‌లే 70 శాతానికి పైగా ఖాళీలను భర్తీచేస్తాయి. దేశంలో 50 లక్షల మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులున్నట్లు నాస్కామ్ 2023లో అంచనా వేసిన నివేదిక చెబుతోంది. ఉద్యోగాలు కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు 2 కోట్ల మంది ఉన్నారు. వీరు కాక ఏటా 25 లక్షల మంది అదనంగా వీరికి తోడవుతున్నారు. కొత్త ఉద్యోగాలు రావడం లేదు సరికదా ఉన్నవి పోతున్నాయి. ఉదాహరణకు రెండు తెలుగురాష్ట్రాల్లో 2.50 లక్షల మంది అన్ని బ్రాంచీలలో కలిపి ఇంజనీరింగ్ చదువుతున్నారు. ఇందులో సీఎస్‌సీ చదివినవారే 2 లక్షల మంది ఉంటారు. 50 వేల మంది ఇతర బ్రాంచ్‌ల వారుంటారు. వీరు కాక ఎంసీఏ, డిగ్రీ బీఎస్‌సీ చదివినవారు రెండు రాష్ట్రాల్లో 2 లక్షల మంది ఉంటారు. బీటెక్ సిఎస్‌సీతో పాటు ఇతర బ్రాంచ్‌లు, ఎంసీఏ, బీఎస్‌సీ చదివినవారు కూడా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకోసం పోటీపడుతున్నారు. అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లోనే ఏటా 4.50 లక్షల మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం పోటీ పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సాఫ్ట్‌వేర్ రంగం వేళ్లూనుకోలేదు కాబట్టి అక్కడి అభ్యర్థులు హైదరాబాద్ మీదే ఆధారపడుతున్నారు. ఇటీవల విజయవాడకు చెందిన ఒక స్టార్టప్ కంపెనీ స్థానిక సాఫ్ట్‌వేర్ కోచింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తే, వాటిల్లో 100 మందికి పైగా పాల్గొంటే, ఒక్కరినే సెలెక్ట్ చేసుకున్నారు.




**ఫ్రెషర్స్ సమస్య**

ఈ సమస్యను దాదాపు అందరు అభ్యర్థులు ఎదుర్కొంటున్నారు. సాఫ్ట్‌వేర్ చదివిన అభ్యర్థులను కుంగదీసే సమస్య ఫ్రెషర్స్ గడువు ముగిసిపోవడం. కళాశాల నుంచి బయటకు వచ్చిన అభ్యర్థులను రెండేళ్లపాటు ఫ్రెషర్స్‌గా సాఫ్ట్‌వేర్ కంపెనీలు పరిగణిస్తాయి. రెండేళ్లు దాటిపోతే వారు ఫ్రెషర్స్‌గా దరఖాస్తుచేసేందుకు అనర్హులవుతారు. అంటే వారి ఉద్యోగ అవకాశాలు కోల్పోయినట్లే. హైదరాబాదుకు వెళ్లి ఏదోక కోర్సు నేర్చుకుని కనిపించిన ఇంటర్వ్యూలకు హాజరై రెండేళ్లు గడచిపోగా చేసేది లేక ఇళ్లకు



# పెరుగుతున్న నిరాశ

> గత అయిదేళ్లుగా కళాశాలలు కోర్ బ్రాంచీల సీట్లు పూర్తిగా తగ్గించి సిఎస్‌సీ దాని అనుబంధ బ్రాంచీలకు అనుమతులు తెచ్చుకుని నిర్వహిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో 300 వరకు ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా అన్నిటిలో ఇదే పరిస్థితి. సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా ఆర్ట్స్, కామర్స్ తప్పించి మిగతా ఏ డిగ్రీ చదివినవారైనా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు అర్హులే అంటున్నాయి. దాంతో బిఎస్‌సీలో కూడా కంప్యూటర్ కోర్సులు వచ్చాయి. ఇంజనీరింగ్ సీఎస్‌సీతో పాటు మిగతా బ్రాంచీలు, బిఎస్‌సీ వారు, ఎంసీఏ వారు అందరూ కలిపి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకే ఎగబడుతున్నారు.

వచ్చేసినవారు లక్షల్లో ఉన్నారు. చాలా మంది అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు ఈ అంశం గురించి అసలు తెలియదు. తెలుసుకునేసరికి రెండేళ్లు లేదా మూడేళ్లు గడచిపోతాయి.

**బాధ్యతలేని కళాశాలలు**

రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలు సాఫ్ట్‌వేర్ కోర్సుల కళాశాలలుగా మారిపోయాయి. ఈ కళాశాలల్లో 80 శాతం సీట్లు సీఎస్‌సీ, దాని అనుబంధ బ్రాంచిలైన ఐటీ, ఎఐ, ఎంఎల్, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి బ్రాంచీలే ఉన్నాయి. కోర్ బ్రాంచిలైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఈసీఈ వంటి బ్రాంచీల సీట్లు అన్ని కలిపి 20 శాతం మాత్రమే ఉన్నాయి. కళాశాలలు లక్షల్లో ఉద్యోగాలు వస్తున్నాయని మీడియాలో ప్రచారం చేసుకుని తల్లిదండ్రులను ఆకట్టుకుంటున్నాయి. దాంతో పదేళ్ల నుంచి ఇంజనీరింగ్‌లో సీఎస్‌సీకే డిమాండ్ పెరిగింది. మిగతా కోర్ బ్రాంచిలకు ఆదరణ బాగా తగ్గిపోయింది. గత అయిదేళ్లుగా కళాశాలలు కోర్ బ్రాంచీల సీట్లు పూర్తిగా తగ్గించి సీఎస్‌సీ దాని అనుబంధ బ్రాంచీలకు అనుమతులు తెచ్చుకుని నిర్వహిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో 300 వరకు ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా అన్నిటిలో ఇదే పరిస్థితి. సాఫ్ట్‌వేర్ కంపెనీలు కూడా ఆర్ట్స్, కామర్స్ తప్పించి మిగతా ఏ డిగ్రీ చదివినవారైనా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు అర్హులే అంటున్నాయి. దాంతో బీఎస్‌సిలో కూడా కంప్యూటర్ కోర్సులు వచ్చాయి. ఇంజనీరింగ్ సీఎస్‌సీతో పాటు మిగతా బ్రాంచీలు, బీఎస్‌సీ వారు, ఎంసీఏ వారు అందరూ కలిపి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకే ఎగబడుతున్నారు.

**అబద్ధాల అప్పాయింట్‌మెంట్లు**

కంపెనీలు నిర్వహించే సాఫ్ట్‌వేర్ ఆన్‌క్యాంపస్ ఇంటర్వ్యూలు కూడా అన్నీ అవాస్తవాలే. కళాశాలలు కొన్ని కంపెనీలను తెచ్చి, వాటితో ఆన్ క్యాంపస్ ఇంటర్వ్యూలు చేయించి, ఎంపికైన విద్యార్థులకు ఆఫర్ లెటర్లు ఇప్పిస్తున్నాయి. కాని ఆఫర్ లెటర్లు అందుకున్న విద్యార్థులను ఆ కంపెనీలు ఉద్యోగాలకు పిలుస్తున్న దాఖలాలు లేవు. అయితే ఆ కళాశాలలు, తమ కళాశాలలో చదివిన వందలాది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించినట్లు ఫోటోలతో సహా ప్రకటిస్తాయి. కాని ఆ విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూనే ఉంటున్నది వాస్తవం.

**కోచింగ్ సెంటర్ల ప్రచారం**

తమ వద్ద కోచింగ్ తీసుకుంటే ఉద్యోగాలు వచ్చేస్తాయని కోచింగ్ సెంటర్లు విస్తృత ప్రచారం చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని కోచింగ్ సెంటర్లలో 100 రోజుల పాటు కోచింగ్ ఇస్తారు. ఈ బ్యాచ్‌లలో కనీసం పదివేల మంది చదువుతారు. కాని ఒక్కో సెంటరు నుంచి నాలుగైదు కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తే ఎంపికయ్యేది అయిదారుగురు మాత్రమే. ఒక ఇనిస్టిట్యూట్‌లో ఒక కంపెనీ చేసిన ఎంపిక




పరీక్షకు 500 మంది హాజరైతే చివరి రౌండ్‌లో సెలెక్ట్ అయ్యేది ఒకరిద్దరే. ఇవే సంస్థలు జాబ్ గ్యారెంటీ స్కీముల పేరుతో వేలకు వేలు వసూలు చేసినా అక్కడా ఇదే పరిస్థితి.

**ప్రభుత్వం పరిష్కరించాలి**

సాఫ్ట్‌వేర్ అభ్యర్థుల సమస్యను ప్రభుత్వం అర్థం చేసుకుని పరిష్కరించాలి. ప్రభుత్వోద్యోగాలకే ఖాళీల భర్తీలో కాలపరిమితి లేదు. అలాంటిది కంపెనీలు ఫ్రెషర్స్ పేరుతో కాలపరిమితి పెట్టి రెండేళ్ల క్రితం చదువు పూర్తి చేసిన వారిని ఉద్యోగాలకు అనర్హులుగా మార్చేస్తున్నాయి. ఈ అంశాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని కంపెనీలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలి. నాలుగేళ్ల పాటు బీటెక్ సీఎస్‌సీ చదివి, 42 సబ్జెక్టులు పూర్తిచేసినా రాని ఉద్యోగం మూడు నెలల్లో రావడం అంటే లోపం ఎక్కడుందో గ్రహించాలి. విద్యార్థుల్లో సామర్థ్యం ఉంది కాబట్టే 42 సబ్జెక్టులు పూర్తిచేయగలరు. అందువల్ల విద్యార్థుల ఉపాధికి కళాశాలలే బాధ్యత వహించాలి. కళాశాలలే కోచింగ్ సెంటర్లు ఇచ్చే శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు నిర్వహించాలి. ప్రభుత్వం సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటిలో ఏర్పడే ఖాళీలపై వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలి. విచ్చలవిడిగా జరుగుతున్న సాఫ్ట్‌వేర్ కోర్సుల ప్రవేశాలకు అడ్డుకట్టవేయాలి. లేనిపక్షంలో ఇంటికి ఒకరిద్దరు నిరుద్యోగులున్న కుటుంబాలు కుంగుబాటుకు గురై సమాజం అశాంతికి లోనవుతుంది.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్




57

# భక్తి ఉద్యమంలో చైతన్యసుధలు కురిసిన వేళ...

ప్రతి వ్యక్తికి ఒక విశిష్టమైన వ్యక్తిత్వం ఉంటుంది. ప్రతి 'జాతి'కీ విశిష్ట స్వభావ గుణసంపత్తి ప్రాతిపదికగా ఉంటుంది. ఒక 'జాతి' ధైర్య సాహసాలకు పౌరుష పరాక్రమాలకూ ఆలయం కావచ్చు. మరో 'జాతి' వర్తక వాణిజ్య రీతులలో ప్రత్యేకతను సంతరించుకోవచ్చు. అనాదిగా 'భారత జాతి' ఆధ్యాత్మిక రంగంలో అమేయ ప్రతిభా పాటవంతో ప్రభాసిస్తోంది. విశ్వవ్యాపిత పరబ్రహ్మతత్వం గురించి తెలుసుకొనడానికి, ఆధ్యాత్మిక సాధన ద్వారా 'బ్రహ్మ'నుభూతి పొందడానికి ఈ భూమిపై తరతరాలుగా కృషి కొనసాగుతోంది. ఇదే ఇక్కడ 'జాతీయ చిత్' చేతన, జాతీయ స్పృహ.

ఈ గడ్డపై రూపుదిద్దుకున్న ప్రకృతి భౌతిక నైతిక మేధాసంపత్తి, చరిత్ర గతుల సామూహిక ఫల స్వరూపమే ఈ 'జాతీయ స్పృహ'. భారతదేశం 'రుషుల భూమి'గా ప్రసిద్ధికెక్కింది. ఇక్కడ సర్వసమగ్ర 'వేదాంత తత్వం' వికసించింది. ఈ తత్వాన్ని నిత్య జీవితంలో ఆచరించడానికి తగిన వ్యవస్థ కూడ ఇక్కడ రూపొందింది. ఇదే ఈ జాతి ప్రత్యేకత.

సకల జగత్తుల అస్తిత్వానికి ఆధారం ఒక 'సమున్నత సర్వవ్యాపిత శక్తి' అన్న సత్యం వేద రుషులు గ్రహించారు. ఈ శక్తినే వారు 'విశ్వాత్మ'గా, 'దేవుడు'గా 'బ్రహ్మ'గా అభివర్ణించారు. ఈ 'బ్రహ్మ'ను పొందడానికి అనేక పద్ధతులు రూపొం దాయి. స్వాధ్యయనం, యజ్ఞం, దానం, తపస్సు, జ్ఞానం, కర్మ (కార్యాచరణ) మొదలనవి ఈ పద్ధతులు. ప్రతి పద్ధతికి ఒక ప్రత్యేకత ఉంది. ఆధ్యాత్మిక లక్ష్యసిద్ధికి కర్మ, జ్ఞాన సముపార్జన, భక్తి ప్రధాన మార్గాలు.

'కర్మ' శారీరిక కార్యకలాపాలకు సంబంధించింది. 'జ్ఞాన' మార్గం బుద్ధి జనితమైంది. 'భక్తి' హృదయ స్పందనతో ముడిపడి ఉంది. 'ఇష్టదైవం' పట్ల హృదయంలో 'ప్రేమ' తరంగాలు ఉప్పొంగిన వేళ భక్తుని అస్తిత్వం భగవంతునిలో విలీనమౌతుంది. ఇలాంటి ఆరాధనా పద్ధతిని 'భక్తి' అంటారు. 'భక్తి' ఆత్మానుభూతికి సంబంధించిన విషయం.

భక్తి భావ బీజాలు వేదాలలో వేళ్లు నాటు కున్నాయి. ప్రకృతిని, పరమాత్మను దర్శించిన వేద రుషుల హృదయాలలో భక్తి భావ స్రవంతులు పరవళ్లు తొక్కాయి. నేటి ద్రష్టలు 'ఉషస్సు'ను, ఇంద్రుణ్ణి, బ్రహ్మను ప్రస్తుతించారు. శ్వేతాశ్వతాం ఉపనిషత్‌లో గురుభక్తి, దైవభక్తిని గురించి ప్రస్తావించారు.

**యస్య దేవే పరాభక్తి**
**యధా దేవే తధా గురో**
**తస్యతే కథితా హ్యర్థా!**
**ప్రకాశంతే మహాత్మనా॥**

(దేవుడిపట్ల ప్రదర్శించే పరమ భక్తి గురువు పట్ల కూడా ప్రదర్శించాలి. అందువల్లనే మహాత్ములు ఈ విషయానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చారు.)

విశ్వవ్యాపితమైన బ్రహ్మ కంటికి కనిపించదు. ఆయనను వేదాలు 'నిర్వికారుని'గా 'నిర్గుణుని'గా అభివర్ణించాయి. ఆయన అవినాశుడు (నశించనివాడు), అవిరాళుడు (నిరంతరం, ప్రకాశించేవాడు). సర్వ వ్యాపికుడు. అయినా సర్వానికీ అతీతుడు. సర్వమూ ఆయనలో భాగమే. భౌతిక చక్షువులతో నిరాకార భగవత స్వరూపాన్ని దర్శించలేకపోవచ్చు. కానీ ఆ సముజ్వల మూర్తిని మనస్సులో భావించవచ్చు. ఈ సముజ్వల కాంతిని సందర్శించగలిగినవారు (అనుభూతి ద్వారా) ఆ కాంతి స్వరూపంలో సమ్మిళితమౌతారు. కబీరుదాస్ ఈ సత్యాన్ని చక్కగా వివరించారు.

**లాలీ మేరీ లాల్‌కీ**
**జిత్ దేఖో తిత్‌లాలీ**
**లాలీ దేఖన్ మైగయా**
**మైభి హోగయా లాల్**

(ఎటు చూసినా నాకు భగవంతుని కాంతి కనిపిస్తోంది. ఈ కాంతి జ్వాలను, ఎర్రదనం దర్శించడానికై నేను బయలుదేరాను. నేను కూడా జ్వాలగా మారాను.)

యోగ సాధన ద్వారా యోగి నిర్గుణ నిరాకార బ్రహ్మను చూడగలుగుతాడు. తన ఆత్మానుభూతిని వ్యక్తీకరించగలుగుతాడు. భక్తిభావోద్వేగంలో భక్తుడు భగవంతుని స్తుతిస్తాడు.

**– డాక్టర్ శరణ్ విహారీ గోస్వామి,**
**జాగృతి, 30.5.1987**

ఆధ్యాత్మికం

మన రుషులు

# చూపుతోనే వైరులను శాసించే చ్యవనుడు



చ్యవనుడు భృగుమహర్షి, పులోమ దంపతుల కుమారుడు. ఆంధ్రమహాభారతం ఆది, అరణ్య, శాంతి ,అనుశాసనిక పర్వాలలో ఈ రుషి వృత్తాంతం ఉంది. గర్భవతి అయిన తల్లిని పులోముడు అనే రాక్షసుడు వరాహ రూపంలో అపహరించుకుపోతుండగా, గర్భంలోని శిశువు జారిపడ్డాడు.అలా బయటపడిన వాడు కనుక 'చ్యవనుడు' అని పేరు వచ్చింది. వేయి సూర్యులతో సమానమైన,అపరిమిత తేజస్సు గల ఆ బాలుడిని చూసిన పులోముడు దగ్ధమై బూడిదగా మారాడు. తాను మనసు పడిన/ తనకు ఎన్నికైన పులోమ భృగమహర్షిని పెళ్లాడడాన్ని సహించలేని పులోముడు మారు వేషంలో ఈ అఘాయిత్యానికి పాల్పడి ప్రాణం మీదికి తెచ్చుకున్నాడు. కాలక్రమంలో చ్యవనుడు తపస్సు ప్రారంభించాడు. ఒకనాడు వన విహారానికి వచ్చిన శర్యాతి కూతురు సుకన్య అక్కడి పుట్టలో నుంచి ప్రసరిస్తున్న కాంతిని చూసి దానిని తవ్వించింది. ఆ క్రమంలో అందులో తపస్సులో ఉన్న చ్యవనుడు అంధుడయ్యాడు. ఆగ్రహించిన ఆయన శర్యాతి సైన్యం మూత్రప్రవాహాన్ని నిరోధించాడు. తప్పు తెలుసుకున్న రాజు, అప్పటికే వయస్సు మళ్లిన ఆ ముని కోరిక మేరకు కుమార్తె సుకన్యను ఇచ్చి పెళ్లిచేశాడు. ఆమె భర్తకు తగినట్లే తపశ్చర్యలు ఆచరించేది. ఒకసారి అశ్వినీ దేవతలు 'మాలో ఒకరిని వరిస్తే నీ భర్తను యవ్వనవంతులను చేస్తాం. మేమిద్దరం, నీ భర్త సరస్సులో మునిగిన

# మను ధర్మశాస్త్రానికి వక్రభాష్యాలు తగవు

57




మను ధర్మశాస్త్రంపై ఎన్నో అపప్రథలు ఉన్నాయి. "మనువు సంఘాన్ని అన్ని రకాలుగానూ సర్వనాశనం చేసిన ప్రగతి నిరోధకుడు" అని కొంతమంది బాహాటంగానే విమర్శిస్తున్నారు. సమస్త దురాచారాలాకు, కుల వ్యవస్థకూ మూలకారకుడు మనువేనని నిందించే వాళ్లూ ఉన్నారు. "ఆడదానిని ఆటబొమ్మగా చూచినవాడు మనువు" అని ఏ మాత్రం సంశయం లేకుండా చెప్పే విమర్శకాగ్రేసరులు సయితం ఉన్నారు. మను ధర్మశాస్త్రాన్నీ, దాని పరంగా భారతీయ భావ వికాసాన్నీ ఏదో ఒక విధంగా అణచి ఉంచాలనే కొన్ని స్వార్థ రాజకీయ శక్తులు– ఇలాంటి వితండ వాదాలకూ ఎనలేని ప్రాచుర్యాన్ని కలిగిస్తున్నాయి! అవి దేశీయ హస్తవాసివైనా కావచ్చు, విదేశీయ హస్తవాసివైనా కావచ్చు.

మనువు ఎవరు అని ప్రశ్నిస్తే ఎంతమంది సమాధానం చెప్పగలరు? ఆయన ఏ కాలంవాడు అని అడిగితే గిరిగీచినట్లు సమాధానం చెప్పగల చారిత్రిక విమర్శకులు ఎంతమంది ఉన్నారు? కేవలం విమర్శించడమే పరమావధిగా పెట్టుకొన్నవారికి మనువు ప్రగతి నిరోధకుడు కాదు...మహా సంఘసంస్కర్త అని ఎలా తెలుస్తుంది? మను ధర్మశాస్త్రంలో ఏమి రాసి ఉందో కొంచెం కూడా తెలియని వారికి ఆయన తాత్విక చింతన ఎలా అవగాహనకు వస్తుంది? అందుకే మనువు గురించి అధ్యయనం చేయాలి. మను ధర్మశాస్త్రాన్ని గురించి చర్చలు కొనసాగాలి. ఈ ఉత్తమమైన లక్ష్యాలతోనే కాబోలు "థానే ప్రాచ్య అధ్యయనాల సంస్థ" భారతీయ స్మృతి కారుడయిన మనువు గురించి ఇటీవలే ఒక సమగ్రమైన సదస్సును నిర్వహించింది. ఈ సదస్సులో ఎందరో మేధావులు పాల్గొన్నారు. మనువును అభ్యుదయవాదిగా గుర్తించి కొనియాడారు. మను ధర్మశాస్త్రాన్ని మానవ జీవితానికి సజీవ దర్పణంగా తలబోసి, వేనోళ్ల కీర్తించారు. కనీసం ఇప్పటికైనా మనువు గురించి, మను ధర్మశాస్త్రం గురించి ఉన్న అపోహలు తొలగిపోతే చాలు!

మనువు ఆడదానికి స్వేచ్ఛను ప్రసాదించలేదని ఒక అభిశంసన. పైగా 'న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి" అని తేల్చి చెప్పాడన్న తూష్ణీభావన. ఇక్కడ అర్థం చేసుకోవలసింది ఎంతో ఉంది. 'ఆడదానికి స్వేచ్ఛను ప్రసాదించ లేదు' అంటే ఏ రకమైన స్వేచ్ఛ అనే ప్రశ్న వస్తుంది. శారీరక స్వేచ్ఛనా? లేక మానసిక స్వేచ్ఛనా? భావపరమైన స్త్రీ స్వేచ్ఛను మనువు అడ్డుకొన్నట్లు చెప్పడానికి ఏ విధమైన ఆధారమూ లేదు. ఇకపోతే భారతీయ ధర్మసారానికి అనుగుణ్యంగా శారీరక స్వేచ్ఛ ఉండకూడదనే అన్నాడు. శారీరక స్వేచ్ఛవల్ల – ఈ మాట స్త్రీని మాత్రమే ఉద్దేశించి అన్నట్లు మళ్లీ చెప్పడానికి వీలు లేదు. విచ్చలవిడితనం పెరుగుతుందనీ, దాని కారణంగా సమాజం నిర్వీర్యమైపోయే అవకాశం ఉందని మనందరికీ తెలుసు. అది మనువుకు కూడా తెలుసు కాబట్టి విచ్చల విడితనాన్ని అడ్డుకోవాలని సూచించాడు. ఇందులో ఏమిటి తప్పు? విచ్చలవిడి శృంగార కార్యకలాపాలవల్ల పాశ్చాత్య దేశాలలో "ఎయిడ్స్" మహమ్మారి మొలకెత్తి వేలాది మందిని ఇప్పటికే హతమారుస్తున్న విషయాన్ని ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చుకోవచ్చు.

ఇకపోతే "న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి". ఇది ఏ సందర్భంలో అన్నాడన్నది చర్చనీయాంశం. స్త్రీ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే మనువు ఈ మాట అని ఉంటాడని ఏ మాత్రం ఆలోచించే వారికైనా ఇట్టే తెలిసివస్తుంది. స్త్రీకి బాల్యావస్థలో తండ్రి రక్షణ అవసరం. యవ్వన సమయంలో మగనితోడు ఎంతైనా ఉండాలి. వృద్ధాప్యంలో బిడ్డల తోడ్పాటు తప్పనిసరిగా కావాలి. అంటే జీవితంలోని ఏ దశలోనైనా స్త్రీ ఒంటరిగా ఉండలేదనీ, ఆమెకు చేయూత అవసరమనీ మనువు భావించాడు. స్త్రీ ప్రకృతి పరంగా పురుషుడి కన్నా బలహీనురాలు కాబట్టి ప్రమాదాలకు లోనయ్యే అవకాశం ఆమెకే ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంవల్ల కూడా స్త్రీ ఒంటరిగా బతకలేదని మనువు అనుకొని ఉండవచ్చు. ఇందులో దోషమేమీ లేదే!

స్త్రీ మళ్లీ పెళ్లి చేసుకోవడానికి మనువు అనుమతించలేదని, అయితే సంతానం కావాలని ఆమె కోరుకొన్నప్పుడు మగని తరపు వారి నుంచే ఆమె ఆ కోరికను తీర్చుకోవచ్చని మనువు చెప్పినట్లు కొందరు వాదిస్తారు. స్మృతులనేవి జ్ఞాపికలు కాని నిబంధనలు కావు. స్మృతికారుని పేరిట ఎవరో సృష్టించే వాటిని లెక్క పెట్టవలసిన అవసరం లేదు. ఈ మాటలు మనువు చెప్పినట్లు సాక్ష్యాధారాలేమీ లేవు.

– డా॥ గుమ్మనూరు రమేష్‌బాబు,
జాగృతి, 19.5.1986

తర్వాత మా ముగ్గురిలో నచ్చిన వాడిన వివాహం చేసుకోవచ్చు' అని ప్రతిపాదించారు. అందుకు విముఖంగా ఉన్న సుకన్యను సమ్మతించాలని చ్యవనుడు ఒప్పించాడు. సరస్సులో స్నానమాడి ఒడ్డుకు చేరిన ముగ్గురూ ఒకే పోలికతో ఉన్నా, సుకన్య భర్తను గుర్తిస్తుంది. చ్యవనుడి అంధత్వాన్ని నివారించడంతో పాటు యవ్వనాన్ని ప్రసాదించిన అశ్వినీదేవతలకు ప్రత్యుపకారంగా సోమాన్ని ప్రసాదిస్తానని మాటిచ్చాడు. అది నచ్చని ఇంద్రుడు ప్రయోగించిన వజ్రాయుధం చ్యవనుడి చూపుతో నిశ్చలమై నిలిచింది. ఇంద్రుని శక్తులు స్తంభించి విగ్రహంలా అయి పోతాడు. దాంతో దేవగురువు బృహస్పతి సలహా ప్రకారం చ్యవనుడిని శరణు వేడతాడు. అశ్వినీ దేవతలకు సోమపానం దక్కింది. గంగా యమునల సంగమ స్థలంలో చేపల వేటకు వెళ్లిన జాలరుల వలకు నదీగర్భంలో తపస్సు చేసుకుంటున్న చ్యవనుడు చిక్కాడు. తెలియక చేసిన తప్పునకు మన్నించాలని జాలర్లు వేడుకున్నారు. విషయం తెలిసిన రాజు నహుషుడు వచ్చి, జాలర్ల తరపున క్షమాపణ కోరాడు. 'ఈ నదీ గర్భవాసంలో పన్నెండేళ్లుగా చేపలతో గడుపుతూ పట్టుబడిన నన్ను వాటితో పాటే విలువ కట్టి జాలర్లకు చెల్లించండి' అని సూచించాడు. అయితే ఆ విలువ ఎంతన్నది రాజుకు అవగాహన లేదు. 'కవిజాతుడు' అనే ఆయన ముందుకు వచ్చి, 'గోవులకు, బ్రాహ్మణులకు భేదం లేదని, కనుక జాలర్లకు గోవును దానం చేయాలని సూచించాడు. ఇక ఆయుర్వేదం లోని బలవర్ధకమైన చ్యవనప్రాసకు గల ప్రాధాన్యాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దీనిని సేవిస్తే వయస్సు మళ్లినవారిలోనూ జవసత్వాలు పెరుగుతాయని విశ్వాసం.

– రామచంద్ర రామానుజ

## వివేకానంద సూక్తిశతి

**The man who is pure and who dares, does great things.**



సాహసమ్ము గల్గి సత్ప్రవర్తన గల్గి
అతిపవిత్రుడైన అనఘుడెపుడు
గొప్ప కార్యములను ఒప్పుగా సాధించు
వినుడి స్వామి సద్వివేక వాణి!!



బండిరాజుల శంకర్
9948050608,ఆలేరు

# భారత పురోగమనానికి

## కరీంనగర్‌లో ఆరురోజులు

స్వయం సమృద్ధి, దేశ ఆత్మ నిర్భరతను అన్ని రంగాల్లో సాకారం చేసే తారకమంత్రం స్వదేశీ. స్వదేశీ భావజాలం, విధానాలు బలపడిన కొద్దీ దేశ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచి, ఆదర్శవంతమవుతుంది. దిగుమతులపై ఆధారపడే దుస్థితిని తగ్గిస్తుంది. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం వల్ల దేశానికి ఆర్థిక ప్రయోజనమే కాకుండా కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం మొత్తం స్వయం సమృద్ధిని సాధిస్తాయి. స్వదేశీ జాగరణ్ మంచ్, కరీంనగర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11 నుంచి 16వ తేదీ వరకు ఆరురోజులు జరిగిన స్వదేశీ మేళా ఇదే స్ఫూర్తితో దిగ్విజయంగా సాగింది. స్థానిక పరిశ్రమలను, పారిశ్రామికవేత్తలను, వ్యాపారులను ప్రోత్సహించే లక్ష్యంతో, చేతితో తయారుచేసిన వస్తువుల నుండి తాజా సాంకేతిక ఆవిష్కరణల వరకు విస్తృతమైన స్వదేశీ ఉత్పత్తులను ప్రదర్శించిన ఈ మేళాకు కరీంనగర్ పట్టణంలోని అంబేడ్కర్ స్టేడియం వేదికైంది. స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో మంచ్ చేస్తున్న కృషికి ప్రశంసలు అందుకుంది. స్వదేశీ నినాదంతో మార్మోగిన మేళా, 'స్వ'జాతీయులైన నేతలకే ఇక్కడ చోటు ఉండాలన్న కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్ గర్జనతో ముగియడం యాదృచ్ఛికం.



సేంద్రియ ఉత్పత్తులు, సహజ సౌందర్య ఉత్పత్తులు, ఆయుర్వేద మందులు, దేశీయ వాహనాలు, వస్త్రాలు, గృహోపకరణాలు, పూజా ద్రవ్యాలు, రోజువారి వినియోగించే వస్తువులు, దేశీయ ఆహార ఉత్పత్తుల వంటి వివిధ రకాలైన స్వదేశీ వస్తువులతో 210కి పైగా స్టాళ్లు ఏర్పాటు చేశారు. స్వావలంబన దిశగా భారత్‌ను ముందుకు తీసుకు వెళ్లడంలో, వికసిత్ భారత్ దృక్పథాన్ని బలోపేతం చేయడంలో స్వదేశీ మేళా వంటి కార్యక్రమాలు దోహదపడతాయని దీనిలో పాల్గొన్న ప్రముఖులు అభిప్రాయపడ్డారు. రెండు లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు భూమిపూజ (ఫిబ్రవరి 8) సందర్భంగా స్వదేశీ మేళా కన్వీనర్ చల్మెడ రాజేశ్వరరావు, స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సీఏ ముక్క హరీశ్‌బాబు ప్రకటించారు. ఉద్యోగాల కల్పన కోసం 120 కంపెనీలు మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాయని ఆనాడే తెలిపారు. 9వ తేదీన ఉదయం కరీంనగర్ లోని పలు ప్రాంతాల మీదుగా సైకిల్ ర్యాలీని, 10వ తేదీన 5 కె రన్‌ను నిర్వహించి మేళాను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

**స్థానిక ఉత్పత్తులకు, కళాకారులకు గుర్తింపు; ప్రారంభసభలో వక్తలు**

స్వదేశీ మేళాతో స్థానిక కళాకారులు, ఉత్పత్తులు, వ్యాపారులను అమితంగా ప్రోత్సహించడం అభినంద నీయమని స్వావలంబి భారత్ అభియాన్ ప్రాంత కో కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, స్వదేశీ జాగరణ్ మంచ్ క్షేత్ర సంఘటక్ జగదీశ్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పూర్వ సంఘచాలక్ బూర్ల దక్షిణామూర్తి అన్నారు. ఫిబ్రవరి 12న జరిగిన మేళా ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. స్వదేశీ అనేది మన స్వయంసమృద్ధితో పాటు దేశ ఆత్మ నిర్భరతను అన్ని రంగాల్లో సాకారం చేసే తారక మంత్రమన్నారు. ముఖ్యంగా స్వదేశీ వస్తువుల తయారీ దిగుమతి చేసుకున్న వస్తువులపై ఆధారపడటాన్ని అధిగమించడంలో సహాయ పడుతుందని, ప్రజలు స్వదేశీ వస్తువులు, ఉత్పత్తులను ఉపయోగించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రధానంగా

# తారకమంత్రం 'స్వదేశీ'

## వైభవంగా జరిగిన మేళా




స్వదేశీ వస్తువుల తయారీదారుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ నుండి వికసిత్ భారత్ వైపు...**

దేశాన్ని, పౌరులను స్వతంత్రంగా, స్వావలంబన కలిగిన వారిగా మార్చడమే లక్ష్యంగా నిరంతర ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ దిశలో స్వదేశీ జాగరణ్ మంచ్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రజ్ఞాభారతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమాలోచన రాష్ట్ర కన్వీనర్, ప్రజ్ఞా ప్రవాహ కేంద్రీయ కార్యసమితి సభ్యులు మామిడి గిరిధర్ అన్నారు. మేళాలో భాగంగా ఫిబ్రవరి 13న డిగ్రీ, పీజీ విద్యార్థులకు స్వదేశీ, గ్లోబలైజేషన్ అంశాలపై నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్యవక్తగా హాజరైనారు. భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చడానికి ప్రారంభించిన మేకిన్ ఇండియా లాంటి కార్యక్రమం స్వావలంబన వైపు భారత్‌ను ముందుకు తీసుకెళ్లడంలో, వికసిత్ భారత్ దృక్పథాన్ని నెరవేర్చడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. దేశ ఉపాధి రంగంలో గణనీయమైన పరివర్తన చోటు చేసుకుంటుందని, మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ పథకాల ద్వారా ఉపాధి రేటు గణనీయంగా పెరిగిందని, మూడు దశాబ్దాలుగా స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ్ మంచ్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.

మార్కెటింగ్ ప్రొఫెషనల్, మీడియా స్ట్రాటజిస్ట్ సురేష్ కొచ్చాటిల్, నేషనల్ లిస్ట్ హబ్ సీఈవో అవునూరి సాయికృష్ణ మాట్లాడుతూ పెట్టుబడి,







ఆవిష్కరణ, వ్యవస్థాపకతకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా దేశీయ తయారీ రంగాన్ని గణనీయంగా పెంచుకోవచ్చన్నారు. ఆ దిశగా నేటి ప్రభుత్వం ముఖ్యమైన కీలక రంగాలపై దృష్టి సారించిందని, తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, ఉపాధిని సృష్టించడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లాంటి విధానాలతో ముందుకు కొనసాగుతూ, దేశంలో ప్రపంచ పోటీ తత్వాన్ని పెంచడం లక్ష్యంగా ప్రయాణాన్ని కొనసాగిస్తుందన్నారు. కరీంనగర్ డెయిరీ చైర్మన్, స్వదేశీ మేళా కన్వీనర్ చల్మెడ రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మేళా స్థానిక పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో, చేతితో తయారుచేసిన అద్భుతమైన వస్తువులు మొదలుకొని, తాజా సాంకేతిక ఆవిష్కరణల వరకు విస్తృతమైన స్వదేశీ ఉత్పత్తులను అందుబాటులోకి తేవడమే మేళా లక్ష్యమని అన్నారు. గోష్టికి అధ్యక్షులు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ సి.ఎ. నిరంజనాచారి, వీహెచ్‌పీ ప్రాంత టోలి సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి మాట్లాడారు. మధ్యాహ్నం జరిగిన మెడికల్, ఫార్మసి, నర్సింగ్ విద్యార్థుల సెమినార్ కార్యక్రమంలో మామిడి గిరిధర్ మాట్లాడుతూ భారతదేశ వైద్యవృత్తి గొప్పదనాన్ని వివరించారు. సాయంత్రం ప్రముఖ వైద్యులచే సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ మానస ఆధ్వర్యంలో చేపట్టారు.



**ప్రకృతి వ్యవసాయమే మేలు**

అదే రోజు (ఫిబ్రవరి 14) మధ్యాహ్నం పాడిపంట, రైతు ఆర్థిక స్వావలంబన సెమినార్ కార్యక్రమానికి ఎన్నారై సామ ఎల్లారెడ్డి ముఖ్యవక్తగా హాజరయ్యారు. వ్యవసాయం అనేక విషయాల సమ్మిళితమని, ప్రధానంగా వ్యవసాయాభివృద్ధి, గ్రామీణాభివృద్ధితో దగ్గరి సంబంధం కలిగి ఉందని ఆయన అన్నారు. గ్రామీణ జనాభాలో ఎక్కువమంది ఏదో రూపంలో వ్యవసాయంలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. అత్యధిక వ్యవసాయ ఉత్పత్తి గ్రామీణ ప్రాంతాల్లోనే జరుగుతుందన్నారు. రసాయన వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసాయమే శ్రేయస్కరమన్నారు. ప్రకృతి వ్యవసాయం నేల పునరుత్పత్తి, నీరు, గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని, పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని ఉత్పత్తి చేస్తుందన్నారు. సమగ్ర వ్యవసాయంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, పంటలతో అనుసంధానానికి ఎన్నో రంగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా రైతులు తమ ప్రాంతంలో ఉన్న వనరులను అనుసరించి వ్యవసాయంపై శ్రద్ధ చూపితే మన సాంప్రదాయ వృత్తిగా ఉన్న వ్యవసాయంలో ఉంటూనే కుటుంబానికి అదనపు ఆదాయం, ఉపాధి కలిగించుకోవచ్చన్నారు. సమగ్ర వ్యవసాయ విధానంతోనే రైతు ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి ప్రగతి సాధ్యమని అన్నారు. స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా సహప్రముఖ్ బల్ల స్వప్న, రాష్ట్ర సేవికా సమితి జిల్లా కార్యవాహిక బూర్ల విజయలక్ష్మి, నగర కార్యవాహిక కళ్లెం కవిత, సహ కార్యవాహిక కామారపు మంజుల, పాక సంధ్యా రేఖ, రమ, స్వరూపరాణి, ప్రముఖ న్యూట్రిషనిస్ట్ కాచం దీప్తి తదితరులు పాల్గొన్నారు.

**ప్రపంచంతో భారత్ పోటీ పడుతోంది!**

**సామాజిక సమరత వేదిక తెలంగాణ**
**సంయోజక్ అప్పాల ప్రసాద్**

భారతదేశంపై ఎన్నో దేశాలు దాడులు చేసి, మన సంస్కృతిని నాశనం చేసినా నిలదొక్కుకుని, నేడు ప్రపంచ దేశాలతో అన్నింటా పోటీ పడుతున్నదని, స్వదేశీ పరిజ్ఞానం, ఆలోచనలతో ముందుకెళ్తూ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తున్నదని సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత సంయోజక్ అప్పాల ప్రసాద్ అన్నారు. మేళాలో భాగంగా ఫిబ్రవరి 15న అంబేద్కర్ స్టేడియంలో ఇంటర్ విద్యార్థులతో



# ఆర్థికవ్యవస్థకు మూలస్తంభా

**స్వశక్తి మహిళల కార్యక్రమంలో వక్తలు**

ప్రపంచ ఆర్థికవ్యవస్థకు మహిళలు మూల స్తంభాల వంటివారని, నేడు వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, గృహిణిగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే పలు వ్యాపారాలు, వృత్తులు, ఉద్యోగాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతూ విజయాల బాటలో పయనిస్తున్నారని మహిళా సాధికారత, వ్యాపార వ్యవస్థాపకత కమిటీ చైర్‌పర్సన్ బెల్లం మాధవి అన్నారు. మేళాలో భాగంగా ఫిబ్రవరి 14న మహిళా ఆర్థిక స్వావలంబన, అభివృద్ధి అంశంపై స్వశక్తి మహిళలకు నిర్వహించిన గోష్ఠిలో మాధవి ముఖ్య వక్తగా పాల్గొన్నారు. మహిళలు చిన్న తరహా, కుటీర పరిశ్రమల వంటివి స్థాపించి స్వయం ఉపాధి పొందడమే కాకుండా ఇతరులకు ఉపాధి కల్పిస్తున్నారని మాధవి అన్నారు. సాధికారత అంటే బాధ్యత తీసుకునే సామర్థ్యమని, జీవితంలో తమ ఎంపికలను తామే నిర్ణయించుకునే హక్కు మహిళలకు ఉందన్నారు. అలాగే లింగ సమానత్వం, లైంగిక వేధింపులు, గృహహింస, చట్టపరమైన హక్కుల వంటి అంశాలపై అవగాహన పెంచడానికి, సాంప్రదాయ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడానికి, అదే సమయంలో కొత్త నైపుణ్యాలను ప్రోత్సహించడానికి వివిధ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలలో మహిళలు తప్పకుండా పాల్గొనాలన్నారు. ఇవన్నీ కూడా మహిళలకు

నిర్వహించిన సెమినార్‌కు అప్పాల ప్రసాద్ ముఖ్యవక్తగా హాజరయ్యారు. జపాన్‌పై అణు దాడి జరిగినప్పుడు ఆ దేశం పూర్తిగా నాశనం అయిపోయిందని అందరూ అనుకున్నా, కొద్ది సంవత్సరాలలోనే అమెరికాతో పోటీ పడే స్థితికి వచ్చిందన్నారు. 250 ఏళ్లు భారతదేశ సంస్కృతిని, సంపదను దోచుకున్నారని, అయినా అన్నింటినీ తట్టుకొని నిలబడిందని, ఇదే భారతదేశ గొప్పతనమన్నారు.



ప్రజల ఆలోచన విధానాల్లో మార్పు రావాలని, మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించుకుంటూ, కాపాడుకోవాలని, భారతదేశంలో పుట్టినందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. స్వదేశీ అంటే విదేశాలకు వ్యతిరేకం కాదన్నారు. మన దేశంలో తయారైన వస్తువులను మనమే కొనాలని, మన డబ్బు మన దేశంలోనే ఉండేలా చూసుకోవాలన్నారు. 1947లో స్వాతంత్ర్య వచ్చిన తరువాత పేద దేశంగా ఉన్న భారతదేశం అమెరికా పంపించే గోధుమలు తినే పరిస్థితుల్లో ఉండేదని, 75 సంవత్సరాల తర్వాత నేడు ఆర్థిక అభివృద్ధి సాధించి 102 దేశాలకు అన్నం పెడుతున్నదన్నారు. 1947లో ప్రపంచంలో 168 ఆర్థిక ర్యాంకింగ్‌తో ఉన్న దేశం నేడు 5 వ స్థానంతో దూసుకుపోతున్నదన్నారు. దేశం ఇంకా ఆర్థికంగా బలోపేతం కావాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలన్నారు. దేశ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాలలో స్వావలంబన సాధించేందుకు స్వదేశీ జాగరణ్ మంచ్ స్వచ్ఛందంగా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయ మన్నారు. మన సంస్కృతి, వారసత్వాన్ని రాబోయే తరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. ఇవాళ ప్రపంచీకరణ ప్రభావంతో బహుళ జాతి సంస్థల తుపానులో చిక్కుకొని కులవృత్తులు, వివిధ వృత్తులు, మన పటిష్ట ఆర్థిక కేంద్రాలకు మూల స్తంభాలైన వారపు సంతలు వంటివెన్నో విలవిల్లాడుతూ కొట్టుకుపోతున్న పరిస్థితుల్లో గత మూడు దశాబ్దాలుగా దేశ ఆర్థిక ప్రయోజనాలను రక్షించడానికి, మన ఆర్థిక వ్యవస్థపై విదేశీ శక్తుల ప్రభావాలకు వ్యతిరేకంగా స్వదేశీ జాగరణ్ మంచ్ పోరాడుతుందన్నారు. ఆ దిశలోనే స్వదేశీ భావజాల వ్యాప్తికి సదస్సులు, సమావేశాలు, కార్యక్రమాలతో పాటు స్వదేశీ మేళాలు నిర్వహిస్తూ మళ్లీ మనదైన సాంస్కృతిక సామాజిక ఆర్థిక రంగాల పునర్ వైభవం కోసం కృషి చేస్తున్నదన్నారు. స్వదేశీ మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రతి ఒక్కరు సందర్శించాలని, ఇక్కడి వస్తువులను కొనుగోలు చేసి వారికి ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన కోరారు. సభాధ్యక్షులు, మేళా కో కన్వీనర్ కళ్లెం వాసుదేవరెడ్డి మాట్లాడుతూ, భారతదేశం పరం వైభవస్థితికి చేరుకోవడానికి ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, జీవితంలో రాణించే రంగాన్ని ఎన్నుకొని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. అవసరానికి మించి సోషల్ మీడియాను వినియోగించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ్ మంచ్ కన్వీనర్ ముక్క హరీశ్‌బాబు, ముత్యాల జగన్‌రెడ్డి, వసంత్ వ్యాలీ స్కూల్ కరస్పాండెంట్ ఇనుకొండ బుచ్చిరెడ్డి, సప్తగిరి హైస్కూల్ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జన జాతరను తలపించిన స్వదేశీ మేళా...**

ముగింపు రోజున స్వదేశీ మేళా ప్రజలతో కిటకిటలాడింది. సెమినార్లు, సంగీత విభావరి, సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. ఉద్యోగ మహోత్సవ్ జాబ్ మేళాతో, దాదాపు 210 స్వదేశీ

# లు మహిళలు



సాధికారత కల్పించే అంశాలేనన్నారు. ముఖ్యంగా మహిళలు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని, జీవనోపాధిని మెరుగుపరచుకోవాలన్నారు.

**అహల్యాబాయి పేరిట స్త్రీశక్తి పురస్కారం**

లోకమాత, ధీరవనిత అహల్యబాయి హోల్కర్ గురించి కేశవ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్, స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ ప్రాంత మహిళా ప్రముఖ్ డా. కళ్లెం స్వప్న వివరించారు. భారతదేశ సంస్కృతికి అహల్యాబాయి విశేష కృషి చేశారని, ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఆమె పేరిట స్త్రీశక్తి పురస్కారాన్ని నెలకొల్పాలని కోరారు. అహల్యాబాయి సేవకు, దానధర్మాలకు మారుపేరుగా నిలిచారని, మహ్మదీయుల దాడుల్లో శిథిలమైన అనేక దేవాలయాలను పునర్నిర్మించారన్నారు. హిందూ ధర్మ పునరుత్తేజ్జానికి ఆమె విశేష కృషి చేశారన్నారు.



## విజయవంతంగా సైకిల్ ర్యాలీ, 5కె రన్

**స్వ**దేశీ మేళాను విజయవంతం చేయాలని, పర్యావరణ పరిరక్షణ కోసం కరీంనగర్‌లో నిర్వహించిన సైకిల్ ర్యాలీ, 5కె రన్ ఆందోత్సాహాల మధ్య (ఎస్‌ఆర్‌ఆర్ కాలేజ్, కోర్టు సర్కిల్, ఐబి చౌరస్తా, గీత భవన్, ప్రతిమ మల్టీప్లెక్స్, కలెక్టరేట్ నుండి అంబేడ్కర్ స్టేడియం వరకు) జరిగాయి. సుమారు 1400 మంది పాల్గొన్నారు. ముఖ్యవక్తగా పీటీసీ ప్రిన్సిపల్, పోలీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ సుంకరి పాల్గొన్నారు. స్వదేశీ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి కంపెనీలు కూడా ఇక్కడ స్టాళ్లు ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆయన అన్నారు.

వస్తు ప్రదర్శన స్టాల్స్‌తో వైభవంగా ప్రారంభమైన మేళా, ప్రతిరోజు ప్రముఖులతో వివిధ అంశాలతో సెమినార్‌లు, సాయంత్రం సంగీత సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించింది. ముగింపులో భాగంగా ఫిబ్రవరి 16న జరిగిన సెమినార్‌కు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, ప్రముఖ రచయిత భాస్కరయోగి ముఖ్య వక్తలుగా హాజరైనారు. 1991లో నాగపూర్ కేంద్రంగా ప్రారంభమై స్వదేశీ జాగరణ్ మంచ్ దేశ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాల వికాసం కోసం స్వదేశీ పరిజ్ఞానంతో, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ అని వారు కొనియాడారు. మన సాంస్కృతిక, సామాజిక, ఆర్థికరంగాల పునర్ వైభవం కోసం జరుగుతున్న ఈ కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

**రాజీవ్ గాంధీ హిందువే కాదు**

రాజీవ్ గాంధీ అసలు హిందువే కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వదేశీ మేళా ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వదేశీ జాగరణ్ మంచ్ చేస్తున్న కృషిని అభినందించారు. ఇవాళ కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలు టీవీల్లో చూశాననీ, తండ్రి కులమే కొడుకుకు వర్తిస్తుందనీ, రాజీవ్ గాంధీ హిందువు అయినందున ఆయన కుమారుడు రాహుల్ గాంధీ కూడా హిందువేనని వారు చెప్పడం విడ్డూరమని వ్యాఖ్యానించారు.

అసలు రాజీవ్ గాంధీ హిందువు ఎట్లా అవుతాడని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్శీ మతస్థుడు. పర్షియాలోని ముస్లిం సంతతికి చెందిన వారి పూర్వికులు ఇక్కడికి వచ్చి పార్శీలుగా మారారని సంజయ్ గుర్తు చేశారు. ఆ ఫిరోజ్ జహంగీర్ ఖాన్ మతమే రాజీవ్ గాంధీకి వర్తిస్తుందని, కాబట్టి రాజీవ్ హిందువు కానేకాదని సంజయ్ అన్నారు. టెన్ జన్‌పథ్‌లోని రాహుల్ గాంధీ కుటుంబానికి కులం, మతం, జాతి, దేశం లేవని విమర్శించారు. కానీ మోదీ పక్కా ఇండియన్ అనీ,  మోదీకి విదేశీయులే సాష్టాంగ నమస్కారం చేస్తున్నారని గుర్తు చేశారు. విదేశాల్లో ప్రతి భారతీయుడు గర్వంగా ఇండియన్ అని తలెత్తుకుని తిరిగేలా చేస్తున్నారని అన్నారు.

బీసీ కులగణన పేరుతో హిందువులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని, ఒక వర్గానికి, మతానికి కొమ్ము కాసేందుకు కాంగ్రెస్ నేతలు బీసీల జనాభా తగ్గించే కుట్ర చేస్తున్నరని సంజయ్ దుయ్యబట్టారు. 10 శాతమున్న ముస్లింలను బీసీల్లో కలిపారని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పినా అందులో 10 శాతం ముస్లింలకే చెందుతాయని చెప్పారు. ఈ లెక్కన బీసీలకు 32 శాతం రిజర్వేషన్లు మాత్రమే వర్తిస్తాయి. మరి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఎట్లా ఇస్తారో సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. ముస్లింలను బీసీ జాబితాలో కలిపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. హిందూధర్మ సమాజం కోసం నిరంతరం పనిచేస్తామని, తమపై మతతత్వ వాదులుగా ముద్రవేసినా భయపడే ప్రసక్తే లేదని ప్రకటించారు.

బీసీ జాబితాలో నుండి ముస్లింల జనాభాను తీసేసి కేంద్రానికి పంపిస్తే తప్పనిసరిగా ఆ జాబితా ఆమోదం పొందేలా చేస్తామని హామీ ఇచ్చారు. సంజయ్ దాదాపు రెండు గంటలకుపైగా అక్కడే గడిపారు. ప్రతి స్టాల్‌ను సందర్శిస్తూ స్వదేశీ ఉత్పత్తులను తిలకించారు.

**– బాంతల కల్యాణ్‌చంద్ర**





## స్వదేశీ మేళాలో ఉద్యోగ మహోత్సవ్...

**స్వ**దేశీ మేళాలో భాగంగా ఏర్పాటుచేసిన ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం ఫిబ్రవరి 11న ప్రారంభమైంది. దీని కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీశ్‌బాబు ప్రారంభించారు. 110 కంపెనీలు, వివిధ సంస్థలు ఉద్యోగ స్టాల్స్ ఏర్పాటు చేశాయి. దాదాపు 6000 మంది నిరుద్యోగ యువతీ యువకులు పేర్లు రిజిస్టర్ చేసుకున్నారు.1000 మందికి ఉద్యోగ కల్పన ఉద్యోగ మహోత్సవ్ లక్ష్యమని  స్వదేశీ మేళా కో కన్వీనర్ కళ్లెం వాసుదేవరెడ్డి , హరీశ్‌బాబు మీడియాతో చెప్పారు మేళాలో భాగంగా ఫిబ్రవరి 12న పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్‌షాప్ ఏర్పాటు చేసిన సంగతి తెలిపారు. వర్క్‌షాప్‌లో కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సూపరింటెండెంట్ సుంకర శ్రీనివాస్, ఐవివై స్కూల్ చైర్మన్ పసువుల మహేశ్ ప్రసంగించారు.



# అయోధ్యలో డ్రోన్ కూల్చివేత!

ఒక డ్రోన్ అయోధ్యలో రామ మందిరంపై ఉన్నట్టుండి ప్రత్యక్షం కావడం భక్తుల్లో భయాం దోళనలు రేకెత్తించింది. అయితే అక్కడి భద్రతా సిబ్బంది వెంటనే రంగంలోకి ఆ డ్రోన్‌ను కూల్చి వేయడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. మందిరంపై డ్రోన్ ఎగురడం వెనుక గురుగ్రామ్‌కు చెందిన ఓ యూట్యూబర్ పాత్రను దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.

అయోధ్యలోని శ్రీరామజన్మభూమి మందిర సముదాయంలో ఇటీవల భద్రతకు సంబంధించిన ఉల్లంఘన చోటు చేసుకుంది. ఫిబ్రవరి 17 సాయంత్రం ఓ డ్రోన్ రామ మందిర ప్రాంగణంపై ఎగురుతూ కనిపించడంతో తీవ్రమైన ఆందోళన నెలకొంది. దానిపై అధికారులు వెంటనే స్పందించారు. మహాకుంభమేళాను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో భక్తులు రామ మందిరానికి తరలి వస్తున్నారు. అలా వచ్చిన భక్తులు బాల రాముని దర్శనం కోసం వేచి చూస్తుండగా మూడవ నంబరు గేటు వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. డ్రోన్ అకస్మాత్తుగా కనిపించడంతో భద్రతా సిబ్బందిలో, మందిరం నుంచి వెలుపలకు వస్తున్న భక్తుల్లో భయాందోళన నెలకొంది.

ప్రాంత అధికారి అశుతోష్ తివారీ చెప్పినదాన్ని బట్టి సాయంత్రం దాదాపు 7 గంటలకు డ్రోన్ కనిపించింది. మందిరం భద్రత చర్యల్లో భాగంగా నెలకొల్పిన యాంటీ డ్రోన్ సిస్టమ్ వెంటనే స్పందించింది. ఆ సిస్టమ్ డ్రోన్ నుంచి ఎలాంటి ముప్పు ముంచుకురాకమునుపే దానిని నేలకూల్చింది.

ఇదే విషయమై అశుతోష్ తివారీ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అందులో ఆయన "మమ్మల్ని వైర్‌లెస్ సిస్టమ్ అప్రమత్తం చేసిన మరుక్షణం మేం చర్యలకు ఉపక్రమించాం. తీవ్రవాద వ్యతిరేక బృందం – ఏటీఎస్‌తో పాటుగా భద్రతా ఏజెన్సీలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. భక్తుల భద్రతకు భరోసా ఇవ్వడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకున్నాం" అని తెలిపారు.

పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్న సమయంలో జరిగిన సంఘటన అదుపులోకి రాని పక్షంలో అది మరింత గందరగోళానికి, భారీ ముప్పుకు దారి తీసి ఉండేది. భద్రతా బలగాలు వెంటనే స్పందించి ముమ్మందు దర్యాప్తు కోసమని నేలరాలిన డ్రోన్‌ను తమ అధీనంలోకి తీసుకున్నాయి. జన్మభూమి పోలీస్ స్టేషన్ అధికారులు సబ్ ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఓ అగంతకుడు ఉద్దేశపూర్వకంగానే మందిరం సమీపంలోని నిషేధిత గగన ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశాడని ఎఫ్ఐఆర్ పేర్కొంది. ఆ ఘటన భక్తుల మధ్య తొక్కిసలాటకు దారితీసి ఉండేదని అది తెలిపింది.

ఇదే విషయమై తివారీ మాట్లాడుతూ యాంటీ డ్రోన్ సిస్టమ్ మందిరం చుట్టుపక్కల 2.5 కిలోమీటర్ల ప్రాంతాన్ని కాపు కాస్తుందని, అలాంటి సిస్టమ్ డ్రోన్‌ను అడ్డగించి, దానిని నేలకూల్చిందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ "మా యాంటీ డ్రోన్ సిస్టమ్ అత్యంత సమర్థమంతంగా పనిచేస్తోంది. అది ఓ పెను సంక్షోభాన్ని నివారించింది" అని చెప్పారు.

పోలీసులు వారి దర్యాప్తులో డ్రోన్ వెనుక గురు గ్రామ్‌కు చెందిన ఓ యూట్యూబర్‌ను అనుమానిస్తు న్నారు. స్థానిక అధికారులు ఘటనకు కారకులైన వారిని కనిపెట్టే పనిలో ఉన్నారు. దర్యాప్తులో ఆగంతకులు రామ మందిరానికి సంబంధించిన కంటెంట్ కోసం లేదా వీడియో తీయడం కోసమని డ్రోన్‌ను ప్రయోగించడానికి ప్రయత్నించినట్టుగా వెల్లడైంది.

అయితే ఇది తేలాల్సి ఉంది. ఇదే విషయమై సంఘటన జరిగినప్పుడు అక్కడున్న భక్తుల్లో కొందరు మాట్లాడుతూ "డ్రోన్ నేలకూలినప్పుడు అక్కడున్న వారందరూ కాసేపు భయపడ్డారు. అదృష్టవశాత్తూ పరిస్థితి వెంటనే చక్కబడింది. దాని వల్ల ఎవరికి ఎలాంటి జరగలేదని తెలుసుకొని మేమంతా ఊపిరి పీల్చుకున్నాం" అని తెలిపారు.

అధికారులు డ్రోన్ ఆపరేటర్‌కు, యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్లకు మధ్య ఏదైనా సంబంధం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు.

– 'ఆర్గనైజర్' నుంచి




"రెండు సంవత్సరాల సహజీవనంలో అతని మనస్తత్వం తనకు సరిపోదనిపించి విడిపోయాం. మేమిద్దరం పెళ్లి చేసుకుంటే విడిపోవడం కష్టం అయ్యేది. ఒక్కరోజులో నిర్ణయానికొచ్చి విడిపోయాము. ఇప్పుడు మేమిద్దరం స్నేహితులం" అన్న నీహారిక సమాధానం నాకెందుకో నచ్చలేదు. ఆమె చెప్పినట్లు సహజీవనంలో థ్రిల్ ఉండవచ్చు. లాభాలు ఉండవచ్చు. సహజీవనం చేస్తూ పిల్లలు కంటే అప్పుడు ఆ బాధ్యత ఎక్కువ స్త్రీకే ఉంటుంది. సహజీవనం గమ్యం చేరుకోకపోతే సమాజం అమ్మాయినే తప్పుపడుతుంది. కాకపోతే ఏడాది పాటు ఇద్దరూ సహజీవనం చేస్తే వారిద్దరికీ పెళ్లయిపోయినట్లేనని పెళ్లి చేసుకుందామని ఈ మధ్యనే ఆమెతో అంటే...తనతో చెబితే పెళ్లి ఇష్టం లేదనీ, సహజీవనమే అంగీకారమనీ చెప్పింది'... చెప్పాడు మధు.

మధు మాటలు నాకాశ్చర్యం కలిగించాయి. సమాజం ఎక్కడికి వెళుతోంది? ఒకప్పుడు విడాకులంటేనే భయపడే స్త్రీలు కొద్ది పరిచయంతోనే సహజీవనానికి సిద్ధపడుతున్నారు....

మరి సహజీవనం నీకిష్టమేనా? అనీ వాడినడిగాను....

"ఆమెకి పెళ్లి ఇష్టం లేదు. నేనామెతో చాలా దూరం వచ్చేసాను. ఇప్పుడీ చిన్న విషయానికి వెనక్కి వెళ్లలేను. తప్పదు... ఇక్కడ చాలా మంది సహజీవనం చేస్తున్నారు. కోర్టులు, కేసులు, అరెస్టులు, స్వేచ్ఛ, బాధ్యతలు... వీటిన్నింటి వల్ల పెళ్లి అంటే చాలా మంది భయపడి పోతున్నారు" అనీ చెప్పాడు మధు.


గన్నవరపు నరసింహమూర్తి

"మరీ ఈ విషయం మీ తల్లితండ్రులకు చెప్పావా?" అనీ అడిగాను.

"నీహారిక కూడా చెప్పలేదు. నేనూ చెప్పను. ఆ అవసరం లేదు. తెలిస్తే వాళ్లు దీన్ని ఓ పెద్ద ఇస్యూ చేస్తారు..."అనీ చెప్పాడు.

"మరి ఇలా ఎన్నాళ్లు? రేప్పొద్దున వాళ్లు నీకు పెళ్లి చేస్తామంటే ఏం చేస్తావు?" అనీ అడిగాను.

"అంత లోతుగా నేనాలోచించలేదురా... మనం సంప్రదాయక సమాజం నుంచి స్వేచ్ఛ ఉన్న సమాజంలోకి వచ్చాం. దీనికి అనుగుణంగా మనం నడుచుకోవాలి.. తప్పదు'' అన్నాడు మధు నిర్వేదంగా...

నాకు వాడి సమాధానం నచ్చింది. తప్పదు. నువ్వు రోములో ఉండాలంటే రోమన్‌లాగ బతకాలి. ఆ మర్నాడు నేను మనదేశం బయలుదేరి రెండు రోజుల తరువాత హైదరాబాద్ చేరుకున్నాను.

* * *

హైదరాబాద్‌లో వారం రోజులుండి పనులన్నీ చక్కబెట్టాను. ముందుగా శ్రీరామ్ తల్లితండ్రులను కలిసాను. వాళ్లు కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉంటున్నారు. శ్రీరామ్ నాన్నగారు శ్రీరామమూర్తి నేను చదువుకున్నప్పట్నుంచీ తెలుసు. ఆయన మా పాఠశాల వార్షికోత్సవానికి వస్తుండేవారు.

వాళ్లని కలిస్తే విషయాలన్నీ చెప్పారు. కోడలు 498ఎ కేసు పెట్టిందనీ, పోలీసులు అరెస్ట్ చేద్దామని వస్తే లాయర్ వాళ్లతో గట్టిగా మాట్లాడిన తరువాత వెళ్లిపోయారనీ చెప్పారు. 498 ఎ కేసుల్లో సరియైన రుజువులు, ఆధారాలు లేకుండా తల్లితండ్రుల్ని అరెస్ట్ చెయ్యొద్దనీ సుప్రీంకోర్టు ఈ మధ్యనే చెప్పడంతో ఈ కేసు తీవ్రత తగ్గింది. పూర్వం అయితే భార్యలు కేసు పెట్టగానే అరెస్ట్ చేసేవారు. దానివల్ల భర్తల తల్లితండ్రులు ఆ కేసు అనగానే భయపడేవారు.

ఇప్పుడలా కాదు. కేసుని రిజిస్టర్ చేసి ఎఫ్.ఐ.ఆర్. కోర్టులో దాఖలు చేస్తున్నారు. వీటిల్లో ఎక్కువ కేసుల్లో సరియైన ఆధారాలు లేకపోవడంతో విడాకులు తీసుకుంటున్నారు. నేను శ్రీరామ్ చెప్పిన లాయర్ దగ్గరికి వెళ్లి ఆయనతోవాడి కేసు గురించి మాట్లాడాను. కేసు కోర్టులో ఉందనీ, కొన్ని రోజుల తరువాత విడాకుల కేసు విడిగా ఫైల్ చేసుకోవచ్చనీ ఆయన చెప్పారు. ఈ కాలంలో ఈ కేసులు



ఎక్కువకావడానికి కారణం చాలా మట్టుకు అమ్మాయిల తల్లితండ్రుల విపరీత పోకడలనీ నాతో చెప్పారు. లాయర్‌కు ఫీజు ఇచ్చేసి ఆ విషయాన్ని శ్రీరామ్‌తో చెప్పాను.

ఆ మర్నాడు మాదాపూర్ వెళ్లి నా స్నేహితుడు సుధీర్‌ను కలిసాను. అతను అక్కడ పోలీసు స్టేషన్లో సీఐగా పనిచేస్తున్నాడు. సమీర ఇచ్చిన రవితేజ వివరాలు తనకు ఇచ్చి అతని గురించి ఎంక్వైరీ చేయమని చెప్పాను. సుధీర్, నేను ఇంటర్‌లో క్లాస్‌మేట్లం. తను డిగ్రీ చదివి పోలీసుశాఖలో ప్రవేశించి మొన్ననే సీఐగా ప్రమోషన్ పొందాడు. ఆ తరువాత నేను ఇంకో స్నేహితుడిని కలసి నాగార్జున సాగర్ వెళ్లి వచ్చాం. .


రెండు రోజుల తరువాత సుధీర్ నాకు ఫోన్ చేసి స్టేషనుకు రమ్మన్నాడు. నేను గంట తరువాత తనను కలిసి "ఏమైనా తెలిసిందా వాడి గురించి?"

అనీ అడిగాను.

“ఆ అమ్మాయి సందేహం నిజమే... వాడొక మోసగాడు. వాడికి ఇదివరకే ఒకసారి పెళ్లయి విడాకుల దాకా వెళ్లింది. ఆ భార్య వాడి మీద గృహహింస కేసు పెడితే అరెస్ట్ అయి బెయిల్ మీద విడుదలయ్యాడు. ఆ కేసు ఇంకా కోర్టులో ఉంది. ఈలోగా వాడు అమెరికా వెళ్లిపోయాడు. మీ మామ వాడి గురించి సరిగ్గా కనుక్కోకుండా తన పిల్లనిద్దామనుకున్నాడు. అదృష్టవశాత్తూ ఆ అమ్మాయి తొందర పడలేదు గానీ లేకపోతే ఆమె జీవితం నాశనం అయ్యేది. ఆ అమ్మాయికీ వివరాలు చెప్పి వాడిని కలవద్దనీ చెప్పు. ఈలోగా మీమావతో చెప్పి వాడి మీద, వాడి కుటుంబం మీద కేసులు పెట్టించు. అతని భార్య ఫోన్ నంబరుతో పాటు వాడి వివరాలన్నీ ఇందులో ఉన్నాయి. వీలైతే ఆవిడతో ఒకసారి మాట్లాడు. నా ఉద్దేశంలో మనకి వాడి వివరాలు తెలిశాయనీ వాడికి తెలిస్తే ఇంక మన దగ్గరకు రాడు. అవసరం అయితే పోలీసు కంప్లైంట్ ఇవ్వమను” అంటూ వాడి వివరాలున్న కాగితాన్ని నాకిచ్చాడు సుధీర్.

తనకి థాంక్స్ చెప్పి సమీరకు ఫోన్ చేసి శ్రీధర్ వివరాలను చెప్పాను. ఆ వివరాలు విని సమీర ఆశ్చర్యపోయింది. ఆ తరువాత సంతోషించింది.

ఆ మర్నాడు నేను మా ఊరు వచ్చేసాను. ఆ కేసులో వాడి వివరాలు కనుక్కొని సమీరకు చెప్పడం వరకే నా పని. ఇక మిగతావన్నీ సమీరే చూసుకుంటుంది.



‘జాగృతి’
నిర్వహించిన స్వర్గీయ
కొండపాక కిషన్‌రావు
స్మారక నవలల పోటీలో
ద్వితీయ బహుమతి
పొందిన రచన

ఇంటి కొచ్చిన తరువాత నేను పనుల్లో పడిపోయాను. వ్యవసాయం పనులు మొదలయ్యాయి. ఈ సంవత్సరం నేను సివిల్స్ పరీక్షలు రాయలేకపోయాను. నాకెందుకో ఉద్యోగం చెయ్య బుద్ధికావటం లేదు... ఏదైనా స్వంతంగా ఎదగాలన్న ఆలోచన నాది.

పదిరోజుల తరువాత నేను పొలంలో ఉన్నప్పుడు మా మావ నా దగ్గరికి వచ్చాడు. అతని వాలకం చూస్తే నాతో గొడవ పెట్టుకోవాలనీ వచ్చినట్లు కనిపించాడు.

“ఏరా! నన్ను ఎదిరించే మొగాడి వయ్యావా నువ్వు? నువ్వు అమెరికా వెళ్లి సమీరను ఎందుకు కలిసావు? రహస్యంగా వెళ్లి దానిని కలిస్తే నాకు తెలియదనుకుంటునావా? నీతో మాట్లాడటం నాకిష్టం లేదని తెలిసి కూడా దాన్నెందుకు కలిసావు? దాన్ని వెర్రిదాన్ని చేసి లేనిపోని మాటలు చెప్పి ఆ సంబంధాన్ని చెడగొట్టావు. అంత మంచి సంబంధం దానికి వచ్చిందనీ నీకు అసూయ. అందుకే మా కుటుంబం మీద పగబట్టావు? నీ మాయ మాటలతో దాన్ని వశపరచుకున్నావు. నా కంఠంలో ప్రాణం ఉండగా నీ ఆటలు సాగనివ్వను. దాన్ని ఎలాగైనా మోహనం చేసి పెళ్లి చేసుకుందామనుకుంటున్నావు కాబోలు. అది జరిగే పని కాదు... నీ కుట్రకుతంత్రాలను ఈ ఊరి వాళ్లందరికీ చెబుతాను. అయినా నిన్నని ఏం లాభం? మీ అమ్మనాన్నల్ని అనాలి. నిన్ను అలా పెంచేరు వాళ్లు?” అంటూ నా మీద ఒక స్థాయిలో విరుచుకు పడ్డాడు.

కొద్దిసేపటిదాకా అతనేం మాట్లాడుతునాడో అర్థం కాలేదు. కొద్దిసేపు మౌనం తరువాత సమీర పెళ్లి ఆగిపోయిందన్న విషయం నాకర్థం అయింది. అంటే తనిచ్చిన వివరాలు చూసి సమీర తన తండ్రితో గట్టిగా ‘ఆ పెళ్లి చేసుకోను’ చెప్పి ఉంటుంది. ఆ విషయం ఆ పెళ్లికొడుకు శ్రీధర్ ద్వారా మావకు తెలిసి ఉంటుంది. అందుకే ఈ వీరంగం అని అర్థమైంది.

కొద్దిసేపు అతనికి ఏం చెప్పాలో అర్థం కాలేదు. అలా అనీ మౌనం వహించి సమాధానం చెప్పకపోతే నేనే అంతా చేసాననీ అనుకునే ప్రమాదం ఉంది.. అందుకే కొద్దిసేపటికి మౌనం వీడాను.

(సశేషం)

*తకథిమి తకథిమి తోలుబొమ్మా!*
*తాథిమి తాథిమి తకథిమి తకథిమి తోలుబొమ్మా, కీలుబొమ్మా!*
*మాయబొమ్మా! ఆటమ్మా, పాటమ్మా, బొమ్మల ఆటమ్మా!*
*తకతై తకతై మాయబొమ్మా! తళాంగు తకథిమి తోలుబొమ్మా!*

అంతా– తోలు బొమ్మల ఆట. ఈ మాటే మారు మోగింది – ఒకప్పుడు. మరి ఇప్పుడూ. ఎక్కడో తెలుసా? సాక్షాత్తు మన దేశ రాజధాని నగరంలో.

అంతకుముందు ఏర్పాటైన చేతి కళల అంతర్జాతీయ పోటీలో వందలమంది కళాకారుల ప్రక్రియల నుంచి కొందరిని ఎంపిక చేశారు. వారిలో ప్రథమంగా నిలిచిన శివమ్మ గురించీ ఈ వారం.

ఆమెది శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం ప్రాంతంలోని నిమ్మలకుంట. మళ్లీ ఆ గ్రామం నుంచి ఏకంగా ఢిల్లీ మహానగరానికి వెళ్లిన ఆమె కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యక్ష పురస్కారం, ఘన సత్కారం అందుకోవడం ఎంతో విశేషం. ఇంకా విశిష్టం – తను రూపొందించిన తోలుబొమ్మలు ఎందరెందరో సుప్రసిద్ధుల ప్రశంసలు పొందడం. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మరీ ముఖ్యంగా ప్రత్యేకంగా తెలుగునాట ఇంతటి విలక్షణత. ఈ అంశాన్నే ప్రస్తావిస్తే... నోరారా నవ్వుతారు దళవాయి శివమ్మ. 'నేను చేసిందేముందీ. అంతా ఆ కళామతల్లి దయ' అంటారు ఒద్దిక నిండిన గొంతుతో. అదీ తన సహజ స్వభావం.



అప్పుడు గుర్తుకొస్తుంది మనకు –

*ఆంగిక వాచికాద్యభినయంబు*
*లొనర్చుచు, హావభావముల్*
*భంగిమముల్ వెలార్చుచున్,*
*పాత్రలు వచ్చెడు నిష్క్రమించెడున్*
*రంగము వెంటనె మరొకరంగము*
*సాగుచుండె, దృశ్యముల్*
*రంగులు మార్చుచున్నవి, తెరల్*
*పడుచున్నవి, లేచుచున్నవిన్!*



**క**విత్వం, సంగీతం, చిత్రణం, శిల్ప విన్యాసం.

దేనికి అదే శాస్త్రం, కళ. అన్నీ లలితమైనవే, అనుబంధ ప్రక్రియలు కలిగి ఉన్నవే. అన్నీ కలగలిసిన వేదిక ఒకటుంది. అక్కడే తోలుబొమ్మలాట. మనముందుకొస్తున్నాయి. కదులుతాయి. నవ్విస్తాయి, ఏడిపిస్తాయి, ఆశ్చర్యపరుస్తాయి. విభ్రమం కలిగిస్తాయి. ఎన్నో చేస్తాయి తోలుబొమ్మలు.

ముందుకు తెచ్చేదీ, కదిలించేదీ, నవ్వింపచేసేదీ, ఏడుపుతెప్పించేదీ, నివ్వెరపరిచేదీ, భ్రమో విభ్రమో పెంచేదీ... ఆ ఆటలాడించే వ్యక్తి.

శివమ్మ ఉండేది ధర్మవరం పరిసర గ్రామంలో.

నిమ్మలకుంట అనేది చిన్నగ్రామం. ఊరు చిన్నదే అయినా, జానపద కళారంగాన పెద్దది. ప్రధానంగా రామాయణ, భారత, భాగవత కథల తోలు బొమ్మల ఆటలకు ప్రసిద్ధి.

'భారతాది కథల జీరమరిగి, నారంగ బొమ్మల నాడించువారు
కదు అద్భుతముగ కంబ సూత్రంబు లదరంగ ఆడించువారు' ఎందరో ఉన్నారక్కడ. భౌగోళికంగా మారుమూల అయినా, హస్తకళా ప్రతిభ కారణంగా ఎంతెంతో పేరూ ప్రఖ్యాతీ నిండిన ఊరు.

అక్కడి కళాకారుల కుటుంబంలోని శివమ్మకు తొలి నుంచీ మనవైన పురాణ కథలు, ఇతిహాస విశేషాలంటే మక్కువ ఎంతో ఎక్కువ. సంప్రదాయం, కాపాడుకోవటం గురించిన శ్రద్ధ అధికం.

# చిత్రకళల

కళాకార నేపథ్యమున్న ఆమె ఇంటిల్లిపాదీ తోలుబొమ్మలాట గురించిన పనులతో ఉంటుంటారు. అప్పటి నుంచీ వస్తున్న ఆ జానపద కళాప్రక్రియను ఇప్పటి తరానికి అనువుగా మలచడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. ఇక్కడో ఉదాహరణ.

రామ, రావణ యుద్ధ కథ మనందరికీ తెలిసిందే. ఆ బొమ్మలను తోలుమీద చిత్రీకరించాలని ముందుకొచ్చారు శివమ్మ. నెలల తరబడి పరిశ్రమించి, మంచి కళాఖండాన్ని తయారుచేశారు. ఎన్ని గంటలు కేటాయించారో, ఎంత శక్తిని వెచ్చించారో మాటల్లో చెప్పలేం – ఇప్పటికీ.

అదిగో ఆ తోలు చిత్రకదంబానికే జాతీయస్థాయి పురస్కారం లభించింది. క్రమానుగతంగా మండలం, జిల్లా, రాష్ట్రం, ఇతర ప్రాంతాలనీ దాటి ప్రతిపాదన కేంద్ర ప్రభుతకు చేరింది.

ఇప్పటి మాట కాదు. ఇదివరకటి సంగతే ఇదంతా. హస్తకళల అభివృద్ధి సంస్థ కేంద్ర కార్యాలయం నుంచి ఆ గ్రామానికి సమాచారం అందింది. ఇలా తన నాలుగున్నర దశాబ్దాల కళానుభవంతో అఖండ కీర్తిని సంపాదించారామె. ఇంత సాధించినా పత్రికలవారితో చెప్పింది మాత్రం 'ఈ గౌరవమంతా నాది కాదు; గ్రామానిది' అని. బొమ్మలు చిత్రించినా ఆడించి పాడించినా మొదటి నుంచి చివరివరకు అంతా అంకితభావమే!

తోలు బొమ్మలాట కుటుంబ కళ. ఆడుతూ, పాడుతూ అనుభూతిని పంచి, పెంచి, పోషించే రీతి. బొమ్మలు వేస్తారు. తయారీ చేస్తారు. రంగులూ హంగులూ రంగస్థలం మాదిరిగానే! పురుష, స్త్రీ పాత్రలను కుటుంబంలోనివారే బాధ్యతగా రూపుదిద్దుతారు. ఎవరి పాత్రకు తగినట్లు వారు మాట, పాట, ఆట. పెద్దలకు పెద్దల, పిన్నలకు పిన్నల వాచకం. సూత్రధారులతో చాకచక్యంగా పాత్రాభినయం చేయించడం అన్నమాట. ఇటువంటి 'ఆటలు' ఇప్పటివా? కావు? తెలుగు నేలకే పరిమితమా? కాదు. ఎప్పటి నుంచో ఎన్నిచోట్లనో ఉన్నాయవి. మనకైతే తోలుబొమ్మలాట కానీ– ఇతర రాష్ట్రేతర ప్రాంతాల్లో కొయ్య బొమ్మలతో,

కీలుగుర్రాలతో, మరికొన్ని విభిన్న బొమ్మలతో ఆటలే ఆటలు.

పర్వదిన ఉత్సవాల్లో తోలుబొమ్మలాటల ప్రదర్శన ఓ రివాజు. దేవస్థాన వాడుక వేడుకల్లో నాడు తప్పనిసరిగా ఉంటుండేవి. ఇదంతా చూస్తుంటే జీవన నాటకం అనేదే స్ఫురిస్తుంది.

*తెలవారుగట్ల తలవంచిన తెలి కలువ పువ్వు జీవితం*
*భగవంతుడు మానవునికిచ్చిన పరీక్షా పత్రం జీవితం*
*పగలు సైతం దీపం వెలిగే పల్లెటూరి సత్రం జీవితం*
*గట్టుమీది గడ్డిపరక చెప్పిన కన్నీటి కరుణగాథ జీవితం*
*ఏ శ్రుతి కలుస్తుందో తెలియని వింతపాట*
*గతుకులలో గడ్డలలో కాలుసాగని చిక్కుబాట!*
*వగరూ తీపీ చేదూ కలిపిన ఉగాది పచ్చడి బతుకు*
*యుగయుగాలుగా తెగ చిక్కుబడి బిగిసిన పీటముడి బతుకు.*

ఇన్ని విధాల స్థితిగతులున్నా, కళాచరణకు అవరోధాలు ఎదురవుతున్నా లోలోపలి సంకల్పబలమే తోలుబొమ్మల కళాకారుల, ప్రముఖంగా కళాకారిణుల జీవనవనిని కళాభరితం చేస్తోంది.

సంప్రదాయ కళకు పట్టం కట్టే కుటుంబాలు ఒక్క అనంతపురం ప్రాంతంలోనే కాదు – కర్నూలు, నెల్లూరు, విశాఖ, గోదావరి ప్రాంతాల్లో సైతం ఉంటుండేవి. ఇంకా చెప్పాలంటే కర్ణాటక పరిసర ప్రదేశాల్లోనూ తోలుబొమ్మల నిర్మాణ, ప్రదర్శన

# 'దళ'కారిణి


కళాంశాలకు పేరుండేది.

బొమ్మల నిర్మాణ నిర్వహణల్లో శివమ్మది కీలక భూమిక. పలు విధాల పురాణ పాత్రలకు జంతు చర్మాన్ని వినియోగిస్తుంటారు ఎవరైనా. ఆ విధానంలో మార్పు చేర్పులు తేవడం, బొమ్మ తయారీకి అనువైన తీరున తీర్చిదిద్ది రంగులద్దడంలో ప్రత్యేక ఆసక్తి కనబరుస్తారామె. పాత్ర లక్షణాలను రంగుల్లో అభివ్యక్తం చేసేందుకు సృజనశక్తిని ఉపయోగిస్తుంటారు.

కథా విధానాన్నిబట్టి, సన్నివేశాల వరుసను అనుసరించి పాత్రను వివిధ రీతుల్లో చిత్రిస్తారు. ఇతరత్రా పరికరాల అమరికనూ చిత్రాల ద్వారా సాధ్యం చేసుకుంటారు. తెరమీదికి ముందు ఒక బొమ్మ. ఆ తర్వాత మరొకటి. దృశ్యాలు సైతం వరసక్రమంలో ఉంటాయి కాబట్టి, ఆ అన్నింటినీ ఆధారం చేసుకుని చిత్రాలు నిర్మిస్తారు. ఇది రోజువారీ పని.

ఇందులో ఎన్నో కష్టనష్టాలుంటాయి. ధన, శ్రమ, ప్రయాసలూ ఉంటుంటాయి. విడివిడిగా ఉండే ముక్కలను సమీకరించి, పాత్రోచితంగా విభజించి, సమయ సందర్భాల క్రమంలో సిద్ధపరుచుకోవడం ఎంతో ప్రత్యేక కళానిర్వహణం. బొమ్మలను తెరమీదికి చేరుస్తుంటేనే కదా కథ సాగేది! దీపాల వెలుగులో అవి ప్రదర్శితమవుతుంటే ఆ వైభవాన్ని చూసి తీరాల్సిందే ప్రతీ ఒక్కరూ. మధ్యలో వచ్చే అవాంతరాలను నిర్మాణకళతో అధిగమించడం ఆమెకి తెలిసినంతగా మరి ఏ ఇతర కళాకారుడు / కళాకారిణికి తెలియదసలు. బొమ్మ ఆకారం, పొడవు, వెడల్పు, ఎత్తు, పరిమాణంబట్టి ఏ ప్రదర్శనకు ఆ తోలుబొమ్మల పెట్టె ముందుగానే సంసిద్ధమై ఉంటుంది. అంతా ప్రణాళిక ప్రకారమే.

తోలుపైన విభిన్నంగా చిత్రాలు వేసే శివమ్మ గతంలోనే 'శిల్పగురు' పురస్కృతిని స్వీకరించారు. చిత్రం / పెయింటింగ్ వేయడంలో ఆధునిక పద్ధతులను అనుసరిస్తూనే ఉన్నారు




**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్




ఇప్పటికీ. 'మీరు రూపుదిద్దిన వాటిల్లో ముఖ్యంగా ఏ బొమ్మలు ఇష్టం' అని అడిగితే, ముందుగా తను చెప్పేది 'శ్రీకృష్ణ చరిత్ర' గురించే. అదేవిధంగా రామాయణ సంబంధంగా 'విశ్వరూప హనుమ' చిత్రీకరణను ఉదాహరిస్తుంటారు.

*కన్నతల్లి కాళ్లకు ప్రణమిల్లి*
*'అమ్మా! ఆశీర్వదించు' అన్నాడొక చిన్నవాడు.*
*అతడి పేరు హనుమంతుడు.*
*అమ్మ అంజనాదేవి అప్పుడన్నట్లు...*
*మండే మార్తాండ మండలం అతడికొక మధురఫలం*
*కొండలు నరికిన ఆఖండలుని వజ్రప్రహారం*
*అతడి గండస్థలికొక పూల హారం!*
*అపార పారావారం అతడికొక పిల్లకాలువ*
*అమోఘ బ్రహ్మాస్త్రం అతడికి ఒక పట్టుశాలువా!*

ఇటువంటి వర్ణనలను, కథాసంవిధాన రూపురేఖలను గమనించి తయారుచేయడంవల్లనే తోలుబొమ్మలాట రాణిస్తుంది ఎంతగానో. ఎలా / ఎంతగా రాణింపచేయాలన్నది ఆ చిత్రకళాకారిణి మనసుకే తెలుసు.

ఆటకు తగిన పాట, దానికి అనువైన మోత. గాయకులు, వాద్యకారులు, ఇతర సహాయకులంతా ఉంటుంటారు. ప్రదర్శనను ఎంత బాగా రక్తికట్టించాలో అంతగానూ చేస్తారు బృంద సభ్యులందరూ. వీరందరికీ పెద్ద దిక్కు దళవాయి శివమ్మ. సూత్రధార శ్లోకాలు, పద్యాలు, గీతాలు; పాత్రల ప్రవేశంతో తోలుబొమ్మలాట... రసరమ్యమవుతుంది.

తాతల కాలం నాటి నుంచీ పారంపర్యంగా వస్తున్న నైపుణ్యం, తన భర్త అందించిన ప్రోత్సాహమే జీవితాన్ని పూలబాటలో నడిపిస్తోందన్నారు ఆమె. సుందరకాండ, మరికొన్ని పురాణ కథనాల గురించిన అవగాహన తన ప్రతిభకు సానపెట్టిందనీ ఎన్నోమార్లు అన్నారు. అందుకే ఆ తోలుబొమ్మలు దేశ విదేశాలకూ ఎగుమతి అవుతున్నాయి.

శివమ్మ స్ఫూర్తితో ఆ కుటుంబంలోని కొందరు యువకులూ జాతీయస్థాయి బహుమతులు అందుకుని ఖ్యాతిని పెంచుతున్నారు. ఆదరణ సమాజంలో తగ్గుతున్నా, అనుకోని పరిస్థితులు ఎదురవుతున్నా 'కళతోనే ఉన్నతి' అని గట్టి నమ్మిక. సంప్రదాయ కళకు మళ్లీ మంచిరోజులు వస్తాయని, ఇందుకు ముందస్తు సందర్భం తాజాగా 'పరంపరాగత్' అవార్డు లభించడమేనని ఆమె ఆనందాన్ని ప్రకటిస్తున్నారు. ఈ ఆనందకర ప్రకటన వెనక శివమ్మ ఆత్మవిశ్వాసం ఉంది. సంప్రదాయమే నిలుస్తుందనీ గెలుస్తుందనీ అంటున్న ఆ కళానిపుణ – తరతరాల నాటి తోలుబొమ్మలాట చిత్ర రూప నిర్మాణానికి నిఖార్సయిన ఆలంబన.

*ఆటమ్మా, పాటమ్మా, బొమ్మల ఆటమ్మా!*
*దళవాయి శివమ్మ కళావృక్షానికి పట్టుగొమ్మ!* ★




**యూట్యూబ్‌లో 'ఇండియాస్ గాట్ లేటెంట్' కార్యక్రమంలో పాడ్‌కాస్టర్ రణ్‌వీర్ అల్హాబాదియా ఇటీవల చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ కార్యక్రమానికి హోస్ట్‌గా వ్యవహరిస్తున్న సామే రైనా, అల్హాబాదియాలపై దేశవ్యాప్తంగా ఫిర్యాదులు వెల్లువెత్తడంతో విషయం సుప్రీం కోర్టు దాకా వెళ్లడం తాజా పరిణామం. నిజానికి 'ఇండియాస్ గాట్ లేటెంట్' కార్యక్రమంలో గతంలో వీరిద్దరూ అసభ్యతకు, వివాదానికి మధ్యన అడ్డుగా ఉన్న రేఖను కూడా చెరిపేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి యూట్యూబ్‌లో ప్రసారమైన షార్ట్ క్లిప్‌లో అల్హాబాదియా చేసిన అసభ్యత, అశ్లీలతతో కూడిన మాటలు నెటిజన్లలో ఆగ్రహావేశాలకు కారణమయ్యాయి. వీరిద్దరితో పాటు ప్యానల్‌కు సంబంధించిన ఇతరులపై ముంబయి పోలీసులు కేసు నమోదు చేశారు.**


2024 జూన్ నెలలో రైనా 'ఇండియాస్ గాట్ లేటెంట్' పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించాడు. 'అసభ్య హాస్యం'తో కూడిన ఎటువంటి సెన్సార్ చేయని కార్యక్రమం ఇది. టీవీ రియాల్టీ షో 'ఇండియాస్ గాట్ టాలెంట్' దీనికి స్ఫూర్తి. ఈ కార్యక్రమంలో రైనాతో సహా న్యాయనిర్ణేతలతో కూడిన ప్యానల్ ఉంటుంది. వీరు అడిగే ప్రశ్నలకు పోటీలో పాల్గొనేవారు సమాధానాలివ్వాలి. ఇక్కడ మరొకరితో పోటీపడే కంటే, తన గురించి తనకు ఎంత తెలుసన్న అంశం ప్రాతిపదికగానే ప్రశ్నలు అడుగుతుంటారు. ఇది అమెరికన్ కామెడీ పాడ్‌కాస్ట్ 'కిల్ టోనీ' కార్యక్రమం మాదిరిగా ఉంటుంది. అమెరికన్ కమేడియన్ టోనీ హించ్‌క్లిఫ్ దీన్ని నిర్వహిస్తాడు. అంతేకాదు అల్హా బాదియా అడిగిన ప్రశ్న తరహాలోనే ఆస్ట్రేలియాలో నిర్వహించే పాపులర్ షో "ఓజీ క్రూస్ ట్రూత్ ఆర్ డ్రింక్"లో కూడా పోటీదారుని అడిగారు. ఆస్ట్రేలి యాలో దీన్ని పెద్దగా ఎవ్వరూ పట్టించుకో లేదు. కానీ మనదేశంలో పెను దుమారం రేపడం చూస్తున్నాం. 'ఇండియాస్ గాట్ లేటెంట్' మొదటి ఎపిసోడ్ ఏడునెలల క్రితం ప్రసారమైంది. దీనికి ఊహించని రీతిలో వ్యూయర్‌షిప్ రావడంతో నిర్వాహకుల్లో ఉత్సాహం పెరిగింది. ఈ కార్యక్రమానికి కనీస వ్యూస్ 20 మిలియన్లు కాగా గరిష్ఠ వ్యూస్ 40 మిలియన్లుగా తేలింది. ఈ షో విజయవంతం కావడంతో రైనా 'ఇండియాస్ గాట్ లేటెంట్ యాప్‌ను కూడా ప్రారంభిం చాడు. ఇందులో కూడా ఏవిధమైన సెన్సార్ లేకుండా యథేచ్ఛగా కంటెంట్ అప్‌లోడ్ చేస్తూ వస్తున్నాడు.

**వివాదం మొదలు**

ఫిబ్రవరి 9న ప్రసారమైన 'ఇండియాస్ గాట్ లేటెంట్' కార్యక్రమంలో రణవీర్ అల్హాబాదియా ఒక పోటీదారుని వివాదాస్పద ప్రశ్న అడిగాడు (ఇది రాయడానికి వీల్లేని భాషలో ఉంది). అంతేకాదు తాను చెప్పినట్టు చేస్తే రూ.2 కోట్లు ఇస్తానని కూడా అన్నాడు. వీక్షకులు ఊహించని ప్రశ్న ఇది. ఇంతటి జుగుప్సాకరమైన ప్రశ్నతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. అంతేకాదు రణవీర్ అల్హాబాదియా, రైనా, అశీష్ ఛంచ్‌లానీ, జస్‌ప్రీత్‌సింగ్, అపూర్వ మఖీజాలపై దేశంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ షో ద్వారా అశ్లీలతను, అసభ్యతను ప్రోత్సహిస్తున్నారనేది ఈ కేసుల సారాంశం. సంప్రదాయం, సమాజం కూడా నిషేధించిన లైంగిక సంబంధాలను ప్రోత్సహిస్తు న్నాడని కూడా ఆరోపణ. అస్సాం ముఖ్యమంత్రి హిమాంత్ బిశ్వశర్మ దీన్ని విమర్శిస్తూ ట్వీట్ చేసిన తర్వాత మొట్టమొదటి కేసు గౌహతి పోలీస్‌స్టేషన్‌లో నమోదైంది. దీనిపై బాంబే హైకోర్టు న్యాయమూర్తులు అశీష్ రాయ్, పంకజ్ మిశ్రాలు స్పందిస్తూ ఈ షోలో చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ముంబై పోలీస్ కమిషనర్ వివేక్ ఫాల్సెంకర్, మహారాష్ట్ర మహిళా కమిషన్‌కు లేఖలు రాశారు. తాజాగా సుప్రీంకోర్టు కలుగజేసుకొని అల్హాబాదియాను సోషల్ మీడియాలో కంటెంట్‌ను పోస్ట్ చేయకుండా నిషేధించింది. సామాజిక కార్యకర్త రాహుల్ ఈశ్వర్ భారతీయ న్యాయ సంహిత, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ కింద ఈ వ్యాఖ్యలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీజేపీ కార్యకర్త నీలోత్పల్ మృణాల్ పాండే ముంబయి ఖర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చివరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ దీనిపై స్పందిస్తూ "ప్రతి ఒక్కరికీ వాక్ స్వాతంత్ర్యం ఉంది. కానీ ఇది మరొకరి స్వేచ్ఛలోకి ప్రవేశించకూడదు. ఎవరైనా ఈవిషయంలో పరిమితులు దాటితే చర్యలు తప్పవు' అని హెచ్చరించే దాకా వెళ్లింది.

**ఎవరీ సామే రైనా?**

సామే రైనా భారత్‌లో స్టాండప్ కమేడియన్.






# పాతర అసభ్య జాతర!

ముఖ్యంగా ఇతడి అభ్యంతరకరమైన వ్యంగ్య హాస్యశైలి యూట్యూబ్‌లో విపరీతమైన ఫాలోవర్లను తెచ్చిపెట్టింది. ఇతడు కశ్మీరీ పండిట్ కుటుంబానికి చెందినవాడు. తన 16వ ఏట నుంచి యూట్యూబ్‌లో వీడియోలు అప్‌లోడ్ చేస్తూ వస్తున్నాడు. పూణెలోని పీవీజీ కళాశాలలో ప్రింట్ ఇంజినీరింగ్ కోర్సులో చేరాడు. కానీ కోర్సును మధ్యలో వదిలేసి మైక్ పట్టుకొని ఈవెంట్స్ నిర్వహించడం మొదలుపెట్టాడు. ఆ విధంగా తన మొట్టమొదటి 'వ్యంగ్య హాస్య' మైక్ ఈవెంట్ 2017 ఆగస్టులో నిర్వహించాడు. తర్వాతికాలంలో అనిర్బాన్ దాస్‌గుప్తా, అభిషేక్ ఉపమన్యు వంటి కమేడియన్లకు కూడా తన షోల్లో అవకాశం ఇచ్చాడు. కామిక్‌స్థాన్ స్టాండప్ కంటెస్ట్ రెండో సీజన్‌లో తన సహచర పోటీదారైన ఆకాశ్ గుప్తాతో కలిసి విజేతగా నిలవడంతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాడు.

రైనా కొవిడ్-19 సమయంలో తన యూట్యూబ్ ఛానల్‌లో చెస్ కార్యక్రమాన్ని ప్రారంభించాడు. యూట్యూబర్ అంటానియో రాడిక్ (అగడ్‌మాటర్), భారతీయ గ్రాండ్ మాస్టర్ విదిత్ గుజరాతీ, ప్రసిద్ధ చెస్ క్రీడాకారులు విశ్వనాథన్ ఆనంద్, అనిష్ గిరి, తైమూర్ రాజ్‌బోవ్, చెస్ క్రీడలో దిగ్గజాలైన మాగ్నస్ కార్ల్‌సన్, వ్లాదిముర్ క్రామ్నిక్, జూడిట్ పోల్గార్ వంటి వారి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాడు. తర్వాత కమెడియన్ ఆన్ బోర్డ్ (సీఓబీ) సిరీస్ పేరుతో ఎన్నో ఆన్‌లైన్ చెస్ పోటీలు నిర్వహించాడు. 2021లో చెస్.కామ్ నిర్వహించిన 'బోర్డ్ బుల్లెట్ ఇన్విటేషనల్' పోటీలో ఏకంగా 10వేల డాలర్లు గెలుచుకున్నాడు. రైనా ఛెస్‌బేస్ ఇండియా, నాడ్విన్ గేమింగ్‌ల సమన్వయంతో 'చెస్ సూపర్ లీగ్'ను కూడా నెలకొల్పాడు. భారతీయ, విదేశీ క్రీడాకారులు ఇందులో పాల్గొనేవారు. ఈ గేమ్‌లో విజేతకు ప్రైజ్ మనీగా రూ.40లక్షలు చెల్లించేవారు. రైనాకు యూట్యూబ్‌లో 7.4 మిలియన్లు, ఇన్‌స్టాగ్రామ్‌లో ఆరుమిలియన్ల ఫాలోవర్లు వున్నారు.

### అల్హాబాదియా క్షమాపణ

అల్హాబాదియాకు యూట్యూబ్‌లో 4.5 మిలియన్లు, ఇన్‌స్టాగ్రామ్‌లో 1.05కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. షోలో అతడు వేసిన ప్రశ్న ఇంతటి దుమారం రేపడంతో క్షమాపణలు చెప్పాడు. 'ఇండియాస్ గాట్ లేటెంట్ ' షోలో నేనావిధంగా మాట్లాడి ఉండాల్సింది కాదు. నిజంగా అది చాలా అసంబద్ధం. నేను మాట్లాడింది ఫన్నీగా కూడా లేదు. సారీ చెబుతున్నా' అంటూ వీడియో సందేశం పోస్ట్ చేశాడు. రైనా కూడా క్షమాపణ చెప్పాడు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ఇందులోని వివాదాస్పద భాగాలను తొలగించడం తాజా పరిణామం. అల్హాబాదియా గతంలో బాలీవుడ్ ప్రముఖులు, మంత్రులు, క్రికెట్ ప్రముఖులు, హాలీవుడ్ నటులను ఇంటర్వ్యూ చేశాడు. గత ఏడాది ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా 'నేషనల్ క్రియేటర్స్ అవార్డ్ ట్రోఫీ' అందుకున్నాడు. ఇంతటి స్థాయికి ఎదిగిన వ్యక్తి, సోషల్ మీడియా వేదికపై ఇంతటి 'అనుచిత, అసభ్య, అశ్లీలమైన' ప్రశ్నను ఎట్లా అడగగలిగాడన్నది అసలైన ప్రశ్న. కేవలం వ్యూయర్‌షిప్ కోసం, ఇంతగా దిగజారాల్సిన అవసరం లేదు. వాక్‌స్వాతంత్ర్యం ఉంది కదాని నోటికొచ్చినట్టు మాట్లాడటం ఎంతవరకు సమంజసం?

### అల్హాబాదియా సమర్థకులు

ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అపర్ గుప్తా, రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ తరపు సభ్యుడు సాకేత్ గోఖలే వంటివారు అల్హాబాదియాకు మద్దతుగా నిలబడటం విచిత్రం. అల్హాబాదియాపై చర్యలు తీసుకోవడమంటే వాక్‌స్వాతంత్ర్యాన్ని హరించడమేనంటూ వీరు వాదించడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. "అభ్యంతరకర మాటలంటే వాటిని విమర్శించండి తప్పులేదు. కానీ మీ నైతిక భావోద్వేగాలు దెబ్బతింటున్నాయన్న నెపంతో వ్యక్తులను పూర్తిగా మాట్లాడకుండా చేయడం తప్పు" అంటూ వీరు పోస్టులు పెట్టారు. అసలు ఇతరుల భావోద్వేగాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ ఉండదన్న సత్యం వీరికి తెలియదా? ప్రముఖ కమేడియన్ వీర్‌దాస్ కూడా ఈ వివాదానికి ఏకపక్షంగా విపరీత ప్రచారం కల్పించారంటూ న్యూస్ ఛానల్స్‌పై విరుచుకుపడ్డారు.

### బలహీనతలపై దాడి

నిజానికి ఈ షోకు సంబంధించి గత కొన్ని ఎపిసోడ్లలో పోటీదారులు, తీర్పరులు స్త్రీలపై అశ్లీల వ్యాఖ్యలు చేసిన సందర్భాలున్నాయి. అప్పుడే విమర్శకులు ఈ అసభ్యకర వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ షో అశ్లీలతను, అసభ్యతను ప్రోత్సహిస్తున్నదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు కూడా. ఒకసారి ఒక పురుష పోటీదారు ప్రముఖ ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయన్సర్‌ను, శృంగార చిత్రాల తారతో పోలుస్తూ 'మీకు ఎంత మంది మగవారితో సంబంధాలున్నాయి' అని ప్రశ్నించడంతో బిక్కచచ్చిపోయిన ఆమె అప్పటికప్పుడే షో నుంచి నిష్క్రమించారు. తమలోని బలహీనతలను రెచ్చగొట్టే అంశాలకు బాగా ఆకర్షితులు కావడం మానవుల నైజం. దీన్ని ఆసరాగా చేసుకొని వ్యూయర్‌షిప్ పెంచుకోవడానికి చెత్త జోకులు, అసభ్య పదజాల ప్రయోగంతో రెచ్చిపోవడం సభ్యసమాజం హర్షించదనేది 'ఇండియాస్ గాట్ లేటెంట్' షో ఉదంతం స్పష్టం చేసింది. ప్రముఖ చలనచిత్ర రూపకర్త పరోమిత వోహ్రా "పురుషాహంకారంతో చేసే వ్యాఖ్యలు, అసభ్య



కరమైన మాటలు అలా చేసిన వారిలో అంతర్లీనంగా ఉండే హింసాత్మక ప్రవృత్తికి నిదర్శనం. ఇటువంటి సంస్కృతిని ప్రోత్సహిస్తే, అది బెడిసికొట్టి మిమ్మల్నే దెబ్బతీస్తుంది" అంటూ చేసిన వ్యాఖ్యలు అక్షరసత్యం. అఖిల భారతీయ సినీ కార్మికుల సమాఖ్య సైతం 'ఇండియా గాట్ లేటెంట్' షోను నిషేధించాలని డిమాండ్ చేసింది.

అయితే ఇక్కడ ఒక్క విషయాన్ని గుర్తుంచుకోవాలి. సమాజం నైతికం అని భావించే అంశాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే ఫలితం ఇట్లాగే ఉంటుంది. మానవుల్లోని సహజ బలహీనతలు కొన్ని సమాజం అంగీకరించేవిగా ఉండవు. కానీ అటువంటి బలహీనతలను రెచ్చగొట్టే రీతిలో వ్యవహరించి వ్యూయర్‌షిప్ పెంచుకోవడానికి షో నిర్వాహకులు చేసే యత్నాలు ఎన్నటికీ సమర్థనీయం కాదు. విభిన్న సంస్కృతులున్న మనదేశ సమాజానికి నైతిక విలువలే గట్టి పునాది. ఈ పునాదిని దెబ్బతీసే విధంగా రూపొందించే ఎటువంటి కార్యక్రమాలు లేదా చర్యలను దేశంలోని అన్ని వ్యవస్థలు ముక్త కంఠంతో ఖండిస్తాయి. అవసరమైన చర్యలు తీసుకుంటాయి. ఇప్పుడు ఈ వివాదం నేపథ్యంలో డిజిటల్ కంటెంట్‌పై మరింత కఠినమైన చట్టాలను అమల్లోకి తేవాలని పార్లమెంటరీ ప్యానల్ ప్రయత్నిస్తోంది. ఇదే సమయంలో సుప్రీం కోర్టు కూడా ఆన్‌లైన్ కంటెంట్‌పై మరింత నియంత్రణ ఉండాలని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు అపూర్వ అరోరా వర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఎన్‌సీటీ ఆఫ్ ఢిల్లీ (2024) కేసులో...అసలు ఉపయోగించిన భాషలోని సభ్యత కంటే, అందులోని కంటెంట్ అశ్లీలత, అసభ్యత, లైంగిక కోర్కెలను ప్రకోపించేదిగా ఉన్నదా అన్న అంశంపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడం గమనార్హం.

**డిజిటల్ సెన్సార్‌షిప్**

ఇండియాస్ గాట్ లేటెంట్ ఎపిసోడ్ వివాదంతో డిజిటల్ కంటెంట్‌పై సెన్సార్‌షిప్ విధించాలన్న వాదన మళ్లీ మొదలైంది. డిజిటల్ సెన్సార్‌షిప్ కిందికి అభ్యంతరకరమైన వెబ్‌సైట్లు, యాప్‌లను బ్లాక్ చేయడం, అభ్యంతరకర సోషల్ మీడియా కంటెంట్‌ను తొలగించడం, ఓటీటీ (ఓవర్ ది టాప్) స్ట్రీమింగ్ వేదికలపై నియంత్రణ, డిజిటల్ వార్తలు, జర్నలిజంపై పరిమితులు విధించడం వంటివి వస్తాయి.

డిజిటల్ సెన్సార్‌షిప్ ద్వారానే సామాజిక సామరస్యతను దెబ్బతీసే రీతిలో తప్పుడు వార్తలు, విద్వేషపూరిత కంటెంట్‌ను నివారించడం, భారత్‌లో పరిఢవిల్లుతున్న విభిన్న సంస్కృతుల నేపథ్యంలో సాంస్కృతిక భావోద్వేగాల పరిరక్షణ, సైబర్ బెదిరింపులు, ప్రైవసీ అతిక్రమణ, ఆన్‌లైన్ వేధింపులకు చెక్ పెట్టడం, చిన్నపిల్లలకు అనవసరమైన కంటెంట్ విషయంలో నియంత్రణ విధించడం వంటి చర్యల ద్వారా చిన్నపిల్లల భద్రతకు హామీ కల్పించడం వంటివి సాధ్యమవుతుందనేది పలువురి అభిప్రాయం.


**ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలు**

- **వాక్‌స్వాతంత్ర్యపు హక్కు (అధికరణ 19(1)(ఎ)):** అధికరణ 19(2) ద్వారా వాక్ స్వాతంత్ర్యానికి కొన్ని సహేతుక పరిమితుల విధింపు. ముఖ్యంగా మాట్లాడేటప్పుడు సభ్యత, నైతికత, ప్రజల జీవన భద్రతను దృష్టిలో ఉంచుకోవాలి.
- **ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం (2000):** ప్రజల జీవన భద్రత, ఇతరత్రా భద్రతా కారణాల రీత్యా ఇందులోని 69ఎ సెక్షన్ కింద ప్రభుత్వం ఆన్‌లైన్ కంటెంట్‌ను బ్లాక్ చేయవచ్చు.
- **ఇంటర్‌మీడియరీ గైడ్‌లైన్స్ & డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్, 2021:** సోషల్ మీడియా, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, డిజిటల్ న్యూస్ మీడియాను ఇది నియంత్రిస్తుంది.
- **సెల్ఫ్ రెగ్యులేషన్ బై ఓటీటీ ప్లాట్‌ఫామ్స్:** నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి సంస్థలు డిజిటల్ పబ్లిషర్స్ కంటెంట్ గ్రీవెన్స్ కౌన్సిల్ (డీపీసీజీసీ) వంటి స్వీయ నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌లను ఏర్పాటు చేసుకున్నాయి.
- **సినిమాటోగ్రాఫ్ యాక్ట్ 1952 (అమెండ్‌మెంట్స్ ఫర్ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్):** స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు కూడా సినిమాలకు మాదిరిగానే సెన్సార్ నిబంధనలు విధించడానికి చేపట్టాల్సిన సవరణలపై చర్చలు జరిగాయి.
- **ప్రెస్ & రిజిస్ట్రేషన్ అండ్ పీరియాడికల్స్ బిల్, 2023:** డిజిటల్ వార్తల వేదికల నియంత్రణ, ఎడిటోరియల్ జవాబుదారీతనం ఉండాలని ఈ బిల్లు స్పష్టం చేస్తోంది.

**ఇతర దేశాల్లో...**

ఇక ప్రపంచ దేశాలను పరిశీలిస్తే చైనాలో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై కఠినమైన నియంత్రణ అమల్లో వుంది. యూరోపియన్ యూనియన్ దేశాలు డిజిటల్ సర్వీస్ యాక్ట్‌ను అమల్లోకి తెచ్చాయి. అయితే కంటెంట్‌పై ఈ చట్టం పరిమిత నియంత్రణ విధిస్తుంది. అమెరికా దేశం ఆయా ప్లాట్‌ఫామ్‌లు స్వీయ నియంత్రణ పాటించడానికే ప్రాధాన్యతనిస్తోంది. ఇక్కడ కఠిన నియంత్రణ అమలు చేయడం వల్ల సృజనాత్మకత దెబ్బతింటోంది. పరిమిత నియంత్రణ అమల్లో ఉన్న దేశాల్లో 'పరిమిత నియంత్రణ' అనేదానికి స్పష్టమైన నిర్వచనం లేదు. ఫలితంగా ఈ చట్టం దుర్వినియోగం అయ్యే అవకాశాలు ఎక్కువ. మనదేశానికి వస్తే చాలా ప్లాట్‌ఫామ్స్ విదేశాల్లో ఉంటాయి కనుక వాటిపై మన ప్రభుత్వానికి నియంత్రణ ఉండకపోవడం ప్రధాన సమస్య. డిజిటల్ మీడియా ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుండటం వల్ల వీటికి అనుగుణంగా ఎప్పటికప్పుడు నిబంధనలు కూడా మారుస్తుండాలి. ఇది కష్టసాధ్యం.

అమ్మాయిల చేత అసభ్య పదజాలం పలికించడం, శరీరంలో ప్రతి చోటా తాకుతూ ఉన్న దృశ్యాలు చూపడం ఇటీవల తెలుగు సామాజిక మాధ్యమాలలో కూడా వేలం వెర్రిగా వస్తున్నాయి. దీనితో ఆ షార్ట్స్ చేస్తున్నవారికి, నిర్మిస్తున్నవారికి కూడా లక్షలలో డబ్బు ముడుతున్నదని చెబుతున్నారు. మొత్తంగా ఒక సమాజం నైతిక స్థాయినీ, యువత బుద్ధినీ పెడతోవ పట్టిస్తూ, అవహేళన చేస్తూ సాగే ఈ కార్యక్రమాలు, వీడియోలు ఈ దేశానికి అవసరమా? దీని మీద ప్రభుత్వాలు చర్యలు తీసుకోగలిగినప్పటికీ తీసుకోవడం లేదన్న విమర్శ ఉంది. అది దారుణం. అంతకంతకూ వాక్ స్వాతంత్ర్యానికీ, బూతు మాటలకూ మధ్య తేడా లేని విధంగా మీడియా తయారవుతున్నది.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్




## బిల్లు తీసుకో.. దేశాన్ని వృద్ధి చేసుకో..!

**కరీంనగర్ :** వినియోగదారుడితోనే దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుందని శాతవాహన యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జాస్తి రవికుమార్ అన్నారు. అఖిల భారతీయ గ్రాహక్ పంచాయతీ – ఏబీజీపీ స్వర్ణోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 20న తిమ్మాపూర్ మండలం వాగేశ్వరి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్‌లో వినియోగదారుల చట్టంపై అవగాహన సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రవికుమార్ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి వినియోగదారుడే అని తెలిపారు. వస్తువుల కొనుగోలు విషయంలో తగిన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. మార్కెట్లో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ కొనుగోలు సందర్భంగా క్యాష్ బిల్ తీసుకోవాలని సూచించారు. ప్రతీ వినియోగ దారుడూ చెల్లించే పన్నును ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తుందని తెలిపారు. దాంతో ప్రతీ వినియోగదారుడు దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో భాగస్వాములౌతారని చెప్పారు. ముఖ్యవక్తగా విచ్చేసిన ప్రజ్ఞాభారతి రాష్ట్ర సహ కార్యదర్శి డాక్టర్ నిరంజనాచారి మాట్లాడుతూ వినియోగదారులు తప్పుడు ప్రకటనలతో తప్పు దారిపడుతున్నారని అన్నారు. నాణ్యతా ప్రమాణాలు లేని వస్తువులను అధిక ధరలకు కొనుగోలు చేసి మోసపోతున్నారని తెలిపారు. అలా జరగకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వినియోగ దారుల రక్షణ చట్టం గురించి తెలుసుకొని, ఇతరుల్లో చట్టంపట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వినియోగదారుల రక్షణ చట్టం 2019లోని ఆరు ప్రాథమిక హక్కులైన భద్రత హక్కు, సమాచారం పొందే హక్కు, ఎంచుకునే హక్కు, సమస్యను వినిపించే హక్కు, పరిష్కారాన్ని కోరే హక్కు వినియోగదారుల విద్యా హక్కులను విశ్లేషించారు. వినియోగదారుల అవగాహన కేవలం ఓ హక్కు కాదు అది ఓ విధి అని ఎరుకపరిచేలా, జాగో గ్రాహక్ జాగో అంటూ దేశ ప్రజలను చైతన్య పరచడంలో ఏబీజీపీ ఎంతో కృషి చేస్తుందన్నారు. ఆ దిశలో అనేక కార్యక్రమాలు ఏబీజీపీ అనేక చైతన్య కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని డాక్టర్ నిరంజనాచారి అన్నారు. ఈ సదస్సులో ఏబీజీపీ సభ్యులు పాల్గొన్నారు. ★

## చరిత్ర అడుగుజాడల్లో ఇతిహాస యాత్ర




**భాగ్యనగర్ :** ఇతిహాస సంకలన సమితి భాగ్యనగర్ శాఖ ఆధ్వర్యంలో ఇతిహాస యాత్ర– 2025 ఫిబ్రవరి 23న జరిగింది. భాగ్యనగరం నుంచి 30 మందితో బయలుదేరిన ఈ యాత్ర రేచర్ల వెలమ నాయకులు పరిపాలించిన, 900 సంవత్సరాల చరిత్ర కలిగిన దేవరకొండ కోటను చేరుకుంది. యాత్రీకులు కోటలో ధాన్యాగారాలు, ధనాగారాలు, దేవాలయాలు, అశ్వశాలలు, ఏడు కొండలను కలుపుతూ నిర్మితమైన ప్రహరీ గోడ, కోట చుట్టూ ఉన్న చెరువులు, మొదలైన వాటిని సందర్శించారు. అనంతరం నల్లగొండ జిల్లా పానుగల్లులో వెయ్యి సంవత్సరాలకు పైబడిన చరిత్ర కలిగిన ఛాయా సోమేశ్వరాలయం దర్శించుకున్నారు. దేవాలయంలో కనపడే నీడ ఎటువైపు నుంచి పడుతుందో గుర్తుపట్టలేక విస్తుపోయారు. యాత్రీకులు ఆ తర్వాత ఆ ప్రక్కనే ఉన్న పానగల్లు పురావస్తు ప్రదర్శనశాలను, అదే జిల్లాలోని చందుపట్ల దగ్గర రాణి రుద్రమదేవి తుదిశ్వాస విడిచిన ప్రదేశాన్ని సందర్శించారు. ★

## బర్కత్‌పురా భాగ్‌లో అఖిల భారత ఘోష్ దివస్





**రాంనగర్ :** అఖిల భారత ఘోష్ దివస్ సందర్భంగా భాగ్యనగర్ విభాగ్ రాంనగర్ చౌరస్తాలో ఫిబ్రవరి 23న జరిగిన ఘోష్ ప్రదర్శనలో ముఖ్యఅతిథిగా డా॥ గంగాధర్ గుప్తా (ఒక రూపాయి డాక్టర్) బర్కత్‌పురా భాగ్ సహసంఘచాలక్ కస్తూరి రంగన్, తెలంగాణ ప్రాంత సహకార్యవాహ మల్లికార్జున్ పాల్గొన్నారు.

కేరళలో టెర్రరిస్టులను, వారి మతోన్మాద సంస్థలను నెత్తిన పెట్టుకోవడమనేది ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. అక్కడ ఆ జాడ్యం ఎప్పట్నుంచో ఉంది. గతంలో ఓ వర్గానికి చెందినవారు ఒసామా బిన్ లాడెన్, అజ్మల్ కసబ్‌లను బహిరంగంగా కీర్తించిన ఉదంతాలు ఉన్నాయి. అలాగే కేరళలో పాలస్తీనా అనుకూల వైఖరి కూడా కొత్తగా వచ్చిందేమీ కాదు. 2024లో కేరళ విశ్వవిద్యాలయంలో 'ఇంతిఫదా' పేరిట జరిగిన వార్షిక యువజన ఉత్సవం పెను దుమారం రేపింది. వేడుకకు పెట్టిన పేరు అందుకు కారణమైంది. ఆ పేరుకు పాలస్తీనా–ఇజ్రాయెల్ ఘర్షణతో సంబంధం ఉంది. హమాస్ నేతలు ఆ పేరును ఎక్కువగా వాడుతుంటారు. యావత్ ప్రపంచం సంబరాలు చేసుకున్న సందర్భమది. అయితే కేరళ పోలీసులు మాత్రం రాష్ట్రంలో శాంతి, భద్రతల సమస్య వస్తుందని శంకించారు. లాడెన్ మే నెల, 2012 సంవత్సరంలో హతమై పోయినప్పుడు కేరళలో భద్రతను కట్టుదిట్టం చేశారు. కేరళలో పేరున్న స్టూడెంట్స్ ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా – సిమి లాంటి ఉగ్రవాద సంస్థలు అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలకు, వాటి చర్యలకు అద్దం పడతాయని పోలీసులు అన్నారు. అందుకనే లాడెన్ హతమైపోయినప్పుడు ఈ మూకలు అల్లర్లకు దిగుతాయని అనుమానించి కేరళ అంతటా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అదే సమయంలో లాడెన్ చావుకు సంతాపం తెలుపుతూ రాష్ట్రంలో పలు చోట్ల మందిలో ఒకడు. 10 మందిలో కసబ్ మాత్రమే ప్రాణాలతో దొరికిపోయాడు. పాకిస్తాన్‌కు ఉగ్రదాడితో ఉన్న లంకె బైటపడింది. కసబ్‌కు విచారణ అనంతరం ముంబై హైకోర్టు మరణశిక్ష విధించింది. కసబ్ శిక్ష తగ్గింపు కోసం సుప్రీంకోర్టుకు, క్షమాభిక్ష కోసం భారత రాష్ట్రపతికి పెట్టుకున్న పిటిషన్ తిరస్కరణ పొందాయి. కసబ్‌ను చివరకు పుణే దగ్గరి ఎరవాడ జైల్లో ఉరి తీశారు. నిజానికి ఆ రోజు దేశమంతటా పండుగ చేసుకోవాల్సిన రోజు. కానీ కేరళలో ఓ మసీదు అధికారి కసబ్ ఆత్మకు శాంతి కోసం ప్రార్థనలు చేయాలని నిర్ణయించాడు. పలువురు మృతులతో పాటుగా కసబ్ కోసం ప్రార్థనలు చేసిన ఖతీబ్ అబ్దుల్ రవూఫ్‌పై జమాత్ మసీదు నిర్వహణా కమిటీ క్రమ

దేవభూమిగా పేరు తెచ్చుకున్న కేరళలో దెయ్యాలను మించిన మతోన్మాద ఉగ్రమూకల నేతలను కొలిచే ధోరణి శ్రుతి మించుతున్నది. ఇటీవల పాలక్కాడ్ జిల్లాలో జరిగిన ఊరేగింపులో హమాస్ ఉగ్రమూక నేతలు యహ్యా సిన్‌వర్, ఇస్మాయిల్ హనియే ఫొటోలతో కూడిన బ్యానర్లు ప్రత్యక్షమయ్యాయి. ఆ బ్యానర్లకు మలయాళంలో "తరవాదీస్, తెక్కెభాగమ్" అని పేరు పెట్టారు. దానర్థం హమాస్ ఉగ్రమూకకు చెందిన ఆ ఇద్దరు నేతలు 'దక్షిణాదికి పూర్వీకులు' అని.

# దేవభూమిలో దెయ్యాల జాతర!



అనంతరం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ మోహనన్ కున్నుమ్మాల్ వేడుక ప్రచార సామాగ్రి నుంచి ఆ పేరును తొలగించాలని ఆదేశించారు.

హమాస్ మాజీ అధినేత ఖలేద్ మషాల్ అక్టోబర్ నెల, 2023 సంవత్సరంలో మల్లప్పురంలో ఓ సభను ఉద్దేశించి ప్రసంగించాడు. సాలిడారిటీ యూత్ మూవ్‌మెంట్ అనే సంస్థ ఆ సభను నిర్వహించింది. ఈ సంస్థ జమాతే ఇస్లామీకి విద్యార్థి విభాగంగా పనిచేస్తోంది. అది 'హిందూత్వను కూకటివేళ్లతో పెకలించివేయాలి' అనే ఓ ప్రచార కార్యక్రమాన్ని మొదలుపెట్టింది.

**లాడెన్ చావు.. పోలీసుల్లో వణుకు**

ఒసామా బిన్ లాడెన్ పాకిస్తాన్‌లో అమెరికా బలగాల చేతిలో హతమైపోయినప్పుడు అత్యంత ప్రాణాంతకమైన ఓ ఉగ్రవాది పీడ విరగడైందని పోస్టర్లు ప్రత్యక్షమయ్యాయి.

మే నెల, 2019 సంవత్సరంలో అయితే బీకామ్ చివరి సంవత్సరం విద్యార్థి ఒకడు తన కారుకు ఒసామా బిన్ లాడెన్ స్టిక్కరు అంటించుకొని తిరుగుతూ దొరికిపోయాడు. అతడిని కుల్లం జిల్లాలోని ముందకల్‌లో ఛావరలో ఎంఎస్ఎన్ కాలేజీలో చదువుతున్న ముహమ్మద్ హమీద్‌గా గుర్తించారు. ఆ కారుకు పశ్చిమ బెంగాల్‌లో రిజిస్టర్ చేసిన నంబరు ఉంది.

**కసబ్ కోసం ప్రార్థనలు**


ముంబైలో నవంబరు నెల, 2008 సంవత్సరంలో జరిగిన దారుణాతి దారుణమైన ఉగ్రదాడిలో 166 మంది అమాయకులు మరణించారు. లష్కరేతోయిబాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ఆ ఘాతుకానికి ఒడిగట్టారు. అజ్మల్ కసబ్ ఆ 10 శిక్షణ చర్యలు తీసుకుంది. ఖతీబ్ ఈ సంఘటన దేశమంతటా సంచలనం సృష్టించడంతో తన పదవికి రాజీనామా చేశాడు.

**పిల్లలూ పావులే!**

కేరళ పోలీసులు మే నెల, 2022 సంవత్సరంలో ఓ రాజకీయ సభలో విద్వేషపూరితమైన నినాదాలు చేసిన ఓ ముస్లిం బాలుడిపై కేసు పెట్టారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా – పీఎఫ్ఐ ఆ సభను నిర్వహించింది. అప్పటికి పీఎఫ్ఐ పై నిషేధం విధించలేదు. అదే ఏడాది సెప్టెంబరు నుంచి నిషేధం అమల్లోకొచ్చింది. ఆ ఘటనకు సంబంధించి బాగా వైరల్ అయిన ఓ వీడియోలో ఓ పిల్లవాడు ఒక వ్యక్తి భుజాలపైన కూర్చొని ఉంటాడు. ఆ వీడియోలో అతడు 'సంఘీలు సరిగ్గా బతకడం నేర్చుకోవాలి, లేకుంటే వారు వారి అంతిమ

సంస్కారాలకు సిద్ధం కావాలి!' అని అంటుంటాడు. ఆ పిల్లవాడు క్రైస్తవులకు వ్యతిరేకంగా కూడా నినాదాలు చేశాడు.

పైన పేర్కొన్న సంఘటనలన్నీ కూడా కేరళలో అనేక మంది మెదళ్లలో ఇంకిపోయిన రోగగ్రస్తమైన భావజాలానికి అద్దం పడుతున్నాయి. ఈ భావజాలం రాష్ట్రంలోకి లోతుగా చొచ్చుకొనివచ్చిన వహాబీ సంస్కృతి నుంచి పుట్టుకొచ్చింది. సౌదీ అరేబియా దేశస్తులు భారత్‌లో షియా వర్గీయులకు సున్ని వర్గీయులతో ముప్పు ఉంటుందని భావించారు. దాంతో వారు అనేక సంవత్సరాల క్రితమే భారత్‌లో వహాబీ కేంద్రాలను నెలకొల్పారు. అప్పటి నుంచి వేలాదిగా వహాబీ బోధకులను మనదేశానికి పంపించసాగారు. కనీసం 25 వేల మంది వహాబీ బోధకులు 2011 నుంచి 2013 సంవత్సరాల మధ్య కాలంలో కేరళపై ప్రధానంగా దృష్టి పెడుతూ భారత్ చేరుకున్నారు. వారు రూ.1,700 కోట్లను వాయిదాల పద్ధతిలో తమతో పాటుగా ఇక్కడకు తీసుకొనివచ్చారు. కేరళలో అత్యధికులు ఉపాధి కోసం సౌదీ వెళుతుంటారు కాబట్టి కేరళ ఓ సులువైన లక్ష్యంగా మారింది.



ఫలితంగా వహాబీలు 75 మసీదులను తమ అధీనంలోకి తీసుకున్నారు. కేరళలో సౌదీ తరహాలో కొత్తగా మసీదుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు వచ్చిపడ్డాయి. వహాబీలు వారి తరహా బోధనలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి విశ్వవిద్యాలయాలను నెలకొల్పాలనే ఆలోచన చేశారు. దీని కోసం దాదాపు రూ.800 కోట్లు కేటాయించారు. కేరళలో వహాబిజమ్ విజయవంతంగా వేళ్లానుకోవడం వెనుక అక్కడ పీఎఫ్ఐ అత్యంత బలంగా ఉండటం ఓ కారణమైంది. పెద్ద సంఖ్యలో ముస్లిం యువతను నియమించుకున్నారు. హింసాత్మక బాట పట్టేలా యువత మెదళ్లు మలిచారు. ఇది బాహాటంగా ఉగ్రవాదులను కథానాయకులుగా కొలిచే విపరీతానికి దారి తీసింది. అక్కడి పాలనా యంత్రాంగం ఇంత జరుగుతున్నా కానీ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తోంది. ఈ ధోరణి రాష్ట్రంలో హిందువులపై దాడికి కూడా దారి తీస్తోంది. మతోన్మాది జకీర్ నాయక్ నేతృత్వంలోని పీస్ ఫౌండేషన్‌కు కేరళలో ఈ అరాచక శక్తులకు వెన్నుదన్నుగా నిలిచే సంస్థల్లో ఒకటిగా బాగా పేరుంది. ఇదంతా చూసిన తర్వాత ఎవరికైనా కేరళలో హమాస్ నేతలు, ఒసామా బిన్ లాడెన్ లేదా అజ్మల్ కసబ్‌లను గొప్పవాళ్లుగా చూపించడం అంతగా ఆశ్చర్యమనిపించదు. ★



# షెహబాజ్ షరీఫ్‌కు కొత్త పేరు కావలెను!

కశ్మీర్ మొత్తం మనదే అని పదే పదే అబద్ధాలు చెప్పకపోతే పాకిస్తాన్ పాలకులకు మనుగడ ఉండదు. భారత్‌ను తక్కువ చేసి చూపిస్తేనే వాళ్లు పదవులలో ఉండగలరు. దేనికైనా భారత్‌తో తూకం వేసుకోవడం కూడా ఆ మతోన్మాద దేశానికి మామూలే. అందుకు తాజా ఉదాహరణ ఇది.

ఫిబ్రవరి 22న పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఒక సవాలు విసిరాడు. ఆ సవాలును కనుక నెరవేర్చకపోతే నా పేరు షెహబాజే కాదు అని కూడా చెప్పాడు. ఇక అత్యవసరంగా అతడి కోసం ఓ కొత్త పేరు వెతక్క తప్పదు. ఎందుకంటే,'మనం భారత్‌ను అభివృద్ధి విషయంలో వెనక్కి నెట్టకపోతే నా పేరు షెహబాజ్ షరీఫ్ కాదు. మనం భారతదేశాన్ని అధిగమించి గొప్ప దేశంగా అవతరించేస్తున్నాం!' అని ప్రగల్భించాడు. డేరా ఘాజీ ఖాన్ అనే చోట కొన్ని అభివృద్ధి కార్యక్రమాలని ప్రారంభిస్తూ షెహబాజ్ ఈ సవాలు విసిరాడు. షెహబాజ్ ప్రసంగాన్ని, సవాలుని కొన్ని పాకిస్తాన్ పత్రికలు నిజమని నమ్మినట్టే ఉంది. పాకిస్తాన్‌కు గొప్ప భవిష్యత్తు కలదని మన ప్రధాని పరిపూర్ణ విశ్వాసంతో ఉన్నారనీ, గొప్ప లక్ష్యాన్ని సాధించడానికే ఆయన పాటు పడుతున్నారనీ, సిరిసంపదలతో తులతూగే పాకిస్తాన్ నిర్మాణానికి ఆయన శపథం చేశాడనీ రాశాయి. అయితే షెహబాజ్ తన పథకానికి కాలక్రమణిక ఏదీ చూపలేదు.

భారత్‌ను అధిగమించడం ఒక్కటే కాదట. తన నాయకత్వంలో పాకిస్తాన్ అప్పుల కోసం ప్రపంచ దేశాల ముందు నిలబడ కుండా స్వయం సమృద్ధ ఆర్థికవ్యవస్థ కలిగిన దేశంగా నిర్మాణం కావడం మీద దృష్టి కేంద్రీకరిస్తుందట. అలాగే దేశం అభివృద్ధి వైపు తన ప్రయాణం ఇప్పటికే ప్రారంభించిందని కూడా చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని చూడండి, మేం అధికారంలోకి వచ్చినప్పుడు 40 శాతం ఉంటే, ఇప్పుడు కేవలం 2 శాతానికి పడిపోయిందని ప్రజలని ఉద్దేశించి చెప్పాడు షెహబాజ్. దీనికి అటు పాకిస్తాన్, ఇటు భారత్‌కు చెందిన సామాజిక మాధ్యమాలు తమదైన శైలిలో స్పందించాయి. కొందరు షెహబాజ్ ప్రకటనతో తమకు స్పృహ తప్పినంత పనైందని వ్యాఖ్యానించారు. ఇంకాస్త చురుకుగా ఉండేవాళ్లు, షెహబాజ్‌కి కొత్త పేరు వెతకవలసిందేనని ఎక్స్ ఖాతాలలో పోస్టులు పెట్టారు. కొందరు షెహబాజ్‌కి శ్రమ లేకుండా వాళ్లే కొత్త పేర్లు సూచించారు.

అన్నట్టు ఈ మధ్యనే షెహబాజ్ నోటి నుంచి మళ్లీ శాంతిమంత్రం వచ్చింది. భారత్‌తో శాంతియుత వాతావరణంలో చర్చల జరపాలని పాకిస్తాన్‌కు ఉందట. కశ్మీర్ సహా అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ దేశం ఉవ్విళ్లూరుతున్న దట. అయితే ఈ మాటలన్నీ షెహబాజ్ ఆక్రమిత కశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా ఆ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చెప్పడమే వింత. ★



# 'పవిత్ర జలాలపై అపవిత్ర నివేదికలు'

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రయాగరాజ్ వద్ద మహాకుంభమేళా సమీపంలోని నదీ జలాలు ఆమోదయోగ్యమైన స్థాయిలకు మించి మలసంబంధిత బాక్టీరియాతో కలుషిత మయ్యా యంటూ వచ్చిన వార్తలను గట్టిగా తోసిపుచ్చారు. ఆయన ఫిబ్రవరి 19న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీని ఉద్దేశించి మాట్లాడుతూ అలాంటి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడాన్ని ఖండించారు. ఆయన దాన్ని ప్రపంచంలో అతిపెద్ద ధార్మిక భక్త జనసమూహాన్ని అప్రతిష్టపాల్జేయడానికి జరుగుతున్న ఒక ప్రయత్నమని, సనాతన ధర్మంపైన, గంగా మాతపైన, భారత్‌పైన జరుగుతున్న ఒక దాడి అని అన్నారు. ముఖ్యమంత్రి సభను ఉద్దేశించి మాట్లాడుతూ "మనమిక్కడ చర్చల్లో మునిగితేలుతున్నప్పటికీ ఇప్పటికే 56.20 కోట్లకు పైగా భక్తులు ప్రయాగరాజ్‌లో పవిత్ర స్నానమాచరించారు" అని తెలిపారు.

మహా కుంభమేళా పవిత్రతను కించపరచడానికి అలాంటి ఆధారరహితమైన ఆరోపణలను, నకిలీ వీడియోలను జనబాహుళ్యంలోకి తీసుకువెళు తున్నారని విమర్శిం చారు. మహాకుంభమేళా ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందినది కాదని, అది సమాజానికి చెందినదిగా ఆయన తెలిపారు. దుష్ప్రచారానికి తెర తీశారంటూ విపక్ష నేతలను నిందించారు. కేంద్రీయ కాలుష్య నియంత్రణ మండలి – సీపీసీబీ మహాకుంభమేళా వద్ద అనేక చోట్ల నీటిలో మలసంబంధిత, పూర్తి కొలిఫోమ్ బాక్టీరియా అధిక స్థాయుల్లో ఉన్నాయని పేర్కొంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు(ఎన్‌జీటీ) ఓ నివేదికను సమర్పించడంపై యూపీ సీఎం మండిపడ్డారు. ఆ నివేదిక జనవరి 12, 13 తేదీల్లో జరిపిన పరీక్షల ఆధారంగా రూపొందింది. అక్కడి నీరు తాగడానికి కాదు కదా కనీసం స్నానం చేయడానికి కూడా పనికి రాదని నివేదిక తెలిపింది. మహా కుంభమేళా సందర్భంగా శుద్ధి చేయని మురుగునీటిని గంగ, యమున నదుల్లోకి వదులుతున్నారంటూ ఎన్‌జీటీ సైతం పేర్కొంది. అయితే ఇలాంటి నివేదికలను, వార్తలను సీఎం యోగి ఆదిత్యనాథ్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. ఎప్పటి కప్పుడు నీటి నాణ్యతను పరిశీలిస్తుండగా వచ్చిన డేటా ప్రకారం త్రివేణి సంగమ జలాలు స్నానం

# కుంభమేళా పొడిగింపు లేదు

దిగ్విజయంగా జరుగుతున్న మహాకుంభమేళాను పొడిగిస్తారంటూ వస్తున్న వదంతులను ప్రయాగరాజ్ జిల్లా మేజిస్ట్రేట్ రవీంద్ర మందర్ తోసిపుచ్చారు. పొడిగించాలనే ప్రణాళిక ఏదీ లేదని స్పష్టం చేశారు. అలా వస్తున్న వార్తలు, వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మహాకుంభమేళా శుభప్రదమైన గ్రహాల స్థితిగతులు, ముహూర్తాలు ప్రాతిపదికగా ముందుగా నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ఫిబ్రవరి 26తో సంపూర్ణమవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశానుసారం భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆయన చెప్పారు. అటు ప్రభుత్వం కానీ ఇటు ప్రయాగరాజ్ యంత్రాంగం కానీ మేళాను పొడిగించాలనే ప్రతిపాదన చేసినట్టు వచ్చిన అసత్యపు వార్తలను ఏ మాత్రం నమ్మవద్దని ప్రజలకు జిల్లా మేజిస్ట్రేట్ విజ్ఞప్తి చేశారు.



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మహాకుంభమేళాను 'మృత్యు కుంభ్' అని వ్యాఖ్యానించడాన్ని సాధువులు, ధార్మిక నేతలు తీవ్రంగా ఖండించారు. ఆమె సనాతన ధర్మాన్ని, మహాకుంభమేళా పవిత్రతను అవమానించారని ఆరోపించారు. మమతా బెనర్జీ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

శ్రీ పంచాయతీ అఖాడా మహానిర్వాణి జాతీయ కార్యదర్శి శ్రీ మహంత్ జమునా పురి బెనర్జీ వ్యాఖ్యలను తప్పుపట్టారు. అంతటి గౌరవప్రదమైన హోదాలో ఉన్న వ్యక్తికి అంతటి హేయమైన వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. "ప్రయాగరాజ్ మహాకుంభమేళా ఓ అమృతపర్వం. ఈ ధార్మిక వేడుక గొప్పదనాన్ని యావత్ ప్రపంచం రెప్పకొట్టకుండా వీక్షిస్తోంది. అలాంటి పవిత్రమైన వేడుకపై మమతా బెనర్జీ అమర్యాదకరమైన పదాలను వాడరాదు" అని ఆయన తెలిపారు.

పంచ్ దశనమ్ ఆవాహన్ అఖాడాకు చెందిన ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అరుణ్ గిరి కూడా మమతా బెనర్జీ వ్యాఖ్యలను ఖండించారు. ఆయన మాట్లాడుతూ "పశ్చిమ బెంగాల్ సనాతన ధర్మాన్ని పాటించే వారికి ఓ మృత్యు కూపమైంది. వేలాదిగా హిందువులు అక్కడ ఎన్నికలు జరిగేటప్పుడు హత్యకు గురవుతున్నారు.

చేయడానికి మాత్రమే కాకుండా ఆచమనం చేయడానికి కూడా యోగ్యమైనవని యోగి స్పష్టం చేసారు. ఇదే విషయమై సీఎం మాట్లాడుతూ "సంగమం చుట్టుపక్కల ఉన్న అన్ని పైపులు, కాలువలను సీల్ చేశాం. నీటిని శుద్ధి చేసిన తర్వాతనే వదులుతున్నాం.

ఉత్తరప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి – యూపీపీసీబీ ఎప్పటికప్పుడు నీటి నాణ్యతను పర్యవేక్షిస్తోంది" అని చెప్పారు. విపక్షాలు మరీ ముఖ్యంగా సమాజ్‌వాది పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు అదే పనిగా మహాకుంభమేళాను అవమానిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. సీఎం మాట్లాడుతూ "సనాతన ధర్మానికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం ఓ నేరమైతే అలాంటప్పుడు మా ప్రభుత్వం ఆ నేరాన్ని ఎంతో గర్వంగా చేసుకుంటూ పోతుంది" అని అన్నారు.

**కుంభమేళాతో యూపీకి రూ.3 లక్షల కోట్లు**

మహా కుంభమేళా ఓ ధార్మిక కార్యక్రమం మాత్రమే కాదని ఉత్తర ప్రదేశ్‌కు ఒక కీలకమైన ఆర్థిక చోదక శక్తిగా కూడా వ్యవహరిస్తుందని యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ తెలిపారు. ఫిబ్రవరి 14న లక్నోలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ ఏడాది ప్రయాగరాజ్‌లో కుంభమేళాకు రూ.1,500 కోట్లు ఖర్చు చేసినట్టు ఆయన చెప్పారు. కోట్లాది మంది ప్రజలు పాల్గొంటున్న ఈ మహత్తరమైన ఆధ్యాత్మిక కార్యక్రమం రాష్ట్రంలో పర్యాటకం, వాణిజ్య రంగాలకు ఊతమిస్తుందని తెలిపారు. తద్వారా కుంభమేళా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.3 లక్షల కోట్ల రూపాయలను సమకూరుస్తుందని చెప్పారు. మహాకుంభమేళాకు రూ.4,000 కోట్లు ఎలా ఖర్చు పెడతారంటూ ప్రశ్నించిన విపక్షాలపై సీఎం ధ్వజమెత్తారు. కుంభమేళాకు రూ.1,500 కోట్లు మాత్రమే వెచ్చించామని, మిగిలిన 2,500 కోట్లను ప్రయాగరాజ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఖర్చు చేసినట్టు తెలిపారు. రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయలు తెచ్చిపెడుతున్న కుంభమేళాపై పెట్టిన ఖర్చును ఎలా ప్రశ్నిస్తారని యోగి మండిపడ్డారు.



## యోగి సమర్పించిన సైంటిఫిక్ డేటా:

- సంగమం దగ్గర బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీవోడీ) 3 కన్నా తక్కువగా ఉంది. అది నీరు స్వచ్ఛంగా ఉందని సూచిస్తోంది.
- నీటిలో కలిసిపోయిన ఆక్సిజన్ (డీవో) స్థాయిలు 8 నుంచి 9 మధ్యలో ఉన్నాయి. అది జలచరాల జీవనం కొనసాగింపులో నది సామర్థ్యాన్ని చూపుతోంది.
- ప్రయాగరాజ్‌లో ప్రతి 100 మిల్లీ లీటర్లకు మలసంబంధిత కొలిఫోమ్ స్థాయిలు 2,500 ఎంపీఎన్ కన్నా తక్కువగా ఉన్నాయి. అవి అనుమతించిన పరిమితికి లోబడి ఉన్నాయి.
- ఎన్జీటీ సొంత డేటా ప్రతి 100 మిల్లీ లీటర్లకు మలసంబంధిత వ్యర్థాలు 2,000 ఎంపీఎన్ కన్నా తక్కువగా ఉన్నాయని సూచించింది. ఆ డేటా త్రివేణి సంగమ జలాల్లో తీవ్రమైన మాలిన్యం ఉందంటూ వచ్చిన నివేదికలకు, వార్తలకు పూర్తి విరుద్ధంగా ఉంది.

# 'బెంగాల్ సీఎం క్షమాపణ చెప్పాలి'



లక్షలాది మంది హిందువులను భయభ్రాంతులకు లోను చేసి అక్కడి నుంచి పారిపోయేలా చేస్తున్నారు. మమతా బెనర్జీ ఉత్తరప్రదేశ్ గురించి కలత చెందడానికి బదులుగా ఆమె సొంత రాష్ట్రం మీద దృష్టి పెడితే మంచిది" అని అన్నారు. మహాకుంభ మేళాకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకొని వచ్చి, ఆ ధార్మిక వేడుకను ఓ చరిత్రాత్మక వేడుకగా మార్చారంటూ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అరుణ్ గిరి కొనియాడారు.

నిర్మోహి అని అఖాడా అధ్యక్షుడు మహంత్ రాజేంద్ర దాస్ మమతా బెనర్జీ వ్యాఖ్యలను సనాతన ధర్మంపై దాడిగా విమర్శించారు. ఆయన మాట్లాడుతూ "ప్రయాగరాజ్ కుంభమేళా సనాతన ధర్మాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చింది. సనాతన విలువలను, సంప్రదాయాలను నిత్యం అవమానించే మమతా బెనర్జీ మహాకుంభమేళా గొప్పదనాన్ని చిన్నబుచ్చలేరు. ఆమె అలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా అరవింద్ కేజ్రీవాల్ అడుగుజాడల్లో నడుస్తున్నారు. ఆమెకు కూడా ఆయనకు పట్టిన గతే పడుతుంది" అని అన్నారు.

మహామండలేశ్వర్ ఈశ్వర్ దాస్ మహరాజ్ మమతా బెనర్జీ వ్యాఖ్యలు ఆమె కు ఉన్న సనాతన ధర్మ వ్యతిరేక భావజాలానికి అద్దం పడుతున్నాయని విమర్శించారు. "ఆమె మొదట్నుంచి కూడా సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్నారు. ఆమె పశ్చిమ బెంగాల్‌ను మరో బాంగ్లాదేశ్‌గా మార్చే ఆలోచనలో ఉన్నారు" అని ఆయన ఆరోపించారు. అయోధ్య హనుమాన్ గర్హి దేవస్థానం మహంత్ రాజు దాస్ మమతా బెనర్జీ వ్యాఖ్యలను అత్యంత దురదృష్టకర మైనవిగా పేర్కొన్నారు. ఆమె క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై అఖిలభారతీయ సంత్ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి స్వామి జితేంద్రానంద్ సరస్వతి మాట్లాడుతూ "మహా కుంభమేళా సనాతన సంస్కృతి, విశ్వాసాలకు ఓ నిదర్శనం. యావత్ సాధువులు మమతా బెనర్జీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు" అని అన్నారు. గోవర్ధన్ మఠ్ పూరికి చెందిన స్వామి అధోక్షజానంద్ దేవ్ తీర్థ్ మమతా బెనర్జీకి ప్రయాగరాజ్ మహాకుంభమేళాకు వచ్చి దాని ఆధ్యాత్మిక గొప్పదనాన్ని నేరుగా చూడాల్సిందిగా సలహా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ "50 కోట్ల మందికిపైగా భక్తులు ఈ 'అమృత్ కుంభ్' వద్ద దైవిక అనుభవాలను పొందారు. అంతటి గొప్ప వేడుకను 'మృత్యు కుంభ్' అనడం అత్యంత గర్హనీయం. రాజకీయ నాయకులు ధార్మిక అంశాలపై వ్యాఖ్యలు చేయకుండా ఉండాలి" అని అన్నారు. ★

# మగ తోడు లేకుండానే వచ్చారు..!

మహాకుంభమేళాకు వచ్చిన భక్తుల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నట్టు ప్రొఫెసర్ బద్రీనారాయణ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అర్చనా సింగ్ నేతృత్వంలో గోవింద్ బల్లభ్ పంత్ సోషల్ సైన్స్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ఓ పరిశోధన బృందం తెలిపింది.

తమ పరిశోధనలో భాగంగా ఈ బృందానికి చెందిన సభ్యులు మహాకుంభమేళాకు భక్తులు ప్రవేశించే చోట్లకు, భక్తులు స్నానమాచరించే ఘాట్ల వద్దకు చేరుకొని భక్తజనసందోహంతో వేర్వేరు విషయాలను మాట్లాడటం ద్వారా వారి ప్రవర్తనను, ఆలోచనాధోరణిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించారు. ఈ బృందం చేసిన ప్రాథమిక పరిశోధనలో కుంభమేళాలో పాల్గొనే మహిళా భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగినట్టు గుర్తించారు. మొత్తం వచ్చిన భక్తుల్లో మహిళలు 40 శాతానికిపైగా ఉన్నారు. అలా వచ్చిన మహిళల్లో ఎక్కువ మంది పట్టణ ప్రాంతాలకు చెందినవారు. మహిళా భక్తుల్లో 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఎక్కువగా ఉన్నారు. ఇదే విషయమై డాక్టర్ అర్చనా సింగ్ మాట్లాడుతూ మగతోడు లేకుండా మహిళలు బృందాలు బృందాలుగా కుంభమేళాకు వచ్చారని, అది వారికి చదువు అందుబాటులో రావడం, వారిలో భద్రంగా ఉన్నామనే భావన, మారుతున్న సామాజిక కట్టుబాట్లకు అద్దం పడుతోందని అన్నారు.

గతంలో మహిళలు ఇళ్లలో జరిగే ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే పరిమితమై పోతుండేవారు. కానీ మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా నేడు వారు వెలుపల జరిగే ధార్మిక కార్యక్రమాల్లో కూడా పెద్ద ఎత్తున చురుగ్గా పాల్గొంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సురక్షితమైన వాతావరణం కూడా మహిళల్లో ఈ మార్పుకు దోహదపడింది. మహిళలు స్వతంత్రంగా ప్రయాణించడానికి, మరింత స్వేచ్ఛగా మహా కుంభమేళాలో పాల్గొనడానికి ఊతమిచ్చింది. మహిళల్లో కొత్తగా పుట్టుకొచ్చిన ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛ ధార్మిక సంప్రదాయాల్లో వారి పాత్రకు సరికొత్త రూపాన్ని ఇవ్వడమే కాకుండా విస్తృతమైన సామాజిక, సాంస్కృతిక పటంపై వారి స్థానాన్ని పటిష్టపరిచింది. మహాకుంభమేళాను అధ్యయనం చేసిన 17 సభ్యుల పరిశోధన బృందం ధార్మిక, సామాజిక సంస్థల దృక్కోణంలో సైతం వచ్చిన మార్పును పసిగట్టింది.



# ఖైదీల పవిత్రస్నానం

ఉత్తరప్రదేశ్‌లోని 75 జైళ్లలో దాదాపు 90 వేల మంది ఖైదీలు ఫిబ్రవరి 21, శుక్రవారం ఉదయం త్రివేణి సంగమం వద్ద సేకరించిన జలాన్ని కలిపిన సాధారణ నీటితో పవిత్ర స్నానం చేశారు. అంతకుమునుపు వారు పూజలు చేశారు. ఇదే విషయమై జైళ్ల శాఖా మంత్రి దారాసింగ్ చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖైదీలు పవిత్ర స్నానం చేయడం కోసమని సంగమం వద్ద సేకరించిన జలాన్ని ట్యాంకర్ల ద్వారా జైళ్లకు తరలించామని చెప్పారు. ★

# కుంభమేళాకు 50



ప్రయాగరాజ్‌లో మహాకుంభమేళా వేడుకలు జానకి మాత జన్మస్థలమైన నేపాల్ దేశంలో ఎంతో ఉత్సాహాన్ని నింపాయి. నేపాల్ నుంచి వచ్చిన 50 లక్షలకు మందికి పైగా భక్తులు త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేశారు.

నేపాల్ భక్తులు భగవాన్ శ్రీరామచంద్రుని అత్తగారి ఊరైన జనక్‌పుర్ నుంచి పవిత్రమైన అక్షింతలు, ఇతర పవిత్రమైన ముడుపులు తీసుకొని వచ్చి బడే హనుమాన్ జీకి సమర్పించారు. అక్షయ్ వట్‌ను సందర్శించారు. అదే సమయంలో పవిత్రమైన గంగా నదీ జలాలను, త్రివేణి సంగమ తీరాన పవిత్రమైన మృత్తికను తమ కూడా స్వస్థలానికి తీసుకొని వెళ్లడానికని సేకరించారు. వారు ఆ రెండింటిని కూడా నేపాల్‌లో జరిగే అనేక ధార్మిక కార్యక్రమాల్లో వినియోగిస్తారు.

# తప్పిపోయినవారికి హెల్ప్‌లైన్ 1920

మహాకుంభమేళా 50 కోట్ల మందికిపైగా భక్తుల సందర్శనతో ఓ చరిత్రాత్మక మైలురాయిని నెలకొల్పింది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం మహాకుంభమేళాలో చేపట్టిన ప్రజోపయోగకరమైన చర్యల్లో డిజిటల్ లాస్ట్ అండ్ ఫౌండ్ సెంటర్ల ఏర్పాటు ఎంతగానో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు మహాకుంభ మేళాలో తప్పిపోయిన 20,144 మంది భక్తులు వారి కుటుంబాలను తిరిగి కలుసుకోగలిగారు. అలా కుటుంబాలను చేరినవారిలో మహిళలు ఎక్కువగా ఉన్నారు. పోలీసులు మానవతకు పెద్ద పీట వేస్తున్న ఈ కార్యక్రమంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారు. పోలీసులు దేశంలో వేర్వేరు రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా నేపాల్ నుంచి కుటుంబసమేతంగా ఇక్కడికి వచ్చి తప్పిపోయిన వారిని వారి కుటుంబాలతో కలిపారు.

ఈ కేంద్రాలు జనవరి 28, 29, 30 తేదీల్లో మౌని అమావాస్య అమృత స్నానాన్ని పురస్కరించుకొని మొత్తంగా తప్పిపోయిన 8,725 మంది భక్తులను వారి కుటుంబాలకు చేర్చాయి. అదే విధంగా జనవరి 13,14,15 తేదీల్లో మకర సంక్రాంతి అమృత్ స్నానాన్ని పురస్కరించుకొని 598 మంది భక్తులు వారి కుటుంబాలను తిరిగి చేరుకున్నారు. అలాగే ఈ కేంద్రాలు ఫిబ్రవరి 2,3, 4 తేదీల్లో వసంత పంచమి అమృత్ స్నానాన్ని పురస్కరించుకొని తప్పిపోయిన 813 మంది భక్తులకు వారి కుటుంబాలను కలుసుకోవడంలో సాయపడ్డాయి.

ఇవి కాకుండా సాధారణమైన రోజుల్లో 10 వేల మందికి పైగా భక్తులను వారి కుటుంబాలతో కలపడంలో తోడ్పడ్డాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గతేడాది డిసెంబర్ 7న డిజిటల్ లాస్ట్ అండ్ ఫౌండ్ సెంటర్లను ప్రారంభించారు. సీఎం ఆదేశాలకు లోబడి త్రివేణి సంగమం, ఝూన్సి, అరయిల్, ఫాఫాముపా, 3, 4, 5, 9, 21, 23, 24 సెక్టార్లతో పాటుగా ప్రయాగరాజ్ జంక్షన్ రైల్వే స్టేషన్‌ను కలుపుకొని మొత్తంగా 10 కేంద్రాలను ఏర్పాటు చేసారు.

ఇదే విషయమై బృందంలో సీనియర్ ఫెలో డాక్టర్ నేహా రాయ్ మాట్లాడుతూ అఖాడాలు, ధార్మిక నేతలు ప్రస్తుతం మహిళల పట్ల సానుకూల వైఖరిని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఇది మహిళా భక్తుల్లో సనాతన ధర్మాన్ని అర్థం చేసుకోవడంలో వారి ఆసక్తిని పెంచడానికి దారి తీస్తోంది.

పరిశోధన బృంద సభ్యురాలు డాక్టర్ ప్రీతి యాదవ్ మాట్లాడుతూ అనేక మంది మహిళలు అఖాడాల వద్ద సాధువులు, ధార్మిక నేతలతో మాట్లాడి తమ సందేహాలకు పరిష్కారాలు పొందడంతో పాటుగా వారితో జరిగే చర్చల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. ఇలా ఇరు వర్గాలు వారి ఆలోచనలను ఇచ్చిపుచ్చుకోవడంతో అది అటు మహిళలకు, ఇటు ఆధ్యాత్మిక నేతలకు సనాతన ధర్మం పరిధిని మరింతగా విస్తరింప చేయడంలో సాయపడుతుందని ఆమె చెప్పారు. ★



# లక్షల నేపాల్ భక్తులు



ఇదే విషయమై నేపాల్ టూర్, ట్రావెల్ ఏజెంట్ల సంఘం బంకే చాప్టర్ అధ్యక్షుడు శ్రీరామ్ సిగ్‌దేల్ మాట్లాడుతూ జనక్‌పూర్ నుంచి తీసుకొచ్చిన పవిత్రమైన అక్షింతలను త్రివేణి సంగమం తీరంలో కొలువై బడే హనుమాన్ మందిర్‌లో సమర్పించినట్టు చెప్పారు. నేపాల్ భక్తులు గంగా జలాన్నీ, సంగమ మృత్తికను అమూల్యమైన వారసత్వ సంపదగా భావిస్తారని ఆయన తెలిపారు. అనేక మంది తమ ఇళ్లకు వాటిని తీసుకువెళ్లే ముందు వారి నుదుటికి రాసుకున్నారని చెప్పారు.

మహాకుంభమేళా కోసం ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు భక్తులకు సౌకర్యవంతంగా ఉన్నాయని ఆయన మెచ్చుకున్నారు. అందుకనే నేపాల్ నుంచి భారత్‌లో ప్రయాగరాజ్‌కు తాము అత్యంత సునాయాసంగా చేరుకున్నట్టు చెప్పారు. నేపాల్‌లో జానకి మాత పుట్టింటి నుంచి కొత్త వస్త్రాలు, ఆభరణాలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్, పాత్రలు, ధోతీ-కుర్తా, ఉత్తరీయం లాంటి కానుకలను తీసుకొచ్చినట్టు శ్రీరామ్ సిగ్‌దేల్ తెలిపారు. ఈ కానుకలతో మహాకుంభమేళా ధార్మిక సౌభాగ్యం సుసంపన్నమతుంది.

నేపాల్ నుంచి లక్షలాదిగా భక్తులు ప్రతిరోజూ ప్రయాగరాజ్‌లో త్రివేణి సంగమంలో పవిత్ర స్నానమాచరిస్తున్నారు. తద్వారా మహాకుంభమేళా ఆధ్యాత్మిక తేజస్సును (ఆరా) మరింతగా వృద్ధి చేస్తున్నారు. ప్రయాగరాజ్‌కు వస్తున్న నేపాల్ భక్తులు వారి ఆధ్యాత్మిక యాత్రకు కొనసాగింపుగా అయోధ్యలో బాలరాముని, కాశీలో విశ్వనాథుని సందర్శించుకుంటున్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కృషితో మహాకుంభమేళా ఓ మరపురాని చరిత్రాత్మకమైన సంభవంగా రూపుదిద్దుకుంది. భారత్, నేపాల్ మధ్య ఆధ్యాత్మిక బంధాన్ని మరింత బలోపేతం చేస్తోంది. ★

ఈ కేంద్రాల్లో తప్పిపోయిన వారిని వారి కుటుంబాలతో సాధ్యమైనంత త్వరగా కలపడం కోసమని అత్యంత అధునాతనమైన కృత్రిమ మేధ – ఏఐ ఆధారంగా ముఖాన్ని గుర్తించే టెక్నాలజీ, మెషిన్ లెర్నింగ్, ఒకటి కన్నా ఎక్కువ భాషల వినియోగంతో పాటుగా వేచి ఉండే గదులు, వైద్య సేవలు, మరుగు దొడ్లు, ఇతర అత్యవసర సదుపాయాలను అందు బాటులో ఉంచారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు, పాలనా ధికారులు, యునిసెఫ్‌ను కలుపుకొని పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు ఈ కేంద్రాల నిర్వహణలో చురుగ్గా పాల్గొంటున్నాయి. మహాకుంభ మేళాలో అవసరమైన భక్తులు వారికి దగ్గర్లోని డిజిటల్ లాస్ట్ అండ్ ఫౌండ్ సెంటర్‌ను సందర్శించవచ్చు లేదా అధికారిక హెల్ప్‌లైన్ 1920కు కాల్ చేయవచ్చు. ★



## కథ


అరుగుల మీది ఎండ సుర్రు మంటాంది. జర అటేటు జరిగి ఈతాకులు దగ్గరికి జరుపుకొని కూసున్నది చంద్రమ్మ. ఈతాకుల తోటి సాప అల్లుతాంది. కొత్త పెళ్లికూతురు జడ లెక్క పొడుగ్గా ఉంది. పోయిన వారమే ఒక సాపను అల్లి అటక మీద దాపెట్టింది. ఇది రెండోది. మొఖంల సులుకున్నది. నవ్వు పెదాల మీంచి వాకిట్లకు జాలు కొడుతాంది.

“సోమరాజు వచ్చి పోయినట్టున్నడు.. లేకపోతే ముసల్దాని కళ్లలో  ఆ వెలుగెందుకుంటది?” బాట పొంటి పోవుకుంట పక్కింటి రాముల కిసుక్కుమన్నది.

ఆఠాణ బిల్ల మనవడి చేతుల పెట్టి దాసి పెట్టుకోమన్నది చంద్రమ్మ. తీర్థంలో చిలుకల పేరు కొనుక్కోవచ్చని తనబ్బిల పెట్టుకొని బెల్లం పుట్నాలు బుక్క వట్టిండు గీశిగాడు. నాయనమ్మ సాప అల్లుతాంటే పుట్నాలు బుక్కుడు.. బెల్లం కొరుకుడు ఇదే తంతు. ఉబ్బా గని మల్లిగాడు బుడ్డ జోక్కున్నట్టు..గడికీ తనబ్బి తెర్సుడు..ఆఠాణ బిల్ల జూసుకుని ముర్సుడు. ఇప్పటికే ఇరవై మాట్ల గీశిగాడు అటీటు తిరిగిండు. నాయనమ్మ గీశిగాని యవ్వారం జూసుకుంట ముసిముసిగా నవ్వుకుంటాంది.

“ఏమే.. చంద్రి.. ఎట్లున్నవ్? పానం మంచిగున్నదా!” ఆకు వక్క దౌడ కేసుకుని దొండపండు నోరు తోటి మందలిచ్చుకుంట రాంబాయమ్మ రానే వచ్చింది. ఉప్పోసకు పదిండ్లు తిరిగి ముచ్చట పెట్టందే పొద్దుగూకదాయే..

“ఏదో ఇట్లున్నం. మోకాళ్లు తీపులు దీత్తానయి. దవాఖానకు పోదామంటే కొడుకులకు ఎదురుచూసే బతుకులేనాయే” సాపల్లుకుంటనే సమాధానం జెప్పవట్టింది.



"సోమరాజు వచ్చి పోయినట్టు ఉన్నది కదా!" రెట్టించి అడిగింది.

"అవ్ అక్కా! పెద్దోడు పైసలు మనియార్డర్ జేసిండు. గవ్వి ఇచ్చి పోదామని వచ్చిండు".

"పోరడు చిమ్మిచ్చి పోత్తె వాని వాకిట్ల పడుతది. ఒక్క అడుగు వచ్చి పోతే ఏం బాయె నవ్వ? పోస్ట్ ఆఫీసుల యేసుడు ఏందో! వాని కతేందో! తెల్వకున్నది" రాంబాయమ్మ లోపలున్నదంత బైటేసుకున్నది.

"ఎవరి ఇంటి రామాయణం వాళ్లకు ఉన్నది. వాన్ని అనేం లాభం తీయ్" నశ్యం డబ్బా బొడ్ల సంచి నుంచి బయటికి తీసి రాంబాయమ్మకు గింతిచ్చి రెండు ముక్కుల నిండా దట్టించి ఆ..ఛ్చి. ఆ..ఛ్చి అని రెండు మాట్ల తుమ్మింది. ముక్కు నలుసుకుని, చీరకొంగు తోటి తుడుసుకుని మల్ల సాప అల్లుతనే ఉన్నది చంద్రమ్మ. ఇంకొక పాయ అల్లుతే ఒడిసి పోతది. మాట్లాడుకుంట మాట్లాడు కుంటనే ఎర్రమన్ను తోటి అలికినట్టున్న వాకిలంతా తుప్కు తుప్కు మని ఊంచుకుంట రాంబాయమ్మ సదుగెక్కింది.

"గీశిగాన్ని తీసుకొని ముసలోడు, ముసల్ది పెద్దోని ఇంటికి పోతే గేటు కాడి నుంచే బయటికి పంపించేసిండని ఊరంతా గుప్పుమన్నది.

అత్తా మావ వచ్చి దిగవడిన్రు. ఇంకేమున్నది. అంతా లోకం మీది ముచ్చటేనాయె! ఇంతల తబాదలయ్యింది. కూరాడు కుండ వేరైంది. అత్తమామకు పాడింది పాట ఆడింది ఆట అయిపాయె. ఇగ అయ్యవ్వ ఏం కానొత్తరు?

"ఈరయ్య వుత్తగనే ఊకున్నదానే..రాముల!" రాంబాయమ్మ సుట్టాకు నారదీసుకుంట అడిగింది.

వాడ మీద పులి బతుకు ఈరయ్యది. ఎందుకు ఊకుంటడు? సదువు రాకున్నా దిమాక్ వున్నోడు. లోకం తీరు తెల్శినోడు. సూసిండు సూసిండు కచ్చీర్ల పెట్టిచ్చిండు. అమీన్ సాబ్ "గిదేంది వయా.." అని నాలుగు అచ్చింతలు ఏశిండు. గప్పటి సంది పెద్దోనికి మనసు ఇరిగింది. ఇంటి మొఖం సుత సూడలె. 'ఏందిరా..పెద్దోడా' అని కారటు వేసినప్పుడే ఎవలతోనన్న పదో పరకో పంపిచ్చెటోడు,లేకపోతే లేదు.



# ఉత్త సొంపులు

బండారి రాజ్‌కుమార్

ముసలోని పానం దస్సుమన్నది. మన్ను మన్నుల లేదు. దూరంగా ఉన్న కొడుకు మీదనే పానం పెట్టుకున్నడు. ఇయ్యాల ఇంట్లకు రానీయకుండనే ఎల్ల గొట్టిండని మనాది పెట్టుకున్నడు" వాకిట్ల ఆరబోసిన కందులు నేర్పుకుంట పక్కింటి రాముల రాంబాయమ్మకు పూసగుచ్చినట్టు చెప్పవట్టింది.

పెద్ద కొడుక్కి సర్కారీ కొలువు వచ్చిందని ఎంత సంబురపడ్డరో..అంత దూరమై పాయె. ఉన్నదో,లేన్దో తిని ఇద్దరు పోరగాండ్లను సదువిచ్చిన్లు. పెద్దోని నసీబ్ బాగున్నది. సర్కారీ కొలువొచ్చింది. చిన్నోడింకా డొక్కామొక్కీలు తింటనే బతుకెల్లదీత్తాండు.

"ఈ నా కొడుకులు నౌకరీ రాంగనే అయ్యవ్వలను ఎట్ల మర్చిపోతరో ఏందో.. ?" నొసలు చిట్లించింది రాంబాయమ్మ.

మొదట్ల మంచిగనే వున్నడే ..అవ్వ. అయ్యవ్వలను పానం లెక్కనే సూసుకునేటోడు. పెండ్లైంది. పెండ్లామొచ్చింది. పిల్లలు బుట్టిన్రు. బిడ్డకు ఇంట్ల సవురిత్తానికి కష్టమైతాందని వాని

"కచ్చీర్ల పెట్టిచ్చినా మారలేదానే.." ఈ పాలి రాంబాయమ్మ పొట్లం కట్టినట్టు గౌర మాదిరి సుట్టాకు వడిదిప్పి పట్టుకుని రాముల మొఖం జూసింది.

ఇగ ముసలోనికి వశపడలే. కొడుకులిద్దర్నీ నలుగుట్లకు గుంజిండు. పంచాది పెట్టిచ్చిండు బాంచెద్. పెద్ద మనుషులు 'నెలకు చెరో రెండు వందలు ఇయ్యాలే' అని తీర్మానించిన్రు. తప్పేది లేక పెద్దోడు 'పుట్టిన ఊరిలో బర్కతి వుండదు' అని మనియార్డర్ జేత్తాండు.

"ఊళ్లో వున్న కొడుకు సంగతేంది? వాడన్న మంచిగ సూసుకుంటడా లేదా?" వేలికి సుట్టిన నారుంగురం సుట్టాకుకు తొడిగిచ్చుకుంట ఉండబట్టలేక అడిగింది రాంబాయమ్మ.

" నెలకి ఇంత ఇచ్చేటట్టు పెద్దమనుషులల్ల తీర్మానం అయింది గని చిన్నోడికి ఎల్లినప్పుడే గడికింత చేతుల పెడతడు. నెల తిరిగేసరికి అప్పుడింత అప్పుడింత ముట్టజెప్పుతడు. కండ్ల ముంగట అవుపడుతరు గన్క అంతో ఇంతో అర్సుకుంటరు" రాముల వివరంగా చెప్పుకుంటనే మోదుగాకుల సుట్ట ముట్టిచ్చి గుప్పుగుప్పున పొగ

వదిలింది. రాంబాయమ్మ కండ్లు పొగాకు పొట్టె మీద పడ్డయి. రాములకు తప్పలేదు.

పొవ్వాకు మట్రంగ సుట్టాకుల వెట్టి మిగిలిన పొట్టె వట్టుకుని ఇంటి బాట పట్టిన రాంబాయమ్మ చంద్రమ్మ ఇంటికాడ ఆగి "నీ సాపల అల్లిక జోరుమీదున్న దేమే! ఆదివారం అంగట్ల గిట్ల అమ్ము కొత్తవా ఏంది? నీ అల్లిక సుత నీయంత సక్కదనంగ ఉంటది. గిట్టుబాటు సుత మంచిగనే అయ్యేటట్టున్నదిలే" శాత్రానికి ఓ మాట ఇసిరి నెత్తి మీది కొంగు సదురుకుంట, పెద్ద పెద్ద జంగ లేసుకుంట ముందుకు కదిలింది.

ఒకరి కళ్లలోకి ఒకరు చూసుకున్నప్పుడు నాదాను గాని అరవై ఏండ్ల బతుకు ఇద్దరికీ లీలగా అవుపించింది. ప్రేమను కొసరి కొసరి తినిపించి పెద్ద చేసిన పిల్లలకు బరువైనమని వారి సూపులు మాట్లాడుకుంటానయి. తమ పిచ్చి నిర్ణయం గురించి చంద్రమ్మ ఈరయ్యకు చెప్పడం మొదలు పెట్టింది.



* * *

"ఇప్పటిదాంక లేని ఆలోచన మతిల పడ్డది. ముసలాయన రాంగనే గీ ముచ్చట ముందటేయాలె. ఏమంటడో సూడాలె. ఎవ్వలకు ఎదురు చూడని బతుకు బతుకుదమంటే కాదంటడా!" రకరకాలుగా ఆలోచన జేత్తాంది చంద్రమ్మ.

నిన్నటిదన్క వాళ్ల ఆలోచనలు వేరే తీరుగా వుండె. ఈత సాపలు అల్లిన మతలబే వేరు. ఎవలకు బరువు గావద్దని ఒక్కశిత్తం జేసుకున్నంకనే ఈత సాపల అల్లిక సురువుజేస్రు. రేపు పొద్దున సాప ఖర్చు సుత కన్న బిడ్డల మీద పడొద్దని గట్టిగనే అనుకున్నరు. 'సచ్చి ఎవల సాదించేదున్నది' మతిలవడ్డది. చంద్రమ్మ తెలివిల కొచ్చింది. ఎంత కష్టమొచ్చినా, ఎన్ని కరువులు వచ్చినా ఇద్దరూ కలిసి నిబ్బరంగ దాటొచ్చిన కాలాన్ని యాజ్జేసుకున్నది.

"కలో గంజో తాగి, ఉన్నదో లేనిదో తిని పిల్లలను సాదుకున్నోల్లం. ఇయ్యాల పిల్లలకు కానివాళ్లమైనంత మాత్రాన ఇట్లా చేసుడు పిరికితనమే అయితది. ధీరగ బతకాలె, కొట్లాడి బతకాలె" చంద్రమ్మ గట్టిగ నిర్ణయించుకుంది.

* * *

పిట్టలు గూళ్లు చేరే యాల్లకు ముసలాయన ఇంటికి వచ్చిండు. కాళ్లకు నీళ్లిచ్చింది. ఒత్తు కుండల నీళ్లు జాలాట్ల పెట్టింది. ఉడుకుడుకు నీళ్లు పెయి మీద పోసుకున్నడు. జర నిమ్మలం అనిపించింది. అట్ల అరుగు మీద వొరిగిండు. చంద్రమ్మ కూర పొయ్యిమీదేశి వచ్చి పక్కన కూసున్నది.

ఒకరి కళ్లలోకి ఒకరు చూసుకున్నప్పుడు నాదాను గాని అరవై ఏండ్ల బతుకు ఇద్దరికీ లీలగా అవుపించింది. ప్రేమను కొసరి కొసరి తినిపించి పెద్ద చేసిన పిల్లలకు బరువైనమని వారి సూపులు మాట్లాడుకుంటానయి. తమ పిచ్చి నిర్ణయం గురించి చంద్రమ్మ ఈరయ్యకు చెప్పడం మొదలు పెట్టింది. తన కంటిని కప్పిన మాయపొరలు ఒక్కొక్కటిగా విడివడుతున్నట్టుగ ఈరయ్య అనుభూతి చెందుతున్నడు.

* * *

చంద్రమ్మ వంటింట్లకు నడిచింది.

మసాలా వాసన గుప్పుమని వత్తాంది. కోడి కూర కుతకుత ఉడుకుతాంది. ఓ పక్క అన్నం ఉమొగులుతాంది. గీశిగాడు నిద్రకు ఆసడు. అందుకే వాళ్ల అమ్మ వచ్చి తీసుకుపోయింది. వాడు పిడికిట్ల ఆఠాణ బిల్లను గట్టిగ పట్టుకున్నడు. అప్పటికే రామదాసు పావుశేరు అస్లీ సారా ఇచ్చి పోయిండు. ముసలోడు బాకీ శెల్లగట్టిండు. ముసల్ది ముచ్చట చెపుతోంది. రాంబాయమ్మ మాటల్ని అనువదిస్తూ ఉంది. ముసలోడు సమ్మతిస్తున్నట్టుగా ఊకొడుతూనే తత్వాలు పాడుతున్నడు. మాగి జాము మాయిల్నే చీకటి పడ్డది. ముసలోల్ల ముచ్చట వొడ్తలేదు తీర్తలేదు. ఆమె ఇన్నేండ్ల సాంగత్యాన్ని వరుసబెట్టి కథలు కథలుగా చెబుతాంది.


ఆయన తన్మయత్వంతో అలనాటి తీపి జ్ఞాపకాలని నెమరు వేసుకుంటూ ఊ కొడుతాండు. ఆయన మైమరిచి ఆమె ఔన్నత్యాన్ని పాట అందుకుంటాండు. ఆమె సిగ్గుల మొగ్గై గారాలు పోతోంది. అంత సందడిలో గుడిసెలోకి వెన్నెల ఎట్ల చొరబడ్డదో ఇద్దరూ ఏర్పాటు జేయలే. ఒకరి నవ్వుల్లో ఒకరు కలిసి పొర్లాడుతున్నరు. రాత్రి జాగరణకు కీచురాళ్లు సుత వంత పాడుతున్నట్టనిపించింది. కొంత విసురుగా వీచిన గాలికి అటక మీది ఈత సాపలు రెండూ పెనవేసుకున్నయి. తెల్లారేసరికి ఎండపొడ గుడిసె మీదికొచ్చింది.

* * *

"తాతా.. తాతా" అవుతలి నుండి గీశిగాడు తలుపు మీద దబా దబా బాదుతాండు.

ఈరయ్య గాఢనిద్రలో వున్నడు. లేశి తలుపు తెర్శింది. గీషిగాడు చంద్రమ్మ సంకలజేరిండు.

'గాశారం దక్కువైతే గోశి పామైతదని ఎరుకైంది. కొడుకుల తోటి పోయిన రాజిర్కం మనుమని తోటి వత్తదో ఏందో...' మాటలు మర్లేసుకుంట పాయిరంగ ముద్దాడింది. వాడి నవ్వుల వెలుతురు బతుకు మీద కొత్తగా పరుసుకున్నట్టనిపించింది.




వచ్చేవారం కథ..

**ధీర**

– జి.వి హేమలత శర్మ



ముప్పయ్ ఎనిమిదవ జాతీయ క్రీడల పతకాల పట్టికలో తెలుగు రాష్ట్రాలు వెలవెలబోయాయి. దారుణంగా విఫలమై దొందూదొందే అనిపించుకొన్నాయి. తెలంగాణ 26వ స్థానానికి దిగజారితే..ఆంధ్రప్రదేశ్ 18వ స్థానంతో సరిపెట్టుకొంది.



# జాతీయక్రీడల్లో తెలుగు రాష్ట్రాలు వెలవెల!

దేవభూమి ఉత్తరాఖండ్ ఆతిథ్యంలో జరిగిన 38వ జాతీయక్రీడలు పలు సరికొత్త రికార్డులు, మెరుగైన ప్రమాణాలతో విజయవంతంగా ముగిశాయి. డెహ్రాడూన్ వేదికగా రెండువారాలపాటు సాగిన ఈ క్రీడా సంరంభాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించగా, ముగింపు వేడుకల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**30 జట్లు...10వేల మంది క్రీడాకారులు.....**

దేశంలోని 28 రాష్ట్రాలు, పలు కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు రక్షణ దళాలకు చెందిన జట్లు ఈ క్రీడల్లో పాలుపంచుకొన్నాయి. 30కి పైగా క్రీడాంశాల పురుషుల, మహిళల విభాగాలలో 10 వేల మంది క్రీడాకారులు, అధికారులు పాల్గొనడం ద్వారా పలు సరికొత్త రికార్డులతో అలరించారు.

భారత రక్షణదళాల(సర్వీసెస్ స్పోర్ట్స్ బోర్డు)జట్టు పతకాల పట్టిక అగ్రస్థానంలో నిలిస్తే..రెండు తెలుగు రాష్ట్రాలు అట్టడుగుకు పడిపోయాయి. ఇండియన్ ఒలింపిక్స్‌గా పేరుపొందిన ఈ క్రీడాసంరంభంలో సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ అత్యధిక స్వర్ణ పతకాలతో ఓవరాల్ విజేతగా, అత్యధిక పతకాలు సాధించిన రాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచాయి.

మొత్తం 68 స్వర్ణ, 26 రజత, 27 కాంస్యాలతో సహా 121 పతకాలు సాధించిన సర్వీసెస్ గత ఆరు జాతీయక్రీడల్లో ఐదోసారి పతకాల పట్టిక అగ్ర స్థానంలో నిలవడం ద్వారా సరికొత్త రికార్డు నెలకొల్పింది. 2007, 2011, 2015, 2022 జాతీయక్రీడల చాంపియన్ సర్వీసెస్ జట్టు 2025 క్రీడల్లో సైతం తన ఆధిపత్యాన్ని నిలుపుకోగలిగింది. గత క్రీడల విజేత మహారాష్ట్ర అత్యధికంగా 198 పతకాలు సాధించింది. వాటిలో 54 స్వర్ణ, 71 రజత, 73 కాంస్య పతకాలు ఉన్నాయి.

**చిన్నరాష్ట్రాల పెద్ద విజయాలు...**

అతిచిన్న రాష్ట్రాలలో ఒకటైన హరియాణా మొత్తం 153 పతకాలతో మూడోస్థానంలో నిలిచింది. క్రీడారాష్ట్రంగా పేరుపొందిన దానికి 48 బంగారు, 47 వెండి, 58 కంచు పతకాలు లభించాయి. 34 స్వర్ణ, 18 రజత, 28 కాంస్యాలతో కర్ణాటక నాలుగు, 33 స్వర్ణ, 26 రజత, 23 కాంస్యాలతో మధ్యప్రదేశ్ ఐదు స్థానాలలో, తమిళనాడు 27 స్వర్ణ, 30 రజత, 34 కాంస్యాలతో ఆరు, ఆతిథ్య ఉత్తరాఖండ్ 24 స్వర్ణ, 35 రజత, 43 కాంస్యాలతో ఏడు స్థానాలలో నిలిచాయి. .

పశ్చిమబెంగాల్ 16 స్వర్ణ, 13 రజత, 18 కాంస్యాలతో ఎనిమిదవ స్థానం, 15 స్వర్ణ, 20 రజత, 31 కాంస్యాలతో పంజాబ్ తొమ్మిది, 15 స్వర్ణ, 18 రజత, 29 కాంస్యాలతో ఢిల్లీ 10వ స్థానం సాధించాయి.

**తెలుగు రాష్ట్రాలు ఎందుకిలా?**

పతకాల సాధనలో తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా తమ కంటే చిన్నరాష్ట్రాల ముందు దిగదుడుపుగా మిగిలిపోయాయి. జనాభా, వైశాల్యం, క్రీడామౌలిక సదుపాయాల పరంగా తమకంటే ఎంతో వెనుకబడిన రాష్ట్రాలు పతకాల పట్టికలో మెరుగైన స్థానాలలో నిలిస్తే 5కోట్లకు పైగా జనాభా కలిగిన ఆంధ్రప్రదేశ్ 7 స్వర్ణ, ఒకే ఒక్క రజత, 6 కాంస్యాలతో సహా మొత్తం 14 పతకాలతో 18వ స్థానం సంపాదించింది.

2002 జాతీయక్రీడలు నిర్వహించిన సమయంలో ఆతిథ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రికార్డు స్థాయిలో 94 బంగారు పతకాలతో ఓవరాల్ చాంపియన్ గా నిలిచింది. అయితే..కేరళ వేదికగా ముగిసిన 2015 జాతీయ క్రీడల పతకాల పట్టికలో ఆంధ్రప్రదేశ్ 18వ స్థానంలోనూ, తెలంగాణ 33 పతకాలతో 12 స్థానాలు సాధించడమే కాదు..రెండు రాష్ట్రాలుగా వేరు పడిన తరువాత మరింతగా దిగజారిపోతూ వచ్చాయి.

**26వ స్థానంలో తెలంగాణా....**

దేశంలోనే అత్యాధునిక క్రీడాశిక్షణ సదుపాయాలు కలిగిన రాష్ట్రంగా పేరుపొందిన తెలంగాణా పతకాల పట్టిక 26వ స్థానానికి దిగజారిపోయింది. 212 మంది క్రీడాకారుల బృందంతో 23 క్రీడాంశాలలో పోటీకి దిగి,3 స్వర్ణ, 3 రజత, 12 కాంస్యాలతో గతంలో ఎన్నడూలేని విధంగా పతకాల పట్టిక అట్టడుగు నుంచి 3వ స్థానంలో నిలవడం ఇదే మొదటిసారి. అథ్లెటిక్స్, షూటింగ్, విలువిద్య, బ్యాడ్మింటన్, లాన్ టెన్నిస్, జిమ్నాస్టిక్స్, టేబుల్ టెన్నిస్ అంశాలలో బంగారు పతకాలు సాధనే లక్ష్యంగా బరిలోకి దిగిన తెలంగాణ క్రీడాకారులు సఫలం కాలేకపోయారు. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తరువాత జరిగిన జాతీయ క్రీడల్లో 12, 15 స్థానాలు సాధించినా..ప్రస్తుత జాతీయక్రీడల్లో 26వ స్థానానికి దిగజారటం శోచనీయం.

**జంట స్వర్ణాలతో పరువు దక్కించిన జ్యోతి...**

ఆంధ్రప్రదేశ్ పరుగుల రాణి జ్యోతి యర్రాజీ మహిళల 100 మీటర్ల హర్డిల్స్, 200 మీటర్ల పరుగు అంశాలలో బంగారు పతకాలు సాధించడంతో పాటు మరో అరుదైన ఘనతను సొంతం చేసుకొంది. గుజరాత్ వేదికగా ముగిసిన 36వ, గోవా వేదికగా జరిగిన 37వ జాతీయ క్రీడల పరుగులో స్వర్ణ పతకాలు సాధించిన జ్యోతి ప్రస్తుత జాతీయ క్రీడల్లోనూ బంగారు పతకంతో హ్యాట్రిక్ సాధించింది. వరుసగా మూడు జాతీయ క్రీడల్లో బంగారు పతకాలు సాధించిన తొలి, ఏకైక తెలుగు రాష్ట్రాల అథ్లెట్ గా 25 సంవత్సరాల జ్యోతి చరిత్ర సృష్టించింది.

మొత్తం మీద డెహ్రాడూన్ జాతీయక్రీడలు ఉభయ తెలుగు రాష్ట్రాలకు ఓ చేదుఅనుభవంగా మిగిలిపోతాయి. ★



కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969



# పర
# పట్టుగొమ్మల

**ప్రకృతి, పంచభూతాల సమాహారమే పర్యావరణం. స్వచ్ఛమైన వాయువు, వృక్షాలు, నిర్మలమైన నీటివనరులు, సహజ ఖనిజాలు, మృత్తికలు, లవణాలతో నిండిన సారవంతమైన భూమి కలిపి మానవ మనుగడకు అత్యంత ఉపయోగకరమైన పర్యావరణం అంటాం. మానవాళి సుఖజీవనానికి ఇది చాలా ముఖ్యం. అయితే కొన్ని శతాబ్దాలుగా మానవుడు తన స్వార్థానికి ప్రకృతి వనరులను బలి చేస్తూ, పర్యావరణాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీస్తున్నాడు. ఫలితమే కాలుష్యం, దానితో మానవాళికి వస్తున్న ముప్పు. సుఖానికి అలవాటుపడ్డ మానవుడు ఈ నిజాన్ని గుర్తించి కూడా శాస్త్ర, సాంకేతికతల మోజులో పడి తప్పు దిద్దుకోవడానికి సరియైన ప్రయత్నం చేయట్లేదని అనిపిస్తోంది. రోజురోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, నానాటికీ అడుగంటుతున్న భూగర్భజలాలు, అకాల వర్షాలు, వరదలు, తరిగిపోతున్న వృక్షసంపద, అల్లాడుతున్న వన్యమృగాలు, సునామీలు, కాలుష్యంతో జీవజాలం రోగాలబారిన పడుతున్న వైనం, భూకంపాలు మొదలైన విపరీత పరిణామాలన్నీ ఈ పర్యావరణం క్షీణిస్తున్నదనడానికి నిదర్శనాలు.**

ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ పర్యావరణ పరిరక్షణ ఏజెన్సీ, వివిధ దేశాల పర్యావరణ మంత్రిత్వశాఖలు, స్వతంత్ర సామాజిక సంస్థలు, కేంద్ర, రాష్ట్రాల కాలుష్య నియంత్రణ సంస్థలు లాంటి అనేకం చేస్తున్న ప్రయత్నాలన్నీ పెరుగుతున్న ప్రపంచ జనాభా ఆధునిక జీవన పోకడలు, టెక్నాలజీ వాడకం ముందు పనికి రాకుండా పోతున్నాయి. పర్యావరణ పరిరక్షణోద్యమ మంటే టూకీగా–విచ్చలవిడి పారిశ్రామికీకరణ వల్ల పెరుగుతున్న వాయు, నీటి కాలుష్యం, నగరాల పెరుగుదల, పునరుద్ధరణీయం కాని ఇంధన వనరులను అధికంగా వాడడం, పచ్చదనం క్షీణతకు నిరసన, వీటిని నియంత్రించడానికి /అరికట్టడానికి చేసే ప్రజా ఉద్యమం. పర్యావరణం క్షీణిస్తున్నదన్న సత్యాన్ని 17వ శతాబ్దంలోనే గుర్తించారు. వారిలో స్త్రీలు ముందున్నారు. కొన్ని దశాబ్దాల క్రితమే క్షీణిస్తున్న పర్యావరణం గురించి దేశ విదేశాల్లో మహిళలు ఆందోళన చేపట్టారు. వీరిని మహిళా పర్యావరణ కార్యకర్తలు, మహిళా పర్యావరణోద్యమకారులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8, 2025ని పురస్కరించుకుని దేశ విదేశాల్లో ఉద్యమాలు నడిపిన, ఇంకా చేపడుతున్న మహిళామణులను గురించి గౌరవసూచకంగా చర్చించుకుందాం.

**భారత్‌లో మహిళా పర్యావరణోద్యమకారులు - వారి నిబద్ధత**

**అమృతాదేవి:** ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణోద్యమం మొదట మనదేశంలోనే మొదలైంది. రాజస్థాన్‌లోని కేజ్రాలి అనే గ్రామంలోని బిష్ణోయి హిందువులు భారతదేశంలో మొదటి పర్యావరణ పరిరక్షణోద్యమం చేపట్టారని చరిత్ర చెప్తోంది. వీరు జోధ్‌పూర్ మహారాజా భవంతి కోసం (1720) వృక్షాలను నరికిస్తుంటే సైనికులకు అడ్డుపడి ప్రాణాలు విడిచారు. వీరిలో ప్రముఖురాలు అమృతాబాయి దేవి, ఇంకా ఆమె సహ ఉద్యమకారులు. అందుకే ఈమెను భారతదేశంలో పర్యావరణ పరిరక్షణోద్యమ మాత అని అభివర్ణిస్తారు. దీని ఫలితంగా 19వ శతాబ్దంలో పర్యావరణ హక్కుల నినాదం పుట్టిందని చెప్పవచ్చు. ఇదే 1970 ప్రాంతంలో 'చిప్కో' ఉద్యమంగా రూపొందింది.

**బచనిదేవి :** బచనిదేవి అంటే ప్రకృతి / వృక్ష ప్రేమికులైన వారు ముఖ్యంగా స్త్రీలు నేటి ఉత్తరాఖండ్‌లో కాంట్రాక్టర్లు చెట్లు నరుకుతూంటే చెట్లను కౌగలించుకుని అడ్డుపడడమే 'చిప్కో' ఉద్యమం. చండీప్రసాద్ భట్, సుందర్‌లాల్ బహుగుణ అనే పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారులు ఈ ఉద్యమాన్ని నడిపించారు. వీరి ఉద్దేశం హిమాలయ పర్వత ప్రాంత అడవులలోని వృక్ష సంపదను కాపాడడం. హిందీలో 'చిప్కో' అంటే అంటిపెట్టుకుని ఉండడం. ఈ ఉద్యమం ఫలితంగా ప్రభుత్వ దృక్పథంలో మార్పు వచ్చి అడవుల సంరక్షణకు అనుకూలంగా భారతీయ అటవీ చట్టంలో మార్పులు చేశారు.

**తిమ్మక్క :** కర్ణాటకకు చెందిన ఈమె భర్తతో కలిసి కొద్దిపాటి వ్యవసాయం చేసేది. పర్యావరణాన్ని పరిరక్షించాలని తానొక్కతే 385 చెట్లను జాతీయ రహదారి కిరువైపులా నాలుగు కి.మీ.ల మేర నాటింది. రాష్ట్రమంతటా 8000 చెట్లు నాటిందని సమాచారం. నాటిన చెట్లను పరిరక్షించడానికి సైతం ఆమె ఎంతో శ్రమ పడేవారు. ఈమెను భారతదేశపు 'వృక్షమాత'గా అభివర్ణిస్తారు. ఈమె కృషికి గుర్తుగా భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించింది. ఈమెకు 'నేషనల్ సిటిజెన్ అవార్డు ఆఫ్ ఇండియా' కూడా లభించింది. ఈమె అంతగా చదువుకోలేదు. అయినా పర్యావరణ పరిరక్షణపై శ్రద్ధ కనబరచింది.

**సునీతా నారాయణ్:** ఈమె రచయిత్రి, పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారిణి. ఈమె తన అపారమైన జ్ఞానాన్ని పర్యావరణంలో సకారాత్మకమైన మార్పు తీసుకురావడానికి వినియోగిస్తుంది. 2005లో పద్మశ్రీ అవార్డు గ్రహీత. ఈమెకు వర్షపు నీరు ఒడిసిపట్టడం, నిల్వ చేసుకోవడం ఎలా అనే అంశం మీద చేసిన కృషికీ, సామాజిక నీటివనరుల సంరక్షణ అనే అంశంపై జరిపిన కృషికీ 'ప్రపంచ నీటి బహుమతి' లభించింది. 2009లో రాజాలక్ష్మి అవార్డు, 2020లో ఎడింబరో మోడల్ అవార్డు కూడా వచ్చాయి. సునీతా నారాయణ్‌ను 'పర్యావరణ శాస్త్రమాత' (mother of environmental science)గా కూడా పేర్కొంటారు. సునీత ప్రస్తుతం ఢిల్లీలో సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ అనే స్వయంప్రతిపత్తి గల సంస్థ ముఖ్య అధికారి.

**రషీదా బి, చంపాదేవి శుక్లా:** ఈ మహిళామణులిద్దరూ భోపాల్ గ్యాస్ దుర్ఘటన అనంతరం పర్యావరణ పరిరక్షణోద్యమం చేపట్టిన వారిలో ముఖ్యులు. భోపాల్‌లోని యూనియన్ కార్బయిడ్ ఫ్యాక్టరీలో 1984లో జరిగిన మిథయిల్ ఐసో సైనేట్ గ్యాస్ విడుదలైన దుర్ఘటనలో దాదాపు 20,000 వేల మంది ప్రాణాలు కోల్పోవడం, ఇంకా దాదాపు 1,50,000 మంది వరకు గాయపడడం తెలిసిందే. వారికి పరిహారం ఇప్పించడం కోసం అంతర్జాతీయ స్థాయిలో పోరాటానికి నాంది పలికినవారు ఈ ఇద్దరు



# ...్యావరణానికి ...లు మహిళలు

మహిళామణులేనంటారు. ఈ ఉద్యమంలో వీరి సహచర నారీమణులు తమ నగలు, ఇతర విలువైన వస్తువులు అమ్మి తమ సంఘీభావం చాటుకున్నారు. ఢిల్లీలో వీరు అప్పటి ప్రధానమంత్రికి వినతిపత్రం సమర్పించారు. వీరిద్దరూ 2002లో యూనియన్ కార్బయిడ్ ప్రధాన అధికారి వారెన్ అండర్సన్, ఇతర అధికారులను భారత్‌కు రప్పించి విచారించాలని, బాధితులు, వారి సంతానం ఆరోగ్య సమస్యలను పరిష్కరించాలనీ, మూతపడిన యూనియన్ కార్బయిడ్ సంస్థ లోపల, బయట పూర్తిగా శుభ్రం చేయాలనీ డిమాండ్ చేస్తూ ఢిల్లీలో 19 రోజులు నిరాహార దీక్ష చేశారు. దీనికి అనుబంధంగా భోపాల్‌లో యూనియన్ కార్బయిడ్ ఫ్యాక్టరీ ముందు దాదాపు 1,500 మందితో, 10 ఇతర దేశాలనుంచి వచ్చిన ఉద్యమకారులతో నెలరోజులు ఆందోళన జరిగింది. వీరి కృషికి చంపాదేవి శుక్లాకు 'గోల్డ్‌మాన్ ఎన్విరాన్మెంటల్ ప్రైజ్ విన్నర్ ఫ్రమ్ ఇండియా 2004' అవార్డు లభించింది.

**మనేకాగాంధీ:** మనేకా గాంధీ భారత్‌లో ఓ పేరొందిన పర్యావరణ కార్యకర్త. ఆమె వృక్ష సంపదను పెంపొందించడానికి, వృక్షాలను నాటమని సందేశమిస్తూ ఉంటారు. అందుకే మనేకా గాంధీ ట్రీ పేరిట ఓ ఉద్యమానికి నాంది పలికారు. పర్యావరణ పక్షవాదానికి, హరిత విప్లవ నాయకత్వానికి ఓ శక్తిమంతమైన చిహ్నంగా నిలిచారు. మనేకా గాంధీ కేంద్రంలో పర్యావరణ మంత్రిగా కూడా పనిచేశారు.

**సుగత కుమారి:** ఈమె కేరళలో జన్మించిన పర్యావరణ పరిరక్షణ ఉద్యమ స్ఫూర్తి గల మహిళ. అక్కడి ప్రకృతి సంరక్షణ సమితికి వ్యవస్థాపక కార్యదర్శిగా చాలకాలం పనిచేశారు.

**డా.లుబ్నా సార్వాత్ :** హైదరాబాద్‌కు చెందిన ఈమె ఆర్థికవేత్త, పర్యావరణవేత్త. హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు కబ్జాలకు గురికాకుండా ప్రజల తరపున వాదిస్తుంటారు. భాగ్యనగరంలో అనాదిగా ఉన్న చెరువులు, అవి క్రమంగా కరువైపోతున్న వైనం, వాటిని పరిరక్షించుకోవడానికి ప్రజలకు సూచనలు సలహాలు ఇస్తుంటారు. భాగ్యనగర నీటి పరిరక్షణకై ఈమె చేస్తున్న కృషి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతోంది.

**విదేశాల్లో కూడా మహిళలు పర్యావరణ పరిరక్షణోద్యమాలు చేపట్టారు. వారి వివరాలు:**

**కేట్ సెషన్స్:** కేట్ సెషన్స్ పార్క్ అమెరికాలోని శాండియాగోకు చెందినవారు. ఆమె ఆ పట్టణంలో ఉన్నప్పుడు (1885 ప్రాంతం) చెట్లు అసలు ఉండేవి కావట. ఈమె 30 ఎకరాలలో ఉద్యానవన నర్సరీని ప్రారంభించి అద్దెకు ఇచ్చారు. ఆమె అందుకు ప్రతిఫలంగా ప్రతి ఏటా 100 చెట్లు ఆ స్థలంలో నాటాలనీ, దాంతో పాటు శాండియాగో పట్టణంలో 300 చెట్లు నాటాలని అద్దెకిచ్చిన వారిని కోరారు. అలా ఆ పట్టణంలో వృక్ష సంపద అభివృద్ధి చెంది పట్టణమంతా హరిత వనాలేర్పడ్డాయి. ఆమెకు చెందిన ఆ స్థలాన్ని ఇప్పుడు బాల్బోవా పార్క్ అంటున్నారు. ఆమెను ది మదర్ ఆఫ్ బాల్బోవా పార్క్ అనేవారు.


**మార్జోరీ స్టోన్మాన్ డగ్లస్:** ఈమె అమెరికాలో మియామి (ఫ్లోరిడా) అనే ప్రాంతానికి మారినప్పుడు, అక్కడ ఎవెర్‌గ్లాడ్స్ అనే తడి ప్రాంతాలు ఒక రకమైన పొడవాటి గడ్డితో ఉండేవి. అక్కడివారు వాటిని ఎందుకూ పనికిరానివిగా భావించేవారు. కానీ మార్జోరీ వాటి ప్రయోజనాన్ని గ్రహించారు. వాటిని పరిరక్షించడం కోసమని ఎంతో శ్రమపడి అందర్నీ ఒప్పించారు. ఫలితంగా ఆ గడ్డి వల్ల ఫ్లోరిడాలో స్వచ్ఛమైన నీరు లభించేది. ఆమె 1947లో రాసిన 'ది ఎవెర్‌గ్లాడ్స్-రివర్ ఆఫ్ గ్రాస్' పుస్తకంలో ప్రపంచంలో మరెక్కడా ఎవెర్‌గ్లాడ్స్ లేవని పేర్కొన్నారు. ఆమె ఉద్యమించకపోతే ఎవెర్‌గ్లాడ్స్ గడ్డి అంతరించిపోయి ఉండేది. బహుశా ఫ్లోరిడాకు శుభ్రమైన నీరు సహజంగా దొరికేది కాదు.

**మార్గరెట్ థామస్ మ్యూరీ :** ఈమె తన భర్తతో కలిసి సుమారు 40 ఏళ్లు అలస్కాలో, వాయోమింగ్‌లో అడవిప్రాంతాలను అధ్యయనం చేసిన ప్రకృతి ప్రేమికురాలు. 1956లో ఈమె తన భర్త సహకారంతో అలస్కాలో అంతరించి పోతున్న ప్రాకృతిక వనాలను పరిరక్షించే ఉద్యమం మొదలు పెట్టారు. అమెరికా సుప్రీం కోర్ట్ జడ్జి సహాయంతో అప్పటి అమెరికా అధ్యక్షుడు డ్వైట్ ఐసెన్ హోవర్‌ను ఒప్పించి 8 మిలియన్ ఎకరాల భూమిని అడవులు పెంచడానికి కేటాయించేటట్లు చేసారు. అవి ఈనాడు 100 మిలియన్ ఎకరాలుగా వృద్ధి చెందాయి. ఈ కృషికి సియర్రా క్లబ్, అరణ్యాల సొసైటీ ఈమెను 'గ్రాండ్ మదర్ ఆఫ్ కన్సర్వేషన్ మూమెంట్' అని ప్రశంసించారు.

**రాచెల్ కార్సన్ :** రాచెల్ కార్సన్ సముద్ర జీవశాస్త్ర నిపుణురాలు. ఈమె పంటలపై రసాయన కీటకనాశినులను విచక్షణారహితంగా వాడడాన్ని వ్యతిరేకించారు. దీన్ని నిరోధించడానికి ఉద్యమాన్ని మొదలుపెట్టారు. ఈమె 1962లో 'సైలెంట్ స్ప్రింగ్' అనే పుస్తకం రాశారు. దీనికి రసాయన పరిశ్రమ వర్గాల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కార్సన్ మరణానంతరం సైతం ఆమె రాసిన పుస్తక ప్రభావంతో సమాజంలో అన్ని వర్గాల వారూ పర్యావరణ కాలుష్యాన్ని వ్యతిరేకించసాగారు. ఫలితంగా సంయుక్త రాష్ట్రాల పర్యావరణ పరిరక్షణ ఏజెన్సీ – యూఎస్‌యీపీఏ ఏర్పడింది. డీడీటీ అనే రసాయనం వాడకం నిలిచిపోయింది.

**వాంగారి మాతాయి:** ఈమె కెన్యా మహిళ. అమెరికాలో చదువుకుని 1960 ప్రాంతంలో కెన్యాకు తిరిగి వచ్చారు. స్వదేశంలో జరుగుతున్న పర్యావణ విధ్వంసాన్ని ఆపడానికీ, మహిళల హక్కుల కోసం హరితహార ఉద్యమాన్ని మొదలు పెట్టారు. ఆమె చెట్లు లేని ప్రదేశాల్లో మొక్కలు నాటే అంశంపై 30,000 మంది మహిళలకు శిక్షణనిచ్చారు. వారితో 5 కోట్ల 10 లక్షల మొక్కలను నాటించారు. ఆ విధంగా ఆమె వారికి జీవనోపాధి చూపారు. ఆమె పర్యావరణ పరిరక్షణకు, మహిళా సాధికారతకు చేసిన కృషికి గుర్తింపుగా 2004 నోబెల్ శాంతి పురస్కారం దక్కింది. నోబెల్ పురస్కారాన్ని అందుకున్న మొదటి ఆఫ్రికన్ మహిళగా వాంగారి మాతాయి నిలిచారు.

ఇవి మహిళల సాధించిన విజయాల్లో కొన్ని మాత్రమే. ఇలా ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టి, ఎన్నో వ్యతిరేకతలను అధిగమిస్తూ కృషి చేసిన, ఇప్పటికీ చేస్తున్న మహిళామణులందర్నీ ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హృదయపూర్వకంగా అభినందిద్దాం.



మహావాది రామకృష్ణ

తెలుసుకుందాం

## అమరలింగేశ్వర స్వామి - దైద



గుంటూరు జిల్లా గురజాల నుంచి 12 కిలోమీటర్ల దూరంలో గల దైద గ్రామంలో ఈ ఆలయం వెలిసింది. అమరలింగేశ్వరుడు ఉత్తరవాహినిగా ప్రవహించే కృష్ణానది ఒడ్డున ప్రకృతి సిద్ధమైన బిలం (గుహ)లో కొలువై ఉన్నారు. ఈ కొండ గుహలో గల ఆలయంలో కొన్ని వందల సంవత్సరాల క్రితం శివుడు స్వయంభువుగా శివలింగం రూపంలో వెలసి భక్తుల నీరాజనాలను అందుకుంటు న్నారు. ఈ బిలాన్ని అగస్త్య మహర్షి తపస్సు కోసం ఉపయోగించారని ఇక్కడివారు చెపుతారు. కార్తీకమాసం, ప్రతి సోమవారం భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారు.

## కథ | తెలివైన కుందేళ్లు!



అనగనగా ఒక అడవిలో ఒక గ్రద్ద ఉండేది. అది ఎప్పుడూ ఎదుటి వారిని బాధపెట్టే పనులు చేసేది. పక్షుల గూళ్ల నుంచి గుడ్లను కిందపడేసేది. దానితో గుడ్లన్నీ పగిలిపోయేవి. చిన్న జంతువులైన ఉడుతలు, కుందేళ్లు, ఎలుకలు మొదలైన వాటి పిల్లలను ఎత్తుకుపోయి ఎక్కడెక్కడో దాచేసేది. గ్రద్ద చేష్టలకు పక్షులు, జంతువులు చాలా బాధపడేవి.

అదే అడవిలో ఒక కుందేళ్ల జంట ఉండేది. కొన్నిరోజుల తరువాత వాటికి చాలా అందమైన బుజ్జి బుజ్జి పిల్లలు పుట్టాయి. వాటిని చూసుకుని కుందేళ్ల జంట కొద్దిసేపు సంతోషించినా గ్రద్ద గుర్తుకు వచ్చి దిగులుపడ్డాయి. పిల్లలను గ్రద్ద కంటబడకుండా జాగ్రత్తగా పెంచుకోసాగాయి.

కానీ ఒకరోజు మాయదారి గ్రద్ద కుందేలు పిల్లల్ని చూడనే చూసింది. అంతే వాటిని ఎత్తుకుపోయి ఒక్క గుహలో దాచింది.

కుందేళ్లు తమ పిల్లల కోసం అడవంతా వెతికాయి. గ్రద్ద కుందేలు పిల్లల్ని ఎత్తుకుపోవడం చూసిన ఒక ఉడుత ఆ విషయం కుందేళ్లతో చెప్పింది. వెంటనే కుందేళ్లు గ్రద్ద దగ్గరకు పరిగెత్తాయి.

"గ్రద్దతో.. దయచేసి మా పిల్లలు ఎక్కడున్నాయో చెప్పు" అంటూ ప్రాధేయపడ్డాయి.

"మీ పిల్లల గురించి నాకేం తెలుసు? కనీసం నేను చూడనైనా చూడలేదు" అంటూ నిర్లక్ష్యంగా జవాబు చెప్పింది గ్రద్ధ.

కుందేళ్లకు చాలా కోపం వచ్చింది. గ్రద్ధకి

## పద్యం



**మిరెము గింజ చూడ మీఁద నల్లగనుండు**
**కొటికి చూడ లోనఁజుఱు మనును**
**సజ్జనులగువారి సార మిట్లుండురా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**భావం :** మిరియము గింజ పైకి చూచినచో నల్లగా యున్ననూ, కొరికి చూచినచో కారంగా, మంటగా ఉండును. ఆ విధంగానే మంచివాడు పైకి చూచుటకు అలంకారములు లేకపోయినసూ, లోపల హృదయమునందు మేధాసంపత్తి నిండియుండును అని భావం.

## శ్లోకం



**అకర్తవ్యం నకర్తవ్యం**
**ప్రాణైః కంఠగతైరపి**
**కర్తవ్యమేవ కర్తవ్యం**
**ప్రాణైః కంఠగతైరపి**

**భావం :** ప్రాణాలు పోతున్నా సరే చేయకూడని పని చేయరాదు. కొనఊపిరి ఉన్నంతవరకు చేయవలసిన కర్తవ్యాన్ని (పనిని) నిర్వర్తించవలసిందే.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| డబ్ల్యూహెచ్ఓ | లండన్ |
| ఐఎంఎఫ్ | జెనీవా |
| యూనెస్కో | వాషింగ్టన్ |
| ఐఎంఓ | జెనీవా |
| డబ్ల్యూటీఓ | పారిస్ |

జవాబులు : డబ్ల్యూహెచ్ఓ–జెనీవా; ఐఎంఎఫ్–వాషింగ్టన్; యునెస్కో–పారిస్; ఐఎంఓ–లండన్; డబ్ల్యూటీఓ–జెనీవా.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### రామస్వామి అయ్యర్ కృష్ణమూర్తి



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. 1899 సెప్టెంబరు 9న తమిళనాడులో జన్మించారు. ప్రముఖ రచయిత, జర్నలిస్టు. "కల్కి" పేరుతో అనేక రచనలు చేశారు. పాఠశాల విద్యను పూర్తి చేసిన తరువాత 1921లో మహాత్మా గాంధీ ఆధ్వర్యంలో జరుగుతున్న సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. ఉద్యమంలో భాగంగా 1931లో ఆరు నెలల పాటు జైలు శిక్ష అనుభవించారు. 1954 డిసెంబరు 5న మరణించారు.

## జనరల్ నాలెడ్జ్

1. జాతీయ సైన్స్ దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
2. ఢిల్లీ కొత్త సీఎంగా ఎవరు ప్రమాణ స్వీకారం చేశారు?
3. నరాల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏమంటారు?

జవాబులు : 1. ఫిబ్రవరి 28; 2. రేఖా గుప్తా;
3. న్యూరాలజీ.



బుద్ధి చెప్పి తమ పిల్లల్ని కాపాడుకోవాలనుకున్నాయి. వాటికి ఒక ఉపాయం తట్టింది. వెంటనే ఆ చుట్టుపక్కల పడి ఉన్న ఎండుటాకులను, పుల్లలను పోగుచేశాయి. వాటిని గ్రద్ద నివాసం ఉంటున్న చెట్టు మొదలు చుట్టూ పోసి నిప్పు అంటించాయి. ఆ చెట్టు కొమ్మ మీద గ్రద్ద గూడు ఉంది. అందులో గ్రద్ద పిల్లలు ఉన్నాయి. అవి ఆ మంట వేడిని తట్టుకోలేక గట్టిగా కేకలు వేస్తూ అరుస్తాయి.

"అయ్యో! అయ్యో! పిల్లలు చచ్చిపోతాయి. ఆర్పేయండి" అంటూ బాధగా కుందేళ్లను బ్రతిమిలాడసాగింది గ్రద్ధ.

"చూశావా! పిల్లలకు ఏదైనా అయితే తల్లి మనసు ఎలా గిలగిలలాడుతుందో అందరి కడుపుతీపి ఒకేలా ఉంటుంది. మా పిల్లల్ని మాకు తిరిగి ఇచ్చేయి, లేదా నీ పిల్లలు మాడి మసైపోతాయి" అన్నాయి.

ఆ సంఘటనతో గ్రద్దకు బాగా బుద్ధి వచ్చింది. వెంటనే కుందేలు పిల్లల్ని ఇచ్చేసింది. అప్పటి నుంచి ఇతరుల జోలికి వెళ్లడం మానేసింది. ★

## మెదడుకు మేత

**వెలుతురులో నీతోటే ఉంటుంది. చీకటిలో తప్పించుకుపోతోంది.. ఏమిటది?**

జవాబు : నీడ

## మంచిమాట

**దురలవాట్లు మొదట్లో సాలెగూళ్లు, ఆపై ఇనుప గొలుసులు.**



# వారఫలాలు

**03-09 మార్చి 2025**




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

విచిత్ర సంఘటనలు ఎదురవుతాయి. రాబడి మరింత ఉత్సాహాన్నిస్తుంది. భూములు, స్థలాలు కొనుగోలు చేస్తారు. నిరుద్యోగుల చిరకాల స్వప్నం నెరవేరుతుంది. వ్యాపారాలలో పెట్టుబడులు మరింతగా సమకూరతాయి. ఉద్యోగాలలో ఒడిదుడుకులు అధిగమిస్తారు. పారిశ్రామికవర్గాలకు విదేశీపర్యటనలు. రచయితలు,క్రీడాకారులకు ఉత్సాహంగా ఉంటుంది. 3,4 తేదీల్లో వ్యయ ప్రయాసలు. మానసిక అశాంతి. శివపంచాక్షరి పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

కొత్త వ్యక్తులు పరిచయం సంతోషం కలిగిస్తుంది. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. నిరుద్యోగుల కలలు ఫలిస్తాయి. వ్యాపారాలలో ఆశించిన లాభాలు అందుతాయి. ఉద్యోగాలలో గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తాయి. కళారంగం వారికి ఊహించని అవకాశాలు లభిస్తాయి. వైద్యులు, క్రీడాకారులకు శుభవర్తమానాలు. 7,8 తేదీల్లో బంధువిరోధాలు. కుటుంబంలో ఒత్తిడులు. గురు దత్తాత్రేయ స్తోత్రాల పఠనం ఉత్తమం.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులు, మిత్రులతో కొన్ని వివాదాలు తీరి ఊపిరిపీల్చుకుంటారు. పరిచయాలు మరింత పెరుగుతాయి. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారాలలో లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు. వ్యవసాయదారులు, రచయితలకు అనుకూల సమాచారం. 6,7 తేదీల్లో మానసిక ఆందోళన. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం వద్దు. కాలభైరవాష్టకం పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

కొత్త కార్యక్రమాలు చేపడతారు. అదనపు ఆదాయం సమకూరి ఉత్సాహంగా గడుపుతారు. విద్యార్థులు కోరుకున్న అవకాశాలు దక్కించుకుం టారు. ఆలయాలు సందర్శిస్తారు.

ప్రముఖులతో పరిచయాలు. ఉద్యోగాలలో అనుకూల వాతావరణం. పారిశ్రామిక వేత్తలకు విదేశీ పర్యటనలు. వైద్యులు, సాంకేతిక వర్గాల యత్నాలు. 8,9 తేదీలలో వ్యయ ప్రయాసలు. ఖర్చులు అధికం. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

కొత్త కార్యక్రమాలు సమయానికి పూర్తి చేస్తారు. మిత్రులు మరింత సహాయపడతారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. గత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగు. బంధువుల సలహాలతో కొత్త నిర్ణయాలు. కళారంగం వారికి పురస్కారాలు. రచయితలు, క్రీడాకారులు మరింత పేరు. 3,4 తేదీల్లో మనశ్శాంతి లోపిస్తుంది. అనారోగ్యం. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఆస్తి తగాదాలు తీరి లాభం పొందుతారు. పరిచయాలు మరింత పెరుగుతాయి. వ్యాపారాలలో లాభాలు అందుతాయి. ఉద్యోగాలలో మీ ఊహలు నిజం కాగల అవకాశం. కళారంగం వారికి సన్మానయోగం. వైద్యులు, సాంకేతిక వర్గాల కృషి ఎట్టకేలకు ఫలిస్తుంది. 5,6 తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆరోగ్యసమస్యలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

కొన్ని ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు. కార్యక్రమాలలో అవాంతరాలు తొలగుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులతో లాభాలు. ఉద్యోగాలలో సంతోషకరమైన సమాచారం అందుతుంది. పారిశ్రామికవర్గాలకు ఆహ్వానాలు రాగలవు. వ్యవసాయదారులకు మరిన్ని పెట్టుబడులు సమకూరతాయి. 7,8 తేదీలలో బంధు విరోధాలు. అనారోగ్యం. శ్రమాధిక్యం. విష్ణుధ్యానం చేయండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. యత్న కార్యసిద్ధి. కీలక సమావేశాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు నేర్పుగా పరిష్కరించు కుంటారు. ఉద్యోగాలలో కీలకమార్పులు ఉండవచ్చు. రాజకీయ వర్గాలకు శ్రమానంతరం ఫలితం దక్కు తుంది. రచయితలకు కొత్త అవకాశాలు రావచ్చు. 4,5 తేదీల్లో అనుకోని ఖర్చులు పెరుగుతాయి. ఆరోగ్యం కొంత ఇబ్బందిగా మారతారు. ఈశ్వరారాధన మంచిది.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

అదనపు రాబడి లభించి ఉత్సాహంగా గడుపుతారు. వాహనయోగం. ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం చాలావరకూ తగ్గవచ్చు. రాజకీయవర్గాలకు శుభవార్తలు అందుతాయి. క్రీడాకారులు, సాంకేతిక వర్గాలకు అంచనాలు నిజమవుతాయి. 3,4 తేదీల్లో లేనిపోని ఖర్చులు. కుటుంబసమస్యలు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఆదాయం మెరుగుపడుతుంది. వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. శత్రువులు కూడా మిత్రులుగా మారి సహకరిస్తారు. వ్యాపారాలలో ఆశించిన లాభాలు. ఉద్యోగులకు విధి నిర్వహణలో ప్రశాంతత. కళారంగం వారికి సంతోషకరమైన సమాచారం. రచయితలు, వైద్యులకు ముఖ్య సమాచారం. 6,7 తేదీల్లో ఖర్చులు. మానసిక ఆందోళన. స్వల్ప అనారోగ్యం. నవగ్రహస్తోత్రాలు పఠనం ఉత్తమం.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

అనుకున్న ఆదాయం సమకూరక ఇబ్బంది తప్పదు. దూరపు బంధువులను కలుసుకుంటారు. వ్యాపార లావాదేవీలు స్వల్పంగానే లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు మరింత పెరుగుతాయి. పారిశ్రామికవర్గాలకు సమస్యలు ఎదురవుతాయి. వ్యవసాయదారులు, వైద్యులకు కొన్ని ఇబ్బందులు తప్పవు. 5,6 తేదీలలో శుభవార్తలు. వాహనయోగం. దేవీఖడ్గమాల పఠించండి..

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. కుటుంబంలో శుభకార్యాల గురించి చర్చలు. ఇతరుల విషయాలలో అతిగా జోక్యం వద్దు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపార లావాదేవీలు పుంజుకుంటాయి. ఉద్యోగులకు చిక్కులు తొలగుతాయి. పారిశ్రామికవర్గాలకు ఆహ్వానాలు అందుతాయి. క్రీడాకారులు, రచయితల యత్నాలు సఫలం. 8,9 తేదీలలో ఖర్చులు తప్పవు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. దుర్గాదేవిని స్మరించండి..

నిర్వహణ : పోపూరి విశ్వనాథ్ 9133197111

# పదరసం - 503

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | ■ | ■ | 4 | ■ |
| | ■ | | ■ | | ■ | 5 | 6 | | 7 |
| 8 | | | ■ | | ■ | ■ | | ■ | |
| | ■ | ■ | 9 | | 10 | | | ■ | |
| 11 | 12 | | | ■ | | ■ | 13 | 14 | |
| ■ | | ■ | 15 | | | ■ | ■ | | ■ |
| 16 | | | | ■ | ■ | 17 | 18 | | 19 |
| | ■ | ■ | 20 | | 21 | ■ | | ■ | |
| 22 | | 23 | | ■ | 24 | | | 25 | ■ |
| | ■ | | ■ | 26 | | ■ | ■ | 27 | |

## ఆధారాలు

**అడ్డం**

1) పరమశివుని మహా పర్వదినం (6)
5) ఇంద్రుని ఏనుగు (4)
8) మంచు (3)
9) సాధారణంగా పిల్లలకు కథలు చెప్పేటప్పుడు ఇలా మొదలెడతారు (5)
11) జ్ఞానోదయంలాంటిది అచ్చ తెలుగులో(4)
13) అప్పు, బాకీ తిరగబడింది (3)
15) పైపూతగా రాసే మందు (3)
16) సూచన సరిగాలేదు (4)
17) ఒక వస్తువు / పనికోసం మొహమాటం లేకుండా తీవ్రంగా ప్రయత్నించడం (వాడుకభాషలో) (4)
20) పద్ధతి, సరళి (3)
22) ఒకరికొకరు సరిపోతే ఇలా అంటారు(4)
24) బతికుంటే దీనిని తినొచ్చని సామెత (4)
26) ఒక విషయంపై అభిరుచి, ఆసక్తి (2)
27) తిరగబడ్డ నక్షత్రం (2)

**నిలువు**

1) గొప్ప ఉదాహరణ/మాదిరిలాంటిది (5)
2) ఈ రుతువులో చెట్ల ఆకులు రాలిపోతాయి (3)
3) తలక్రిందులైన ప్రముఖ జలపాతం (4)
4) నూకల లాంటివాటితో చేసిన పలుచని గంజి (2)
6) కొంటెవాడు, తుంటరి (4)
7) (పైకి) ఎక్కువ మోహమాటపెట్టడం, వత్తిడిచేయడం (4)
9) .... అధికసంపన్నుడు అని నానుడి (6)
10) ఆకాశం (3)
12) మంచాలను ఎక్కువగా దీనితో అల్లుతారు (3)
14) గస్తీ (3)
16) అసాధ్యుడు, కఠినుడు, చతురుడు (4)
18) క్షేమం (3)
19) ప్రసన్నత, పైకి తేరుకున్నది (పైకే వచ్చింది) (2)
21) పటాపంచలైన సోమరితనం (3)
23) బిచ్చగాని చేతిలోని సంచీలాంటి మూట (2)
25) విశ్వాసంగల పెంపుడు జంతువు (2)

## పదరసం - 502 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| వ్య[1] | స | నం[2] | ■ | న్ను[3] | ■ | క[4] | ళ | వె[5] | ళ |
| వ | ■ | మా[6] | దా | క | వ | ళం | ■ | న్నె | ■ |
| హ[7] | ర | వ | ■ | త | ■ | కం[8] | క[9] | ల | డ[10] |
| రం | ■ | అ[11] | ప[12] | సం | తి[13] | ■ | ల | ■ | పీ |
| ■ | పు[14] | ■ | ద్దె | ■ | ర[15] | చ్చ | బం | డ | ■ |
| రం[16] | చ్చ | ప్ప | ని | ■ | గ | ■ | ద | ■ | పి[17] |
| ■ | కా | ■ | మి[18] | డి | లి | చ[19] | ■ | చ[20] | ల్ల |
| ■ | య[21] | వి[22] | ది | ■ | ■ | న | ■ | ■ | న |
| జ[23] | ■ | యో | ■ | బ్ర[24] | హ్మ | ర | థం[25] | ■ | గ్రో |
| ప్ర[26] | యా | గ | రా | జ్ | ■ | ■ | ప[27] | ల్ల | వి |




ఫిబ్రవరి మూడోవారంలో తెలుగులో ఐదు చిత్రాలు విడుదలయ్యాయి. అందులో రెండు తమిళ డబ్బింగ్ సినిమాలు కాగా మిగిలిన మూడు స్ట్రయిట్ సినిమాలు. ఇందులో తెలుగు సినిమాలైన 'బాపు', 'రామం రాఘవం' లోని కోర్ పాయింట్ ఒక్కటే కావడం విశేషం. అయినవారినే మట్టుబెట్టాలని చూసే అంశంతో ఈ కథలు తెరకెక్కాయి. ఈ సినిమాల పతాక సన్నివేశంలో మానవీయ కోణాన్ని దర్శకులు అద్దినా... అవి ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేకపోయాయి.




# ఒకే కథాంశంతో ఒకే రోజు రెండు చిత్రాలు!

నటుడు బ్రహ్మాజీ కథానాయకుడిగా రూపుదిద్దుకున్న 'బాపు' తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన ఓ రైతు కడగండ్ల కథ. కష్టనష్టాలను ఓర్చుకుని పొలాన్ని సాగు చేసే మల్లయ్య ఈసారి తాను వేసిన పత్తిపంట బాగా పండటంతో అప్పులన్నీ తీరిపోతాయని భావిస్తాడు. అద్దె ఆటో నడుపుకునే కొడుక్కి సొంత ఆటోను కొనివ్వాలని, కూతురును పై చదువుల కోసం పట్టణం పంపాలని అనుకుంటాడు. కానీ కొడుకు నిర్లక్ష్యంతో పండిన పత్తి మొత్తం వర్షంలో తడిచిపోతుంది. దాంతో అప్పుల వాళ్ల ఒత్తిడి భరించలేక ఆత్మహత్య చేసుకోవాలనుకుంటాడు.

తద్వారా ప్రభుత్వం ఇచ్చే సాయంతో కుటుంబం గట్టెక్కుతుందని భావిస్తాడు. అతను చనిపోతే... తామంతా అనాథలమైపోతామని భావించి, భార్య అతనికి వేరే సలహా ఇస్తుంది. ఆ సలహాను మల్లయ్య పాటించాడా లేదా అతను వెనకడుగు వేస్తే మొత్తం కుటుంబమే అందుకు ఎలా సిద్ధపడింది? దాని పర్యవసానం ఏమిటనేది 'బాపు' కథ.

దాదాపు ఇదే పాయింట్‌తో 'రామం రాఘవం' సినిమా రూపుదిద్దుకుంది. నటుడు ధనరాజ్ తొలిసారి మెగాఫోన్ చేతిలోకి తీసుకుని, ఈ సినిమాను డైరెక్ట్ చేశాడు. అతనే హీరో కూడా. ప్రభుత్వ ఉద్యోగి అయిన రామం కొడుకు రాఘవ. తండ్రి నిజాయతీకి మారుపేరు. ఒక్క పైసా లంచం తీసుకోడు. కానీ కొడుకు రాఘవకు కష్టపడకుండా డబ్బులు సంపాదించాలనే కోరిక. దానికితోడు కొంత వ్యసనాలకు బానిస అవుతాడు. వ్యాపారం చేసుకోమని తండ్రి ఇచ్చిన ఐదు లక్షలను సైతం క్రికెట్ బెట్టింగ్‌లో పెట్టి పోగొట్టుకుంటాడు. పెట్రోల్ బంక్‌లో పనికి పెడితే అక్కడ కూడా మోసం చేసి కష్టాల్లో కూరుకుపోతాడు. తండ్రిని చంపేస్తేనే తన కష్టాలు తీరుతాయనే తీవ్రమైన ఆలోచనలు చేస్తాడు. అందుకోసం ఓ స్నేహితుడితో కలిసి పథకరచన చేస్తాడు. తండ్రినే తుద ముట్టించాలని భావించిన రాఘవ చివరకు ఏం చేశాడు? అతనికి కనువిప్పు ఎలా కలిగింది? అనేది మిగతా కథ.

పై రెండు సినిమాల్లోని కోర్ పాయింట్ ఒక్కటే. తండ్రిని చంపేయడం వల్ల తమ కష్టాలు తీరతాయని కొడుకు భావించడం. కాకపోతే ఆ కుటుంబాల నేపథ్యంలో కొంత తేడా ఉంది. అలానే వాళ్లకు వచ్చిన కష్టాలలో కొంత వ్యత్యాసం ఉంది. కానీ నిస్సహాయతతోనో, స్వార్థంతోనో ఆ పనికి అయిన వాళ్ళే సిద్ధపడతారు. ఆస్తికోసం తండ్రిని హతమార్చిన కొడుకు, కొడుకు నిరాదరణతో తనువు చాలించిన తల్లి అనే వార్తలు పేపర్లలో ఏదో ఒక మూల మనకు అప్పుడప్పుడూ కనిపిస్తూనే ఉంటాయి. కానీ అలాంటి సంఘటనలే రెండున్నర గంటల సినిమాగా వెండితెర మీద కనిపించేసరికి వాటిని జీర్ణించుకోవడం కష్టంగా ఉంటుంది.

సినిమా చివరిలో సదరు వ్యక్తులు పశ్చాత్తాపానికి గురైనట్టు చూపించినా... సినిమా చూస్తున్నంత సేపు ఏదో తెలియని అసహనం ప్రేక్షకులను కుదురుగా సీట్లో కూర్చోనివ్వదు. అదే ఈ సినిమాల విషయంలోనూ జరిగింది.

'బాపు' సినిమాను దర్శకుడు దయా చక్కగా తెరకెక్కించాడు. కేవలం రైతుల కష్టాలనే కాకుండా ఓ పాత బంగారు విగ్రహానికి సంబంధించిన మిస్టరీని, బ్రహ్మాజీ పిల్లలకు సంబంధించిన ప్రేమ వ్యవహారాలను చూపెట్టాడు.

కష్టాల్లో ఉంటే మనుషుల మనస్తత్వం ఎలా ఉంటుందో తెలియచెప్పే సన్నివేశాలూ ఇందులో ఉన్నాయి. అలానే 'రామం రాఘవం' లో నటుడిగానే కాకుండా దర్శకుడిగానూ ధనరాజ్ తన ప్రతిభను చాటుకున్నాడు. సముతిరఖని లాంటి దర్శక నటుడితో పోటీపడటం అంటే మాటలు కాదు. అయినా తనవంతుగా కష్టపడ్డాడు. ఇందులోని ఇతర పాత్రధారులూ బాగా చేశారు. కానీ మొత్తం మీద ఈ రెండు సినిమాలు ప్రేక్షకులను మెప్పించడంలో విఫలమయ్యాయి.

చిత్రం ఏమంటే...మూడో శుక్రవారం విడుదలైన రెండు తమిళ చిత్రాలు పర్వాలేదనిపించుకున్నాయి. 'జాబిలమ్మ నీకు అంత కోపమా' చిత్రాన్ని ధనుష్ డైరెక్ట్ చేయగా, దాని ద్వారా అతని మేనల్లుడు పవిష్ హీరోగా పరిచయం అయ్యాడు. అలానే ఇప్పటికే 'లవ్ టుడే' మూవీతో నటుడిగా తెలుగువారి ముందుకు వచ్చిన దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' సినిమాలో నటించాడు. అనుపమా పరమేశ్వరన్ ప్రధాన పాత్ర పోషించిన ఈ సినిమా కూడా శుక్రవారమే వచ్చింది. ఇది కూడా ఓకే అనిపించుకుంది. ఆ రకంగా ఫిబ్రవరి మూడోవారంలో వచ్చిన స్ట్రయిట్ తెలుగు సినిమాలపై అనువాద చిత్రాలదే పై చేయి అయ్యింది.

**అరుణ:** సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్





# ఢిల్లీ గద్దెపై మహిళ

ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ఫిబ్రవరి 20న ప్రమాణ స్వీకారం చేశారు. పండుగ వాతావరణంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఎన్‌డీఏ ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరు కావడం విశేషం. రామ్‌లీలా మైదానంలో మధ్యాహ్నం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా రేఖా గుప్తా చేత ప్రమాణం చేయించారు. ఆమెతో పాటు మరొక ఆరుగురు కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికలలో బీజేపీ 48 స్థానాలు సాధించి తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. 27 ఏళ్ల తరువాత మళ్లీ అధికారంలోకి వచ్చింది. రేఖ ఢిల్లీ తొమ్మిదో ముఖ్యమంత్రికాగా, నాలుగో మహిళా ముఖ్యమంత్రి. ఆమె మున్సిపల్ కౌన్సిలర్‌గా, మేయర్‌గా, బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ పార్టీ పరిశీలకురాలిగా ఎన్నో బాధ్యతలు నిర్వర్తించారు. ఏబీవీపీ కార్యకర్తగా, ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షురాలిగా ఆమె రాజకీయ జీవితం ఆరంభమైంది. ఢిల్లీ దీదీగా, హరియాణా బేటీగా ఆమెను ఆప్యాయంగా పిలుచుకుంటారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన రేఖ అత్యంత సాధారణ కుటుంబం నుంచి వచ్చారు. తండ్రి బ్యాంకు ఉద్యోగి. భర్త స్పేర్ పార్ట్స్ వ్యాపారం చేస్తారు.

అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మకు (మాజీ ముఖ్యమంత్రి సాహెబ్‌సింగ్ వర్మ కుమారుడు) డిప్యూటీ సీఎం పదవి దక్కింది. ఆశీష్ సూద్, కపిల్ మిశ్రా, మంజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, పంకజ్ కుమార్ సింగ్ ఇతర మంత్రివర్గ సభ్యులు.

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 19

# G.PULLA REDDY ENGINEERING COLLEGE

(AUTONOMOUS)

(SPONSORED BY G.PULLA REDDY CHARITIES TRUST - HYDERABAD)

G. Pulla Reddy Nagar, Nandyal Road, KURNOOL – 518007, Ph: 08518-270957,
Fax: 08518-270957, E-mail: principal@gprec.ac.in Website: www.gprec.ac.in

Estd: 1985




gprec
G. PULLA REDDY ENGINEERING COLLEGE (Autonomous)

**Inspiring Education for Aspiring Engineers**

**EAPCET CODE : GPRE**






## COURSES OFFERED

### B.Tech Programmes

1. Civil Engineering (CIV)
2. Computer Science & Engineeirgn (CSE)
3. CSE-Artificial Intelligence & Machine Learning (CSM)
4. Electronics & Communication Engineering (ECE)
5. Electrical and Electronics Engineering (EEE)
6. Mechanical Engineering (MEC)

### M. Tech Programmes

1. Computer Science & Engineering
2. Structural Engineering
3. VLSI & Embedded Systems
4. Automation and Robotics
5. Advanced Manufacturing Technology

**PLACEMENTS:**

GPREC is proud its Alumni, who are well placed in over 200 national and multi-national organizations in Countries like United States, Canada, U.K., Australia, Germany, France, Japan, Singapore, Malaysia, Ireland, Belgium etc., apart from India.

**SCHOLARSHIPS:**

- Complete Tuition Fee Waiver for students joining the college with less than 2000 rank in EAPCET.
- 50% Tuition Fee Waiver for students joining the college with less than 3000 rank in EAPCET.















**Late Sri G. Pulla Reddy garu**
(1920– 2007)

**HOSTEL Available for Girls/ Boys**

**ACCREDITED BY NBA OF AICTE and NAAC (Grade A) of UGC**

Founded by late Sri G. Pulla Reddy garu, the college has become one of the Premier Institutes of the state. His munificent grants have helped the college grow into an Institute of Excellence. The EAPCET ranks of the students joining our college bear ample testimony to the reputation of our college in the state.